ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు
ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

**బుధవారం, మార్చి 26, 2008**

**నాలుగవ సమావేశము, సంపుటము 4 నంబరు 3**

**సర్వజిత్ నామ సంవత్సర పాల్గుణ బ. 5.**

**WEDNESDAY, THE 26th MARCH, 2008**

**FOURTH SESSION, VOLUME 4, NO.3**

**6 CHAITRA, 1930 SE**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | ః | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **అదనపు కార్యదర్శి** | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| **సంయుక్త కార్యదర్శులు** | ః | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహరావు |
| | | శ్రీమతి వి. ప్రభ |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **మార్షల్** | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| **చీఫ్ రిపోర్టర్** | ః | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## బుధ వారం, మార్చి 26, 2008

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము :
   విషయం: వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు :

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు :

4. ప్రత్యేక ప్రస్తావనలు :
   విషయం: i) ఎయిడెడ్ స్కూళ్ల, కాలేజీల అధ్యాపకుల సమస్యలగురించి.
   ii) శ్రీకాకుళం జిల్లాలోని 80 పైగా గిరిజన గ్రామాలకు చెందిన ప్రాంతాన్ని అటవీ ఏనుగుల అభయారణ్యంగా మార్చడం గురించి.

5. సభా సమక్షంలో ఉంచిన పత్రములు :

6. 311 వ నియమం క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశము :
   విషయం: అటవీ సంపద దొంగ రవాణాను అరికట్టడం గురించి.

7. ప్రభుత్వ బిల్లులు :
   విషయం: 2008, రాజీవ్‌గాంధి సాంకేతిక విశ్వ విద్యాలయ బిల్లు.
   (ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)

(ఆమోదించబడినది)


* * * * *

**ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్**
**బుధవారం, తేది 26 మార్చి, 2008**
**నాలుగవ సమావేశపు 21 వ రోజు**

.......

**(సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది. మిస్టర్ ఛైర్మన్ గారు అధ్యక్ష స్థానములో ఉన్నారు).**

**సభా కార్యక్రమం**

**(వాయిదా తీర్మానములను గురించి)**

మిస్టర్ ఛైర్మన్ : క్వశ్చనవర్.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, కోస్టల్ కారిడార్ గురించి మేం అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. సుమారు కాకినాడ నుంచి విశాఖ పట్నం వరకూ లక్షా 30 వేల ఎకరాల పంట భూములు పోతున్నాయి. దాని గురించి చర్చించడానికి అడ్జర్న్‌మెంట్‌మోషన్ ఇచ్చాము.

మిస్టర్ ఛైర్మన్ : ఇంతకు ముందు కూడా మీరు ఇచ్చారు. రేపు వస్తుంది.

శ్రీ దాడి వీరభద్ర రావు : మంచిది సార్. థాంక్యూసార్.

శ్రీ చేరుపల్లి సీతారాములు: సార్, నేను ఎయిడెడ్ టీచర్సు సమస్యలు, ప్రాబ్లెమ్స్ చాలా తీవ్రంగా ఉన్నాయి. వారి సమస్యల పరిష్కారం కావాలని వాటి కోసం చర్చించాలని వాయిదా తీర్మానం ఇచ్చాను అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్: దాచూరి రామిరెడ్డి గారు కూడా మెన్షన్ చేశారు. ఆఫ్టర్ టీ బ్రేక్ స్పెషల్ మెన్షన్ ఇస్తాను. నౌ క్వశ్చనవర్.

**నక్షత్ర గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు**

**కరీం నగర్ జిల్లాలో పేదలకు పింఛను**

ప్రశ్న: 181 (1064)

సర్వశ్రీ చెన్నాడి సుధాకర రావు,
పల్లె రఘునాధ రెడ్డి :

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, ఎన్ఆర్ఇజిఎస్-ఎస్‌హెచ్‌జిల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కరీంనగర్ జిల్లాలో అర్హులైన పేదలకు పింఛన్లు అందడం లేదన్న విషయం వాస్తవమేనా?

ఆ) ప్రస్తుతం ఎంత మంది వ్యక్తులకు పింఛన్లు ఇస్తున్నారు?

ఇ) సమస్యల పరిష్కారం కావాలని , జిల్లాలో కొత్త పింఛన్లు మంజూరు చేయడానికి ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

గ్రామీణ అభివృద్ధి, ఎన్ఆర్ఇజిఎస్-ఎపి, ఎస్‌హెచ్‌జిల శాఖ మంత్రి (డా జి. చిన్నా రెడ్డి )

అ) లేదండీ.

ఆ) కరీంనగర్ జిల్లాలో, 1,23,901 మంది వృద్ధులకు, 35,625 మంది వితంతువులకు, 23,036 మంది వికలాంగులకు, 8,095 మంది నేతకారులకు పింఛన్లతో సహా, మొత్తం 1,90,657 మందికి పింఛన్లను ప్రతి నెలా పంపిణీ చేయడమవుతున్నది.

ఇ) ఇందిరమ్మ 1 వ దశ, 2 వ దశ కింద అర్హులైన వ్యక్తులందరికీ పింఛన్లను మంజూరు చేయడమయింది. 2008-09 ఆర్థిక సంవత్సరంలో ఏవైనా మిగిలిన గ్రామాలలో పింఛన్లను మంజూరు చేయడమవుతుంది.

శ్రీ పల్లె రఘునాధ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు చెప్పిన సమాధానంలో అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వడం జరిగింది అంటున్నారు. కాని అది వాస్తవాలకు విరుద్ధంగా వుంది. ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్సులో నియమ నిబంధనలకు వ్యతిరేకంగా అన్నీ అవకతవకలు జరుగుతున్నాయి. చాలా చోట్ల చనిపోయిన వారికి పెన్షన్సు ఇచ్చారు అధ్యక్షా. 65 సంవత్సరాలు పైబడిన వారికి పెన్షన్సు ఇచ్చారు. ఒకే ఇంట్లో తల్లికి, తండ్రికి, కొడుక్కూ ఇచ్చారు. అసలు వూళ్లోనే లేని వారికిచ్చారు. ఉద్యోగస్థుల భార్యలకు ఇచ్చారు. ఒకే ఇంట్లో రెండు మూడు పెన్షన్సు ఇస్తూ, అనేక అవకతవకలు జరిగాయి. ఇవి మీ దృష్టికి వచ్చాయా? దీని పైన ప్రభుత్వం తీసుకున్న చర్య లేమిటి? దాదాపు ఈ రాష్ట్రంలో 40 శాతం పెన్షన్సు ఇచ్చారు. అందులో 30 శాతం బోగస్ ఉన్నాయి. కోట్లాది రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయి. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? పెన్షను లబ్ధిదారులు ఇందిరమ్మ గ్రామ కమిటీలలో కాంగ్రెసు పార్టీ కార్యకర్తలను, నాయకులను ఎంపిక చేశారు. వాళ్లు వెయ్యి, రెండు వేల రూపాయలు పెన్షను తీసుకున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

మూడవ విషయం, ఈ పింఛను పథకానికి ఇచ్చే ఇందిరమ్మ గుర్తింపు కార్డుల విషయంలో మొదటి పేజీ మీద ఇందిరమ్మ నుంచి చెన్నారెడ్డి దాకా బొమ్మ వేస్తున్నారు. వెనక వైపున రాజీవ్ గాంధీ, చెన్నారెడ్డి బొమ్మ, కాంగ్రెసు హస్తం వేస్తున్నారు. ఇది రాజ్యాంగానికి విరుద్ధం కాదా? అధికార దుర్వినియోగం కాదా? దీని మీద ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుంది? దీనిని నిలిపివేసే ప్రయత్నం చేస్తుందా? ఈ అవకతవక లన్నింటి మీద ఆధారాలు చూపిస్తున్నాం అధ్యక్షా. అర్హులకు ఇవ్వలేదు. పుంఖానుపుంఖాలుగా నా వద్ద రికార్డులున్నాయి. కావాలంటే ఇస్తాను. కాబట్టి దీని మీద ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుంది? సోషల్ ఆడిట్ జరిపిస్తుందా లేదా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు గతంలో కూడా ఎమ్మెల్యేగా చేశారు. ఆనాడు వారు అధికారంలో ఉన్నపుడు ఏ విధంగా పెన్షన్సు ఇచ్చారో నేను మళ్లా వారికి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. వారికి కాకపోయినా ఈ సభలో చాలా మంది కొత్తవాళ్లు ఉన్నారు కాబట్టి, తమ ద్వారా వారి దృష్టికి

తీసుకురావడానికి నేను తప్పకుండా ప్రయత్నం చేస్తాను. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు ఆనాడు వితంతువుకు అయితే రూ.50, వృద్ధాప్య పింఛను అయితే రూ.75 ఉండేది. అది కూడా 6 నెలల కొకసారి జన్మభూమి జరిగినపుడు కనీసం జన్మభూమికి వాళ్లన్నా వస్తారన్న ఉద్దేశ్యంతో ఆ పెన్షన్నును అడ్డు పెట్టుకుని, ఆ పంపిణీ కార్యక్రమాన్ని జన్మభూమిలో చేసేవారు. అలా జన్మభూమి కార్యక్రమంలో ఎవరైనా ఒక వృద్ధురాలు కొడుకు, కూతురు ఎవరూ నన్ను చూడటం లేదు, కనీసం ఈ రూ.75 పెన్షను ఇప్పించమని, అక్కడున్న పెన్సను మంజూరు చేసే అధికారి ఎంపిటివో ను అడిగితే, నాకు కొత్తగా పెన్షను మంజూరు చేసే అధికారం లేదు, ఇక్కడ పెన్షన్సు వస్తున్న వారిలో ఎవరైనా చనిపోతే ఆ చనిపోయిన మరుసటి రోజే నా వద్దకు రా, ఆ స్థానంలో నీ పేరు ఎక్కిస్తాను అన్న మాట ఉండేది. నిజానికి ఆ రోజులలో చాలా తక్కువ పెన్షన్సు ఇచ్చిన విషయం మీకు తెలుసు. ఈ రోజు65 సంవత్సరాలు లేకుండా వృద్ధాప్య పింఛన్లు ఇస్తున్నారు అన్న మాట వారు అంటున్నారు. ఇది వాస్తవం కాదు. ఇలాంటివి ఇప్పుడు జరగడం లేదు. గతంలో జరిగాయి. ఆ రోజు వయసు తక్కువ ఉన్నా వృద్ధాప్యపు పింఛను రాసుకున్నారు. భర్త చనిపోకపోయినా, చనిపోయినట్లు రాయించుకుని, పింఛన్లు తీసుకున్నారు. గతంలో ఇలాంటి తప్పులు జరిగాయి. ఆ ప్రభుత్వం లో జరిగాయి. ఈ ప్రభుత్వంలో జరగలేదు.

ఈనాడు రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ మొదటి విడత, రెండవ విడతలు పూర్తి అయిన తర్వాత మొత్తం రాష్ట్రంలో 97,89,934 పింఛన్లు ఇవ్వడం జరుగుతోంది. మూడవ దశ కూడా దాదాపు పూర్తి కావస్తున్నది. అదనంగా ఇంకొక 14 నుంచి 15 లక్షల పింఛన్లు వస్తాయని అనుకుంటున్నాం. ఆ ప్రకారంగా ఈ సంఖ్య 62 లక్షలు దాటుతుందని అనే ఉద్దేశంతో ఉన్నాం. అందువల్ల ఈ రోజు ఈ శాచ్యురేషన్ అనే పద్ధతి డా.రాజశేఖర రెడ్డి గారు ఆలోచన చేసి, ఇక్కడ పార్టీలతో నిమిత్తం లేకుండా, కుల మతాలతో నిమిత్తం లేకుండా అర్హులైన వారికందరికీ పెన్షన్సు ఇచ్చే కార్యక్రమాన్ని చాలా పారదర్శకంగా గ్రామాలలో ఎంపిక చేయడం జరుగుతోంది.

ఈ రోజు ఆదర్శ గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి, ఆ కమిటీకి గ్రామ సర్పంచి అధ్యక్షుడుగా ఉన్నారు. ఎంపిటిసిలు సభ్యులుగా ఉన్నారు. ఆ తర్వాత ఒక 5 మందిని రాజీవ్ యువశక్తి లో గాని, మహిళా సభ్యురాళ్లను గాని, గ్రామం యొక్క అభివృద్ధి విషయంలో వారి ద్వారా ఎంపిక చేసిన తర్వాత, వెరిఫికేషను కూడా జరుగుతున్నది. తప్పులు జరగడానికి అవకాశం లేదు. ఆ ప్రకారంగా చాలా పారదర్శకంగా ఈనాడు పెన్షన్సు ఇచ్చే కార్యక్రమం జరుగుతున్నది. అదీ కాకుండా డిస్ట్రిబ్యూషను కూడా ఒకసారి తమరు గమనిస్తే, ప్రతి నెల 1 వ తేదీన పెన్షను పంపిణీ చేసే కార్యక్రమం జరుగుతున్నది. చాలా గ్రామాలలో అక్కడున్న మహిళా సంఘాల ద్వారా పెన్షన్సు పంపిణీ చేయడం జరుగుతున్నది. గ్రామాలలో మహిళా సమాఖ్యలు పంపిణీ చేస్తున్నాయి. కొన్ని చోట్ల గ్రామ సెక్రటరీ గారు గాని, రెవిన్యూ కార్యదర్శి గాని పంపిణీ చేయడం జరుగుతున్నది. 1వ తేదీని పంపిణీ చేసినపుడు గ్రామంలో లేనట్లయితే, 5 వ తేదీన మళ్లీ ఈ పెన్షను అందించే కార్యక్రమం జరుగుతున్నది. అందువల్ల ఈ రోజు ప్రతి నెలా వారికి పింఛన్లు అందజేయబడుతున్నాయి. గతంలో పింఛను రూ.75 ఉండేది. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే మొదటి సంవత్సరంలోనే ఆ పింఛనును రూ.100కు పెంచడం జరిగింది. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు వచ్చిన తర్వాత దానిని రూ.100 నుంచి రూ.200 లకు పెంచడం జరిగిందని కూడా మనవి చేస్తున్నాను.

ఉ. 10.10

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః మంత్రిగారు సభను తప్పుత్రోవ పట్టిస్తున్నారు, మంత్రిగారు రుజువుచేస్తే శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నాను. నాకు ఆన్సర్ రావాలి, మంత్రిగారు తప్పుత్రోవ పట్టిస్తున్నారు.

శ్రీ బి. కమలాకరరావుః అధ్యక్షా, ఈ వృద్ధాప్య పెన్షన్ స్కీములో రూ.200 నుండి రూ.300 పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? చేస్తే బాగుంటుందని సభాముఖంగా తెలియజేస్తున్నాను. రెండవది, ఈ కరీంనగర్‌తోబాటు, ఇంత పెద్ద కార్యక్రమంలో అవకతవకలు జరిగుతున్నాయి, దానిని సోషల్ ఆడిట్ చేస్తామన్నారు. ఈ సోషల్ ఆడిట్ ప్రక్రియ చాలా క్రమబద్ధంగా చేపిస్తే అవకతవకలు జరగకుండా ఉంటుంది, దానికొరకు శ్రద్ధ తీసుకోవలిసదిగా తమరిద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, చనిపోయిన వాళ్లకు పెన్షన్ మా ప్రభుత్వంలో ఇవ్వలేదని మంత్రిగారు చెపుతున్నారు. అధ్యక్షా, నేను ఈ లెటర్‌ను పంపిస్తున్నాను. అనంతపురం జిల్లా కమ్మదూర్‌లో మొత్తం 435 పెన్షన్‌లు ఉంటే, 50 మంది చనిపోయిన వారు ఉన్నారు, వారి పేరుతో డ్రా చేశారు, వాళ్ల పేర్లు వివరాలు తమరికి అందజేస్తాను.

ఇంకొకటి, అర్హత ఉన్నవాళ్లకందరికీ ఇస్తున్నామని మంత్రిగారు చెపుతున్నారు. బత్తుల గంగులమ్మ నర్సింహులు 29 వయస్సు, సీరియల్ నెం.215 నల్లుల వెంగన్న w/o చినగంగప్ప సీరియల్ నెం.157 వయస్సు 43, ఓటర్ లిస్ట్ నెం.90. ఈవిధంగా అనర్హులకు కూడా 65 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవాళ్లకు కోకొల్లలుగా దాదాపు ఒక్క అనంతపురం జిల్లాలోనే 50 వేలకు పైగా ఉండే అవకాశం ఉంది.

అదేవిధంగా, ఒకే పేరుతో రెండు మూడు పెన్షన్స్ డ్రా చేసినారు. ఇవన్నీ అవకతవకలన్నీ ఉన్నాయి. అర్హత ఉండేవారికి with evidence photos ఉన్నాయి. ఐడెంటిటీ కార్డ్సు ఉన్నాయి, everything is available, అనర్హులకు అందరికీ ఇచ్చినారు, అర్హులకు ఇవ్వలేదు. ఈ రికార్డులన్నీ ఉన్నాయి. మంత్రిగారు ఈ అవకతవకల మీద సోషల్ ఆడిట్ జరుపుతారా లేదా? సోషల్ ఆడిట్ జరిపితే రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఇవి రుజువు కాకపోతే శాసన మండలి సభ్యత్వానికి రాజీనామా చెయడానికి సిద్ధంగా ఉన్నాను. మంత్రిగారు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నారా? ఇప్పుడేపోదాము ఎక్కడికైనా సరే, ఇంతపెద్ద చట్టసభలో తప్పుదారి పట్టించడం వాస్తవం కాదా.

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

డా.జి.చిన్నారెడ్డిః అధ్యక్షా తమరు కరీంనగర్ జిల్లాకు పరిమితమై సమాధానం చెప్పమని చెప్పడం జరిగింది. కరీంనగర్ జిల్లాలో ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల కార్యక్రమం రావడానికి మొదలు ఈ జిల్లాలో కేవలం 1,01,359 పెన్షలు ఉండేవి. ఇందులో వృద్ధాప్య పెన్షన్లు 75,848, చేనేత కార్మికులవి 5,789, వితంతువు పెన్షన్లు 11,932, వికలాంగుల పెన్షన్లు 7,790 ఉండేవి. దాని తరువాత ఇందిరమ్మ మొదటి దశలో అదనముగా 43,230 పెన్షన్లు ఎంపిక చేయడం జరిగింది. ఇందులో వృద్ధాప్య పెన్షన్లు 24,937, చేనేత కార్మికుల పెన్షన్లు 753, వితంతువు పెన్షన్లు 10,869, వికలాంగుల పెన్షన్లు 6,671.

ఇందిరమ్మ రెండవ దశలో 46,062 పెన్షన్లు ఎంపిక చేయడం జరిగింది. ఇందులో 23,116 వృద్ధాప్య పెన్షన్లు, 1,553 చేనేత కార్మికుల పెన్షన్లు, 12,824 వితంతువు పెన్షన్లు, 8,575 వికలాంగుల పెన్షన్లు. ఆ ప్రకారంగా ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల కన్నా మొదలు ఉండే పెన్షన్లు, ఇందిరమ్మ మొదటి దశ, ఇందిరమ్మ రెండవ దశ. ఇవన్నీ కలుపుకుంటే, ఈరోజు కరీంనగర్ జిల్లాలో 1,90,657 పెన్షన్లు, ప్రతీ నెలలో మొదటి తేదీ నాడు, ఒక వేళ్ల ఎవరైనా మొదటి తేదీ నాడు గ్రామంలో అందుబాటులో లేకపోతే వారికి 5వ తేది తేదీ నాడు పెన్షన్ అందచేయడం జరుగుంది.

దానితరువాత సభ్యులు చెప్పినట్లుగా, మేము సోషల్ ఆడిట్‌కి సిద్ధంగా ఉన్నాము. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఏ గ్రామంలో చేయమన్నా, ఏ జిల్లాలో చేయమన్నా చేస్తాము. ముఖ్యంగా కరీంనగర్‌లో తప్పులు జరుగుతున్నట్లు మా దృష్టికైతే రాలేదు. వరంగల్ హెడ్ క్వార్టర్‌లో మునిసిపాలిటీలో అక్కడ ఉండేటువంటి కార్పోరేషన్‌లో తప్పులు జరుగుతున్నాయని మా దృష్టికి వచ్చిన సందర్భంలో, అక్కడ స్మార్ట్ కార్డు పద్ధతి ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. స్మార్ట్ కార్డు పద్ధతి ద్వారా ఈ పెన్షన్లు పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టిన తరువాత, అక్కడ వరంగల్ కార్పోరేషన్‌లో 36 వేలు ఉండే పెన్షన్లు కేవలం 25 వేల మంది మాత్రమే, ఆ స్మార్ట్ కార్డు తీసుకోని పెన్షన్ తీసుకోవడడానికి ముందుకు రావడం జరిగింది. మిగతా 11 వేల మంది ఈ స్మార్ట్ కార్డు పంపిణీ చేసినా కూడా అభ్యర్థులు పెన్షన్ తీసుకోవడానికి రాలేదు కాబట్టి, ఇక్కడ తప్పు జరిగిందనే నిర్ధారణ కూడా జరిగింది. ఇవి కూడా మొదటి దశలో ఏవైతే అడిషనల్ పెన్షన్ ఇచ్చినామో, వాటిలో మునిసిపాలిటీలో ఉండే ఒక అధికారి, వార్డులలో ఉండే కొంతమంది కలిసి చేసినటువంటిది మాత్రమే. అందుకని ఎక్కువగా తప్పులేకుండా చాలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశం మేరకు ఈ స్మార్ట్ కార్డ్ పద్ధతిని రాష్ట్ర వ్యాప్తంగా ఇంట్రడ్యూస్ చేయాలని కూడా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. మొదటి దశలో ఒక్క ఆరు జిల్లాలలో ఈ కార్యక్రమం జరగబోతుంది. కరీంనగర్‌లో ప్రస్తుతం కూడా ఒక రెండు మండలాలలో ఈ కార్యక్రమం ఇప్పుడు అమలు జరుగుతుంది. ఏప్రిల్ మాసం నుంచి కరీంనగర్‌లో ఉండే ప్రతి మండలంలో, కరీనగర్ కార్పోరేషన్‌లో కూడా రేపు ఏప్రిల్ నుండి ఈ స్మార్ట్ కార్డు పద్ధతి ద్వారానే పెన్షన్ల కార్యక్రమం చేపట్టడానికి సిద్ధంగా ఉన్నాము. అందుకనే గౌరవ సభ్యులు కమలాకర్ రావు గారు అడిగినట్లుగా రూ.300కి పెంచే ఆలోచన ఉందా? అని అడిగారు. ప్రస్తుతం అయితే ప్రభుత్వం దృష్టిలో లేదు, కాని గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ మధ్య తీసుకున్న నిర్ణయం ప్రకారంగా వికలాంగులకు మాత్రం, పెన్షన్‌ను పెంచాలనే నిర్ణయం వారు తీసుకోవడం జరిగింది. ఇప్పుడు 40 శాతం అంగవైకల్యం ఉండే వారి వయస్సుతో నిమిత్తంలేకుండా నెలకు రూ.200 పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. వారి అంగవైకల్యం 50 శాతం ఉంటే రూ.300 ఇవ్వాలని, 60 శాతం ఉంటే రూ.400 ఇవ్వాలని, 70 శాతం ఉంటే రూ.600 ఇవ్వాలని, అదేమాదిరిగా నూటికి నూరు శాతం అంగవైకల్యం ఉంటే రూ.700 ఇవ్వాలనే ఆలోచన కూడా గౌరవ ముఖ్యమంత్రిగారికి ఉన్న మాట కూడా తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః సోషల్ ఆడిట్ జరిపిస్తామన్నారు. రాష్ట్రమంతటా సోషల్ ఆడిట్ జరిపి అనర్హులను వెతకి అర్హులకు ఇస్తారా? రెండవది, ఇందిరమ్మ గ్రామాల కమిటీ రద్దు చేస్తారా లేదా?

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, నేను చెపుతాను సార్, సభ్యులు సుధాకర్‌రావుగారు, కరీంనగర్ జిల్లాలో కొన్ని సర్వే చేసి స్పష్టంగా ఒక 50 మంది చనిపోయిన వారికి పేమెంట్ చేశారని లిస్టు తయారుచేసి అక్కడ ఇవ్వడం జరిగింది. ఆయన రాలేదు ఆ లిస్ట్‌ను తమరికి పంపిస్తున్నాను. దానిని మంత్రిగారికి ఇచ్చి, దానిమీద విచారణ జరిపించవలసినదిగా కోరుతున్నాను. పంచాయితీలలో పెన్షన్లు ఇచ్చేటప్పుడు ఎక్కడో వీధులలోను, ఇతర నాయకుల ఇళ్లలో ఇస్తున్నారు, అది సక్రమంగా లేదు. దానివల్ల సర్పంచ్‌లు, సెక్రటరీలు కూడా ఇబ్బందులు పడుతున్నారు, గొడవలు పడుతున్నారు. కాబట్టి పంచాయితీ హెడ్ క్వార్టర్‌లో, పంచాయితీ ఆఫీసులో వాటిని distribution చేసేటువంటి చర్యలు తీసుకుంటారా?

ఉ. 10.20

శ్రీ దాడి వీరభద్రరావు:- సార్, సభ్యులు సుధాకర్‌రావుగారు కరీంనగర్ జిల్లాలో కొన్ని సర్వే చేసి స్పష్టంగా యాభై మంది చనిపోయినటువంటి వారికి పేమెంట్సు చేశారని ఒక లిస్టు తయారు చేసి అక్కడ ఇవ్వడం జరిగింది, ఆయన రాలేదు . కాబట్టి ఆ లిస్టు తమరికి పంపిస్తాం . దాన్ని మంత్రిగారికి ఇచ్చి దాని మీద విచారణ జరిపించాల్సిందిగా కోరుతున్నాం . రెండవది పంచాయతీల్లో వాళ్లు పెన్షన్స్ ఇచ్చేటప్పుడు ఎక్కడో వీధుల్లోనో లేదంటే ఇతర నాయకుల ఇళ్లల్లోనో ఇస్తున్నారు . అది సక్రమంగా లేదు . దాని వల్ల సర్పంచులు, సెక్రెటరీలు కూడా ఇబ్బంది పడుతున్నారు, గొడవలు పడుతున్నారు . కాబట్టి పంచాయతీ ఆఫీసుల్లో వాటిని డిస్ట్రిబ్యూట్ చేసేటటువంటి చర్యలు తీసుకుంటారా?

డా.జి. చిన్నారెడ్డి:- అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో ఎవరైతే చనిపోయిన వాళ్ల పెన్షన్లు కూడా ఇంకా కొంత మంది డ్రా చేస్తున్నారు అని చెప్పినారు, ఆ పేర్లేంటో మాకు ఇస్తే మేం ఇంక్వయిరీ చేయించి ఆ విధంగా నిజంగా జరుగుతుంటే మాత్రం తప్పకుండా వీటో చేస్తాం .

శ్రీ దాడి వీరభద్రరావు:- పంచాయతీ ఆఫీసులో డిస్ట్రిబ్యూషన్ గురించి అడిగాను సార్ .

డా.జి. చిన్నారెడ్డి:- అధ్యక్షా, ఈ పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ అనేది ఎక్కడ చేయాలనేది ఆ సంబంధిత జిల్లా కలెక్టర్ గారు మొదలే నోటిఫై చేసి గ్రామ పంచాయతీ ఆఫీసులో పంచాలా, మహిళా సంఘం ఆఫీసులో పంచాలా లేకపోతే స్కూలు దగ్గర పంచాలా అనేది ప్రతి గ్రామ పంచాయతీలో కూడా నోటిఫై చేయడం జరిగిందనే మాట నేను మనవి చేస్తున్నాను . దయచేసి గౌరవ సభ్యుల్ని దీనికి కావలసిన వెబ్‌సైట్ ఉంది. ఆ వెబ్‌సైట్‌లో ఈ రోజు ఈ 47,89,934 పేర్లు దాంట్లో ఉన్నాయి . మీరు చూడండి, ఏమైనా తప్పులుంటే మాకు చెప్పండి . మీరు ఆ విధంగా తప్పులు జరుగుతున్నాయి అని మాకు చెబితే ప్రభుత్వానికే కొంత డబ్బు ఆదా అవుతుందనే మాట కూడా నేను సవినయంగా నేను మనవి చేస్తున్నాను . సోషల్ ఆడిట్ కూడా కేవలం ఒక కరీంనగరే కాదు అనంతపూరే కాదు రాష్ట్రం మొత్తం చేయించడానికి గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల ప్రకారంగా మేం సిద్ధంగా ఉన్నాం .

## గుంటూరు జిల్లాలో విత్తనాభివృద్ధి కేంద్రం

ప్రశ్న నెం . 182 (1300)
సర్వశ్రీ
తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి:-
డా. రాయపాటి శ్రీనివాస్,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గుంటూరు జిల్లా, గురజాల మండలం, జర మహేశ్వరపురం వద్ద వున్న విత్తన అభివృద్ధి కేంద్రాన్ని వ్యవసాయ పరిశోధనా కేంద్రంగా అభివృద్ధి పర్చేందుకు ఏదైనా ప్రతిపాదన వుందా:
ఆ) అయితే, ఈ సంవత్సరంలో చేసిన బడ్జెటు కేటాయింపుల వివరాలు ఏమిటి;
ఇ) సదరు కేంద్రం ఆవరణలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా;
ఈ) ఆ కేంద్రం దాని గరిష్ట సామర్థ్యం మేరకు పని చేసేలా చూడడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి)

అ) అ వునండీ
ఆ) 2007-2008 సంవత్సరంలో రూ.54.59 లక్షల మొత్తాన్ని కేటాయించడమయింది . మరుసటి ఆర్థిక సంవత్సరం అంటే 2008-09లో విత్తన ఉత్పత్తి, పరిశోధన, కార్యకలాపాల కోసం రూ.78.28 లక్షల మొత్తాన్ని ప్రతిపాదించడమయింది .
ఇ) లేదండీ
ఈ) బ్రీడర్ సీడ్ ఫౌండేషన్ సీడ్ ఉత్పత్తిని పెంచడానికి, తగినంత మంది సిబ్బందిని బడ్జెటును సమకూర్చడమయింది .

మిస్టర్ ఛైర్మన్:- Mr.Krishna Reddy, only one supplementary

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి:- విత్తన అభివృద్ధి కేంద్రాన్ని వ్యవసాయ పరిశోధనా కేంద్రంగా మార్చేందుకు నిర్ణయం తీసుకున్నందుకు మంత్రివర్యులను అభినందిస్తూ ఈ సంవత్సరం చేసిన బడ్జెట్ కేటాయింపులకు కూడా అభినందిస్తూ పల్నాటి ప్రాంతం వెనుకబడిన ప్రాంతం కాబట్టి కళాశాలను పెట్టేందుకు ప్రయత్నం ఏమైనా చేయడానికి అవకాశం ఉన్నదా? రెండవది 350 ఎకరాలలో ఉన్నటువంటి ఈ విత్తన ఉత్పత్తి కేంద్రంలో తగినటువంటి ఇంకా 50 ఎకరాలు సాగులోకి తీసుకురావలసి ఉంది, దాని గురించి చర్యలు ఏమైనా తీసుకుంటున్నారా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా, 388 ఎకరాలు ఉంది . మొత్తం సాగుకు యోగ్యమైనటువంటి భూమిని కూడా ఈ సీడ్ అనేటటువంటిది చాలా ఇంపార్టెంట్ . వంద శాతం సీడ్ రీప్లేస్‌మెంట్ చేయాలనేటటువంటిది లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రిగారు మాకు చెప్పడం జరిగింది . వచ్చే రెండు మూడు సంవత్సరాలలో వంద శాతం సీడ్ రీప్లేస్‌మెంట్ తీసుకుందామనే ప్రయత్నం చేస్తున్నాము . ఇప్పటికే భారత దేశంలోనే మన రాష్ట్రం హయ్యెస్ట్ సీడ్ రిప్లేస్‌మెంట్ అనేటటువంటిది జరుగుతుంది . అధ్యక్షా, తప్పకుండా

ఇక్కడి నుంచి మనకు సీడ్ అనేటటువంటిది న్యూట్రియస్ సీడ్ కానీ లేకపోతే మిలీనియం సీడ్ కానీ ఎక్కువ చేసుకోవలసిన అవసరం ఉంటుంది . తప్పకుండా దాన్ని వాడుకోవడం జరుగుతుంది . ప్యాడీతో పాటు జూట్ కూడా అక్కడ స్టార్ట్ చేయాలనుకుంటున్నాము, రీసర్చ్ కూడా జరుగుతుంది . వాళ్లు రెండవది అడుగుతున్నది ఏమిటంటే పాలిటెక్నిక్ కాలేజీ అడుగుతున్నారు, ఆ విషయాన్ని పరిశీలిస్తాం అధ్యక్షా .

శ్రీ రాయపాటి శ్రీనివాస్:- అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తే మంచిది. అది ప్రభుత్వ పరంగా చేయడానికి వీలైతే ప్రభుత్వ పరంగా లేదనుకుంటే ప్రైవేట్ రంగంలోనైనా సరే పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేశాం . అదే విధంగా ప్యాడీకి సంబంధించినటువంటి సీడ్ ప్రొడక్షన్ అంతా జరుగుతుంది. ప్యాడీతో పాటుగా ఆ ఏరియాలో పత్తి, మిర్చీ పంటలు కూడా వేస్తుంటారు. వాటికి సంబంధించినటువంటి సీడ్ ప్రొడక్షన్ కూడా అయ్యేట్లుగా ఎక్కువ సైంటిస్టులను అక్కడ అపాయింట్ చేసి ఆ విధమైన కార్యక్రమం కొనసాగించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ బూదాటి రాధాక్రిష్ణయ్య:- అధ్యక్షా, ఈ A.P.Seeds Corportion లో కానివ్వండి, అగ్రికల్చర్ రీసర్చ్ సెంటర్స్‌లో కానివ్వండి, అవుట్ సోర్సింగ్ ద్వారా కొంత డైరెక్టుగా కాంట్రాక్టు లేబర్స్‌లో కొంత ఎంగేజ్ చేస్తున్నారు. వారికి చాలా చోట్ల రాష్ట్రమంతటా కూడా మన ప్రభుత్వం నిర్దేశించినటువంటి కనీస వేతనాలు కానివ్వండి, ఇతర అలవెన్సెస్ కానివ్వండి, మినిమమ్ వేజెస్ కూడా ఇంప్లిమెంట్ చేయడం లేదు . మినిమమ్ ఆ ఫెసిలిటీస్ ఏవేవైతే మన రాష్ట్ర ప్రభుత్వం ప్రొవైడ్ చేసిందో అవి ఇవ్వడం లేదు . దయచేసి అవి ఇప్పించగలరా అని మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లు ఇటీవలనే అయిదుగురు సైంటిస్టులను అక్కడ పోస్టు చేయడం జరిగింది . సీడ్ ప్రొడక్షన్‌కు సంబంధించి బ్రీడింగ్ ఆగ్రానమీ అండ్ అంటమాసికి సంబంధించినటువంటి అయిదుగురు సైంటిస్టులను అక్కడ పోస్టు చేయడం జరిగింది . మిగిలినటువంటి సీడ్ కూడా చేస్తారా అన్నది ఇందాక చెప్పాను అధ్యక్షా అది జూట్ & ప్యాడీ చేస్తున్నాము. అక్కడ ఆ ప్రాంతానికి అవసరమున్నటువంటి రీసెర్చ్ కూడా జరుగుతుంది . మిగిలినటువంటి సీడ్‌కు సంబంధించి కూడా మన దగ్గర రీసెర్చ్ జరుగుతుంది . ఒకే సెంటర్‌లో కూడా అన్నీ చేయడం భావ్యం కాదు . ఇంకో విషయం సభ్యులంతా అడిగారు పాలీటెక్నిక్ కళాశాల ప్రభుత్వం తరఫున కాకపోతే ప్రైవేట్ ద్వారా చేయమని చెప్పారు . ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు సంవత్సరాలలోనే 13 పాలీటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేశాము . ఇటీవలనే ఒక సమావేశంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్‌తో సంబంధిత అధికారులతో కూడా సమావేశం ఏర్పాటు చేశాము . ప్రైవేట్ రంగంలో కూడా పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నాము . ప్రస్తుతం ఉన్న చట్టంలో అటువంటి అవకాశం లేదు కాబట్టి త్వరలోనే ఒక చట్టం కూడా తీసుకు రావాలి . సంవత్సరంలోపల ఒక ఆర్డినెన్సు కూడా తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాం . ఇప్పటికే చాలా మంది ఆసక్తితో వస్తున్నారు . తప్పకుండా అటువంటి చట్ట సవరణలు తీసుకు వచ్చి ప్రైవేట్ రంగంలో కూడా అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తాము .

## గ్రామ పంచాయతీలకు ఎస్.జి.ఆర్. వై. నిధుల విడుదల

ప్రశ్న నెం . 183 (1361)
సర్వశ్రీ
యలమంచిలి వెంకటబాబు రాజేంద్ర ప్రసాద్
చిగురుపాటి వరప్రసాద్
నిమ్మకాయల చినరాజప్ప,
గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎన్.ఆర్.ఇ.జిఎస్) అమలు చేస్తున్న జిల్లాలలో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులకు ఎస్.జి.ఆర్.వై. నిధులను నిలిపివేసిన విషయం వాస్తవమేనా; అయితే, నిలిపివేసిన నిధుల మొత్తం ఎంత; అందుకు గల కారణాలేమిటి?

ఆ) పంచాయతీలకు ఎస్.జి.ఆర్.వై నిధులను విడుదల చేసేట్లు చూడడానికి ప్రభుత్వం ఏవేని చర్యలు తీసుకుంటున్నదా?

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ జే.సి. దివాకర్ రెడ్డి)

అ) అవునండీ

ఆ) లేదండీ. ఇవి కేంద్ర ప్రతిపాదిక కార్యక్రమాలు . అయితే, కృష్ణా, విశాఖపట్నం, పశ్చిమగోదావరి జిల్లాలలో ఎస్.జి.ఆర్.వై.పథకం క్రింద ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖకు మార్కెటు రుసుం, వ్యాట్, హ్యాండ్లింగ్ ఛార్జీల నిమిత్తం రూ.88.09 లక్షల మొత్తాన్ని విడుదల చేయడమయింది . అంతేకాక, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఎస్.జి.ఆర్.వై. పథకం అమలు కోసం రాష్ట్ర మ్యాచింగ్ వాటా నిమిత్తం రూ.288.41 లక్షల మొత్తాన్ని విడుదల చేయడమయింది . ఎస్.జి.ఆర్.వై. క్రింద కృష్ణా జిల్లాకు రూ.1,26,85,300/-ల మొత్తాన్ని విడుదల చేయడమవుతున్నది .

శ్రీ వై.వి.బాబు రాజేంద్ర ప్రసాద్:- అధ్యక్షా, ఈ SGRY పథకం పూర్వ కాలంలో GRY గా ఉండేది . దీన్ని స్వర్గీయ రాజీవ్‌గాంధీ గారు మా పంచాయతీల పట్ల, సర్పంచుల పట్ల ప్రేమాభిమానాలతో ప్రవేశపెట్టి నేరుగా దీనికి నిధులు పంపాలన్న ఉద్దేశ్యంతో దీన్ని ప్రవేశ పెట్టింది . ఈ రోజున స్వర్గీయ రాజీవ్ గాంధీ గారు రూపొందించిన నిధులను ఆపివేయడం వలన SGRY పథకాన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ సర్పంచులు, మండలాల్లో ప్రైవేట్ MPTC లు, జిల్లా పరిషత్‌లలో ZPTC లు చాలా ఇబ్బందులు పడుతున్నారని దాన్ని రప్పించడం కోసం ఏమైనా ప్రయత్నం చేయమంటే ప్రయత్నం కూడా చేయడం లేదని మంత్రిగారు చెప్పారు అది కేంద్ర ప్రభుత్వం పథకం అని . అలాగే ఉపాధి హామీ పథకం వచ్చింది కాబట్టి ఈ SGRY ని రద్దు చేశామని చెప్పటం జరుగుతుంది . ఉపాధి హామీ అనేది వ్యక్తిగత లబ్ధి చేకూర్చేది . గ్రామాలలో వ్యక్తులకు ఎవరికైనా ఉపాధి లేకపోతే వారికి వ్యక్తిగత లబ్ది చేకూర్చేది . SGRY పథకం సామాజిక అవసరాన్ని తీర్చేది అందువల్ల SGRY పథకానికి ఉపాధి హామీ పథకానికి లింక్ పెట్టకూడదు అని చెప్పి దయచేసి మా పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు అలాగే ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు దయచేసి చాలా ముఖ్యమైంది పంచాయతీల్లో చాలా ఇబ్బందులు పడుతున్నారు, ఆలోచించవలసిందిగా కోరుతూ అదే రకంగా మార్చి 31 లోపు ఖర్చు పెట్టకపోతే SGRY ఇంకో మూడు నాలుగు జిల్లాల్లో ఉంది అధ్యక్షా అది ఖర్చు పెట్టకపోతే లాప్స్ అవుతుందని అధికారులు భయపెడుతున్నారు . ఆ విధంగా కాకుండా చూడమని కోరుతూ చివరగా ఒక

చిన్న విజ్ఞప్తి అధ్యక్షా రాజీవ్‌గాంధీ గారు ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రతిపక్ష ప్రధానమంత్రులు వచ్చినా, ప్రతిపక్ష ప్రభుత్వాలు వచ్చినా కేంద్రంలో గానీ రాష్ట్రంలో గానీ ఆపడానికి సహకరించలేదు . కానీ రాజీవ్‌గాంధీ వారసులుగా చెప్పుకుంటూ వారి స్ఫూర్తితో పని చేస్తున్నామని చెప్పుకునేటటువంటి ప్రభుత్వాలు వచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆపివేయడం అనేది చాలా సిగ్గుచేటు .

ఉ. 10.30

శ్రీ జే.సి.దివాకర రెడ్డి: అధక్షా, ఆయన ఏదో చెప్పాలా, మాట్లాడాలా అని మాట్లాడాడు తప్ప, ఎక్కడ కూడా ఇంత కూడా స్టఫ్ లేదు, ఆయన మాట్లాడిన మాటల్లో. మామూలుగా ఆయన బయట ఒకటి మాట్లాడుతాడు, ఇక్కడ మరొకటి మాట్లాడుతాడు. కూర్చోవయ్యా. చె బుతున్నాను సమాధానం కూర్చో. అధ్యక్షా, ఇది రాష్ట్ర వ్యాప్తంగా కాదు, దేశ వ్యాప్తంగా ఒక పాలసీని తీసుకుని ఆ పాలసీ ప్రకారం జరుగుతుంది. ఒక మూడు జిల్లాలు తప్ప, మిగితా అన్ని జిల్లాలలో కూడా ఇవాళ ఈ యన్‌ఆర్‌ఇజిపి జరుగుతుంది. కేవలం మూడు జిల్లాల్లో రేపు ఏప్రెల్ ఒటవ తారీఖు నుండి ఈ రాష్ట్రంలో 22 జిల్లాలలో ఒక్క హైదరాబాదు సిటిలో తప్ప మిగితా అన్ని జిల్లాలలోకూడా ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమములో వుండేటటువంటి ప్రధాన ఉద్దేశం ఏమిటంటే, పేద వారికి పని చూపిస్తూ, డెవెలప్‌మెంట్ కూడా చేయాలనేటటువంటి ఒక ఆశయముతో ఇక్కడ చేయడం జరుగుతుంది. ఇక్కడ ఏ మాత్రము కూడా రెండవ వాడి జోక్యం లేకుండా డైరెక్టుగా వాడు చేసేటటువంటి కష్టానికి ప్రతిఫలం వాడికి డైరెక్టుగా చేరుతుంది తప్ప, ఎక్కడా అన్యాయానికి గాని, మోసానికి గాని గురికానటువంటి కార్యక్రమము ఇది. ఈ రాష్ట్రములో జరుగుతున్నటువంటి కార్యక్రమాలను చూసి భారతదేశములో వున్నటువంటి యువ యం.పి.లందరూ కూడా, మా రాహుల్‌గాంధీ గారితో సహా ప్రతి ఒక్కరు కూడా చాలా చక్కగా జరుగుతుంది ఆంధ్రప్రదేశ్‌లో, దయచేసి దాన్ని దేశంలోని మిగితా రాష్ట్రాలన్నింటిలోనూ ప్రవేశ పెట్టండని భారత ప్రధాన మంత్రిగారికి పదే, పదే చెప్పినటువంటి సందర్భాలు కూడా వున్నాయి. ఇప్పుడు సభ్యులు, ఆయన ఏదో మాట్లాడితే మేము ఏమి చేయాలి? వారి ఉద్దేశం అంతా ఒక్కటే. ఏదో ఒకటి మాట్లాడాలా. ఏదో ఒకటి మాట్లాడి, ప్రభుత్వం పైనా, ముఖ్య మంత్రి గారిపైన ఇంత బురద చల్లాలనే ఉద్దేశం, ప్రయత్నం తప్ప మరొకటి కాదు. అసలు ఈ ప్రశ్న ఎందుకు అడిగాడో, ఏమిటో, మాకు అర్థం కావడం లేదు. కార్యక్రమము చాలా చక్కగా రాష్ట్రంలో జరుగుతుంది. ఎక్కడ కూడా ఒక రాగి పైసా కూడా దుర్వినియోగం జరుగడం లేదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నా ను.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, లోకల్ బాడీస్‌కు యస్‌జిఇఆర్‌పై పథకాన్ని కేంద్ర ప్రభుత్వం వారు రద్దు చేయడం వలన ఆర్థికంగా కమ్యూనిటీ నీడ్స్‌ను మీట్ అయ్యేటటువంటి అవకాశం పోయింది. అంతే కాకుండా మైన్స్ నుండి వచ్చేటటువంటివి కూడా డిస్ట్రిబ్యూట్ కాలేదు. సుమారు రూ.600.00కోట్లు మైన్స్ నుండి వచ్చి గవర్నమెంటుకు జమ అయింది. మైన్స్ మినిష్టరు గారు చె ప్పారు. త్వరలోనే దానిపై పంచాయితీ డిపార్టుమెంటు వాళ్లు చర్య తీసుకుని ఆ రూ.600.00కోట్లను కూడా పంచాయితీ లోకల్ బాడీస్‌కు డిస్ట్రిబ్యూట్ చేసేటటువంటి చర్యలు తీసుకుంటారా? తరువాత మూడవది ఇక స్థానికంగా ఈ పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి , మీరు, ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడే వున్నారు కాబట్టి, అదనంగా నిధులు ఇస్తేనే తప్ప, ప్రత్యేకంగా నిధులు ఇస్తేనే తప్ప, ఈ యస్‌జిఇఆర్‌పై ప్లేస్‌లో, ఈ ఉపాధి హామీ పథకం అనేది ఇండివిజ్యువల్ నీడ్స్‌కు ఉపయోగపడేటటువంటిది, కమ్యూనిటి నీడ్స్‌కు ఉపయోగపడేటటువంటిది కాదు. కాబట్టి కమ్యూనిటీ నీడ్స్‌కు ఉపయోగపడేలా, ఇందిరమ్మ పథకములో రోడ్లు, ఇవి వేస్తాము అన్నారు. while, పెన్షన్లు, ఇండ్లు తప్ప, మూడవది టేక్ అప్ చేయడం లేదు. కాబట్టి కమ్యూనిటీ నీడ్స్ కొరకు అదనంగా

మీరేమన్నా నిధులు మంజూరు చేస్తారాఅని కోరుతూ, ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడే వున్నారు కాబట్టి వారు ఏమన్నా మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ జే.సి. దివాకర రెడ్డి: అధ్యక్షా, కమ్యూనిటి నీడ్స్‌కు కూడా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. కష్టపడి పనిచేసేటుటువంటి వాడికి ఉపాధి చూపిస్తున్నాం . సొసైటికి ఉపయోగపడేటటువంటి కార్యక్రమాలను తీసుకుంటున్నాం . అదే కాకుండా ప్రతి మండలానికి కూడా రూ. 90 లక్షలు కమ్యూనిటి డెవెలప్‌మెంట్ కోసం ప్రత్యేకంగా మా ముఖ్యమంత్రి గారు ఎప్పుడు లేనటువంటి విధంగా ఈ సంవత్సరం ప్రతి మండలానికి కూడా రూ.90 లక్షలు ప్రత్యేకంగా వారు కేటాయింపులు చేయడం జరిగిందనే మాట తమరి ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు: అధ్యక్షా, సప్లిమెంటరీలోనే, యన్‌ఆర్‌ఇజిపిలో పేదలుగా వుండేటటువంటి వారు కూడా కూలీపనుల కోసం ఇస్తూ వున్నారు. అక్కడి నుండి కమ్యూనిటీ నీడ్స్, కమ్యూనిటి డెవలప్‌మెంట్, సోషల్ యాక్టివిటి అంటున్నారు, ఇక్కడ ఒకటైతే నాకు అర్థం కావడం లేదు. ఈ కమ్యూనిటి డెవలప్‌మెంటుకు పేదలు ఎవరైతే కూలీ పని చేసుకుని బ్రతుకుతున్నారో, what is the linkని సొసైటీని స్వేద బిందువులతోటి బ్రతికించి, బ్రతికించి కొన్ని వేల సంవత్సరాల నుంచి వున్నటువంటి కూలీ వాళ్లకు కూలీ కల్పించే ఈ ప్రోగ్రాంకు సొసైటి యాజ్ ఎ హోల్‌గా బ్రతికించాలా, ఎట్లా దీన్ని, How, you are going to define? Kindly expain Sir.

శ్రీ జే.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, కని,విని, ఎరగని విధంగా మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం ప్రతి సంవత్సరం కూడా, నేను వివరాలు (డీటైల్స్) ఇవ్వమంటే డీటైల్స్ ఇస్తాను. ఆదిలాబాద్ జిల్లాలో రూ. 159.87 కోట్లు ఈ యన్‌ఆర్‌ఇజిపి క్రింద ప్రజలకు ఉపయోగపడేటటువంటి కార్యక్రమాల్ని చేపట్టింది. అనంతపురం జిల్లాలో రూ.243.11 కోట్లు, చిత్తూరు జిల్లాకు రూ. 233.29 కోట్లు, కడప జిల్లాలో రూ. 175.57 కోట్లు, కరీంనగర్ జిల్లాలో రూ. 151.23 కోట్లు. ఈరకంగా ఇంతకు ముందు ఎప్పుడు కని,విని, ఎరగనటువంటి, అట్టడుగున వున్నటువంటి ప్రజల కోసం ఈ ప్రభుత్వం ద్వారా మేము ఖర్చు చేసి వారికి జీవనోపాధి కల్పిస్తున్నాం . అట్లాగే ఎక్కడైనా కమ్యూనిటీ నీడ్ కోసం ఎక్కడన్నా వున్నటువంటి కార్యక్రమాలను చేయించాలనేటటువంటి ఉద్దేశంతో ప్రప్రథమంగా, ఈ రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున డబ్బులు ఎప్పుడుకూడా కేటాయించలేదు. ప్రతి మండలానికి రూ. 90.00 లక్షలు, అడిషనల్‌గా ఇవ్వడం జరిగినటువంటి మాట చెబుతున్నాను. అంతేకాకుండా all together ఒక్క పంచాయితీరాజ్‌లోనే రమారమి ఎగ్జాక్ట్‌గా మూడు వేల కోట్ల రూపాయలు గ్రామీణ ప్రాంతాలలో ఖర్చుపెట్టడానికి మా ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎప్పుడు కూడా ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా ఏర్పాటు చేయలేదు. మొట్టమొదటి సారిగా మా ముఖ్యమంత్రి గారైన రాజశేఖరరెడ్డి గారు మూడు వేల కోట్ల రూపాయలు గ్రామీణ ప్రాంతాలలో ఖర్చుపెట్టడానికి అక్కడ మౌళికమైనటువంటి వాటిని కూడా మరి పూర్తి చేస్తున్నటువంటి మాట మీ ద్వారా మిగతా సభ్యులందరికి కూడా మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రారావు: సార్, వారు ఒక ఆన్సర్ ఇచ్చారు. రూ. 90.00 లక్షలు ఇస్తున్నామని చెప్పి ప్రతి మండలానికి. ఆ మొత్తాన్ని రూ. 90.00 లక్షలు మండల ప్రజా పరిషత్ పాలక వర్గానికి ఇస్తారా? మంత్రి గారిని సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాం .

శ్రీ జే.సి. దివాకర రెడ్డి: అధ్యక్షా, ఈ రూ.90.00 లక్షలు ప్రతి మండలానికి ఇవ్వాలనేటటువంటిది మేము నిర్ణయం చేశాం . అయితే అవి ఏ రకంగా మరి మిగతా కార్యక్రమాలు చేస్తామనేటటువంటిది మేము ఇంకా పూర్తిగా నిర్ణయించలేదు. మరొక మారు, మా అధికారులతో కూడా చర్చించి, ప్రతి రాగి పైసా కూడా సామాన్య ప్రజల కోసం, ఖర్చు పెట్టే ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్ మండలాభివృద్ధికి ఆ మొత్తాన్ని మండల పాలక వర్గం ద్వారా విడుదల చేస్తారా? సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జే.సి. దివాకర రెడ్డి: అధ్యక్షా, మా ముఖ్యమంత్రి గారు ఎప్పుడు ఇంత వరకు ఎప్పుడూ కూడా ఏ ప్రభుత్వం, ఏ ముఖ్య మంత్రి గారు కూడా ఈ రకంగా కాకుండా గ్రామాలలో ప్రజలకు కావల్సినటువంటి సౌకర్యాలు కలుగజేయాలనేటటువంటి పద్ధతిలో ప్రతి మండలానికి రూ.90.00 లక్షలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఏ రకంగా, ఏ పద్ధతిలో మొత్తాన్ని విడుదల చేస్తామనేటటువంటి రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఏర్పాటు చేయ్యలేదు. రేపు, ఈ అసెంబ్లి సమావేశాలు అయిపోయిన తరువాత మేము ప్రత్యేకంగా మా ముఖ్య మంత్రి గారి సలహాలు తీసుకుని, ఈ రూ.90.00 లక్షలను ప్రతి మండలానికి విడుదల చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, మంత్రి గారి ద్వారా సరైన సమాధానం రాలేదు. కాబట్టి మేము వాకౌట్ చేస్తున్నాం.

**(టి.డి.పి. సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)**

(అంతరాయం)

MR. CHAIRMAN: Next Question by Smt. Revu Rathna Kumari.

**ముమ్మడివరం నియోజకవర్గాల కాట్రేటి కోన గ్రామంలో మత్స్యకారులకు కమ్యూనిటీ హాలు**

ప్రశ్న నెంబరు. 184 (1113 )
శ్రీమతి రేవు రత్నకుమారి

గౌరవనీయులైన పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) ముమ్మడివరం నియోజకవర్గం, కాట్రేనికోన గ్రామం,మండలంలో ఎటువంటి మౌలిక సౌకర్యాలు లేకుండా, 35000 మంది జాలర్లు జీవిస్తున్నారనే విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు గ్రామంలో ఒక కమ్యూనిటీ హాలును నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉందా;

(ఇ) అయితే, ఈ కార్యక్రమాన్ని చేపట్టడానికి ఎంతకాలం పడుతుంది?

గౌరవనీయులైన పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి (శ్రీ మండలి బుద్ధప్రసాద్):

అధ్యక్షా,

అ) లేదండి.
ఆ) లేదండి.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి రేవు రత్నకుమారి: అధ్యక్షా, మన గౌరవ ముఖ్యమంత్రి, డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి గారు, బడుగు, బలహీన వర్గాల యొక్క క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అనేక ప్రణాళికలను చేపట్టారు, విజయవంతంగా. వాటినన్నింటిని అమలుపరుస్తున్నారు. దానిలో భాగంగానే మా మత్స్య శాఖ వారికి కూడా పోయిన సంవత్సరం ఏ ప్రభుత్వం చేయనట్లుగా రూ.75.00 కోట్ల ప్యాకేజిని ప్రకటించారు. అందులో ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ లో కొన్ని అమలులోకి తేవడం కూడా జరిగింది. వలలు, పడవలు తరువాత ఫిషింగ్, ప్లాట్‌ఫారమ్స్, మార్కెట్ డెవెలప్‌మెంట్సు, రోడ్లు, కమ్యూనిటి హాల్స్ ఇట్లాంటివి అన్ని కూడా చేపట్టడం జరిగింది.

ఉ. 10.40

కాని ఇప్పుడు ముమ్మిడివరం నియోజకవర్గంలో కాట్రేనికోన మండలంలో పండి, పోర, పల్లం, బలుసు తిప్ప, ముల్లేటి మొగ, కొత్తపాలెం గ్రామాలు కోస్టల్ ఏరియాలో ఉన్నాయి. కమ్యూనిటి హాలు ఆ ఏరియాలో లేదు. తర్వాత ఫిషింగ్ ఫ్లాట్‌ఫారమ్స్ వంటి మౌలిక సదుపాయాలు, మంచినీటి సదుపాయాలు వంటివి ప్యాకే జిలో ఎలాగూ తీసుకుంటున్నారు కనక మనం ఇచ్చింది వాళ్లు తీసుకోవడం లాగా కాకుండా ఆ ఏరియాలో ఏమి అవసరమో వాటిని మినిస్టరు గారి దృష్టికి తీసుకువెళ్లి, వారికి కావలసిన సదుపాయాలు కల్పించాలని కోరుతు న్నాను.

ముఖ్యంగా శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకూ తీరప్రాంత ఫిషర్‌మెన్ అందరూ బాగా ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని వర్గాల వారూ వెనకబడి ఉన్నారు. దానికి కారణం ముఖ్యంగా చదువు లేకుండా ఉండటం. కాబట్టి మండలానికి ఒక గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి, హాస్టలును ఏర్పాటు చేసి, సామాజికంగా అభివృద్ధి చేయాలని కోరుతూ మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ : అధ్యక్షా, గౌరవ రత్నకుమారి గారు చెప్పినట్లు గత 50 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక మత్స్యకారుల సంక్షేమం మీద గౌరవ రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం తీసుకున్నన్ని చర్యలు గతంలో ఏ ప్రభుత్వం కూడా తీసుకోలేదు. ప్రత్యేకించి ఈ మత్స్యకారులకు సామాజిక రక్షిత భవనాలను నిర్మాణం చేయాలన్న ఆలోచన ఈ ప్రభుత్వం చేసిందని మనవి చేస్తున్నాను. సముద్రం మీదకు వేటకు వెళ్లే మత్స్యకారులు వలలు, మిగిలిన వేట పరికరాలు వంటివి దాచుకోడానికి, సమావేశాలు జరుపుకోడానికి, అలాగే కమ్యూనిటీ అవసరాలు, పెళ్లిళ్లు వంటివి జరుపుకోడానికి పూర్తి సబ్సిడీతో రూ.15 లక్షల సబ్సిడీతో సముద్ర తీర ప్రాంతంలో రూ.7 కోట్లతో గౌ. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ప్రత్యేక పథకంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరి గింది. అలాగే మంచినీటి చెరువులపై ఆధారపడే మత్స్యకారులకు కమ్యూనిటి హాల్సు కట్టే ఆలోచన ప్రభుత్వం చేయడం జరిగింది. దానికి ఒక్కొక్క కమ్యూనిటీ హాలుకు రూ. 5 లక్షలు వ్యయం చేయాలని, వాటి కొరకు రూ.4 కోట్లు కేటాయించడం జరిగింది. అయితే ఈ పథకం ఈ ప్రభుత్వం వచ్చేక మొదటగా ప్రవేశ పెట్టిన పథకం. అందుచేత ఒకేసారి అన్ని గ్రామాలలో నిర్మాణం చేయాలంటే అది సాధ్యం కాదు. కనుక స్థానిక శాసన సభ్యులతో సంప్రదించి, ఎక్కడ అవసరమో, అక్కడ మంజూరు చేయడం జరిగింది. ఇప్పుడు కాట్రేని కోన గురించి అడిగేరు. 2001 జనాభా లెక్కల ప్రకారం కాట్రేనికోనలో 13,232 మంది గ్రామస్థులు ఉన్నారు.

అందులో 3,883 మంది మత్స్యకారులున్నారు. కాట్రేనికోన మండలంలో 35 వేల మంది మత్స్యకారులున్నారు సముద్రతీర ప్రాంతంలో.

నాకు బాగా తెలుసు ఆ ప్రాంతం. గతంలో తెలుగుదేశం హయాంలో పెద్ద తుఫాను వచ్చినపుడు నన్ను, చెంగారెడ్డి గారిని పిసిసి అధ్యక్షులు రోశయ్య గారు పంపించడం జరిగింది. అప్పుడు కాట్రేనికోన, బలుసు తిప్ప ప్రాంతాలు తిరిగాను. నాకు అవగాహన ఉంది. అయితే స్థానిక శాసన సభ్యులను సంప్రదించాక మేమిచ్చే అవకాశాన్ని బట్టి కమ్యూనిటీ హాలును శాంక్షను చేశాము. మొల్లేటిమొగ గ్రామంలో శాంక్షను చేయడం జరి గింది. దానితో బాటు కాట్రేనికోన మండలంలో 2 ఎండు చేప ప్లాట్‌ఫారమ్సు మంజూరు చేశాము. అలాగే 2 గిడ్డంగులు పల్లంకుర్రు, వేట్లపాలెంలో మంజూరు చేశాము. అలాగే 50 శాతం సబ్సిడీ మీద ఐస్‌బాక్సులు 250 మందికి లబ్ధి చేకూర్చడానికి కార్యక్రమం తీసుకోవడం జరిగింది. లబ్ధిదారులు చెల్లించే 50 శాతం రెడ్‌క్రాస్ సొసైటీ వారు ఇస్తామన్నారు. దానికి మండలానికి కొన్ని కార్యక్రమాలు మా శాఖ తరపున చేపట్టడం జరిగింది. కాట్రేనికోన గురించి కూడా భవిష్యత్తులో ఆలోచన చేసి కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయడానికి వచ్చే ఏడాది ప్రయత్నిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీమతి రేవు రత్నకుమారి : మొల్లేటిమొగ మండలంలో గత 8 మాసాలుగా రోడ్డు పనులు చేపట్టడం జరిగింది. పూర్తి కావడం లేదు. అలసత్వం జరుగుతోంది. క్వాలిటీ కూడా తక్కువగా ఉంది. కాబట్టి దానిని పరి శీలించాల్సిందిగా కోరుతున్నాను.

అవకాశం వచ్చింది కాబట్టి పేర్కొంటున్నాను, ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు కూడా ఉన్నారు. వారి దృష్టికి తెచ్చిన సమస్యలను కూలంకషంగా పరీక్షించి, ఫిషర్‌మెన్ అందరకూ చాలా విధాలుగా సహాయం చేస్తున్నారు. సముద్రంలో చనిపోయిన వారికి రూ.50 వేలు వచ్చేదానిని రూ.2 లక్షలకు పెంచి, ఇన్సూరెన్సు 6-7 సంవత్సరాలు ఆలస్యం అయ్యేదానిని ఒక్క సంవత్సరం లోపే పరిష్కరించి, 10 శాతం సహాయం అందేలాగ చేస్తూ, రైతులతో సమానంగా వాళ్లకు ఫెడరేషను సొసైటీ నుంచి తీసుకున్న లోన్సును పూర్తిగా మాఫీ చేయడం, ఆయిల్సు సబ్సిడీ రూ.6.30 ఇచ్చి, ఎన్నో బకాయిలు ఉంటే వాటిని తీర్చడానికి చాలా ఉదారంగా మానవతా దృ క్పధంతో అన్ని సమస్యలనూ పరిష్కరిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి గారికి, సంబంధిత మంత్రి గారికి సభాము ఖంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## OPENING OF HOSTELS FOR MINORITY STUDENTS

Q.NO. 185 (1204)
Sri Syed Altaf Hyder Razvi

Will the Minister for Energy, Minorities Welfare be pleased to state:

a) Whether it is a fact that the Minorities Welfare Department is opening Hostels for Post Matric and Pre Matric students from the academic year 2007-08;

b) If so, the number of hostels and their location present sanctioned strength in each hostel land date of opening of hostels;

c) Whether additional budget is being allocated for financial year 2008-09 for increasing the strength in these hostels and for opening of new hostels;

d) If so, the details thereof?

MINISTER FOR ENERGY, MINORITIES WELFARE ( SRI MOHD. ALI SHABBIR)

a) Yes Sir,
b) Pre-matric hostels -11 (Girls -5 and boys – 6)
Post-matric hostels – 17 ( Girls – 5 and Boys – 12)
with regard to location, sanctioned strength etc. A statement is enclosed.
c) Yes Sir,
d) The Government has allocated budget of Rs.600.00 lakhs for starting of pre & post matric hostels during the current year 2007-08 for Minorities on par with B.C. students in the state. For the financial year 2008-09, substantial budget is being allocated.

**STATEMENT**

Pre matric hostels.

| Sl.No. | Name of the District. | Location. | Sanctioned strength | Date of commencement. |
|---|---|---|---|---|
| **I. Girls.** | | | | |
| 1. | Adilabad. | Govt.social welfare Hostel for girls,Dasnapur, Adilabad. | 100 | 01-11-2007 |
| 2. | Anantapur | D.No.6-3-132,Ramnagar, Anantapur. | 100 | 02-08-2007 |
| 3. | Guntur | D.No.18-19-113,Bara Imam, Ouynja,Ponnur Road, Guntur-1 | 100 | 17-12-2007 |
| 4 | Kurnool | Aiewane Urdu Bhavan, Kurnool | 100 | 03-10-2007 |
| 5. | Nizamabad. | D.No.9-13-28,Barkatpura, Nizamabad. | 100 | 20-07-2007 |

**II BOYS**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | Chittoor | D.No 12-222/A Aagarath street,Madnaplli Chittoor | 100 | 24-10-2007 |
| 2. | Kadapa | D.No.2-604/1, Nehrunagar, Chinnachouk, Kadapa | 100 | 10-07-2007 |
| 3. | Krishna | Sarai Mosque, 5th Floor Imdadghar, Vijayawada | 100 | 16-07-2007 |
| 4 | Mahboobnagar | Shadikhana Building, MBC, Mahbubnagar | 100 | Yet to commence |
| 5 | Medak | D.No.13-26,Moosanagar,' Colony,Alipur village, Zaheerabad | 100 | 14-08-2007 |
| 6 | Ranga Reddy | D.No. 1-1-2.CCI Colony, Chincholi road, Tandur. | 100 | 05-10-2007 |

**POST MATRIC HOSTELS.**

**I. GIRLS.**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | Chittoor | Location not identified. | 50 | Yet to commence. |
| 2. | Guntur | D.no. 17-12-A & B,3rd land Anandhapet,Guntur-1 | 50 | 16-12-2007 |
| 3. | Hyderabad. | D.No.17-7-2045/B/1,Near Momin School,Nagabowli, Yakatpura,Hyderabad. | 50 | Likely to commence Shortly. |
| 4. | Karimnagar | Govt.Degree College Compund Khasmirgadda,Karimnagar | 50 | Will be opened on 1 19th Feb.,2008 |
| 5. | Visakhapatnam. | Location not identified. | | will be opened Shortly. |

**II. BOYS.**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | Hyderabad. | Location not identified. | 50 | will be opened shortly |
| 2. | Adilabad | --do-- | 50 | --do— |
| 3. | Anantapur | -do-- | 50 | --do— |
| 4. | Hyderabad | --do-- | 50 | --do— |
| 5. | Kadapa | --do-- | 50 | --do— |
| 6. | Krishna | --do-- | 50 | --do— |
| 7. | Kurnool | --do-- | 50 | --do— |
| 8. | Mahboobnagar | –do-- | 50 | --do— |
| 9. | Medak | --do-- | 50 | --do— |
| 10. | Nizamabad | --do-- | 50 | --do— |
| 11. | Rangareddy | --do-- | 50 | --do— |
| 12. | Nalgonda | --do-- | 50 | --do— |

SRI SYED ALTAF HYDER RAZVI :-- Sir, the Hon'ble Minister for Minorities has provided the information as regards the students in the pre-matric hostels which are already been opened. Out of the proposed 12 pre-matric hostels, there are 10 hostels working now and the 2 are yet to be opened, and nothing has been mentioned about the post matric hostels. About the strength – strength has been given but the actual figures, where the students have been admitted in various hostels throughout the state, out of 12 hostels, in 10 hostels, the intake is 39% only. That means that not many students are taken admissions . In this regard I would like to ask the Hon'ble Minister for Minorities through you what are the reasons that the students are not coming to the hostels, is because of lack of infrastructure, lack of facilities provided to the students there. One more important thing is, according to my information, the students are asked to cook the food for themselves.An amount of Rs.500/- has been provided as mess charges . I would like to request the Hon'ble Minister if you can appoint a cook , the students will not waste their time and concentrate their time only on studies. Sir, one more thing is when these post matric hostels are opened, what will be the intake of the hostels and where these hostels are opened.

جناب محمد علی شبیر: چیرمین صاحب! جناب رضوی صاحب نے پوچھا کہ strength کیا ہے؟ Already sanctioned strength اسٹیمنٹ میں ہے۔ اب موجودہ strength کتنی ہے، میں بتاؤں گا۔ کچھ لوگوں کو اردو میں سمجھنا مشکل ہے، ان لوگوں کو چاہئے کہ وہ اردو سیکھ لیں کیونکہ یہ دوسری سرکاری زبان ہے، اس لئے میں اردو ہی میں کہوں گا۔ عادل آباد میں 100 sanctioned strength ہے، لیکن موجودہ تعداد صرف 22 ہے۔ اننت پور میں 100 strength ہے، لیکن 41 طلباء ہیں۔ گنٹور میں 100 میں سے صرف 32 طلباء ہیں۔ کرنول میں 100 میں سے 78 ہیں، سوائے کرنول کے، ہر جگہ طلباء کی تعداد کم ہے۔ نظام آباد میں سو میں سے صرف 25 طلباء ہیں۔ چتور میں سو لڑکوں میں سے صرف 26 ہیں۔ کڑپہ میں سو میں سے صرف 22 طلباء ہیں۔ کرشنا میں پری میٹرک میں سو میں سے صرف 29 طلباء ہیں۔ پوسٹ میٹرک میں جیسا کہ آپ نے کہا کہ صرف دو شروع ہوئے ہیں، یعنی کریم نگر میں لڑکیوں کا شروع ہوا ہے، اس میں پچاس میں سے بیس students آ چکے ہیں۔ ہم نے حیدرآباد میں شروع کیا ہے، لیکن ابھی تک وہاں پر girl students نہیں ہیں۔ اسی طریقہ سے ہم نے عادل آباد میں شروع کیا ہے، لیکن باقی جگہوں پر ابھی شروع نہیں ہوا ہے، لیکن اس academic year سے ہم سارے pre-matric, post-matric اور ساتھ ہی ساتھ new concept کے ہم بارہ residential english medium schools کھول رہے ہیں۔ ان بارہ residential schools میں سے ہم کو ابھی تک سات کے لئے جگہ مل چکی ہے۔ بارہ مقامات میں سے کلکٹرس نے ہم کو سات مقامات پر بہت قیمتی زمین دی ہے۔ ان residential schools کے بارے میں SCs, STs, BCs اور اقلیتوں، سب کے لئے ایک ہی pattern ہوگا۔ یہ کالجس A.P.Residential Society کے ذریعہ چلائے جائیں گے۔ اس کا financial amount محکمہ maintain کرے گا، لیکن وہ سوسائٹی اس کو run کرے گی۔ ان عمارتوں کا pattern بھی شروع ہوگیا ہے۔ آپ نے cook اور mess charges کے بارے میں پوچھا۔ اب وہ SCs, STs, BCs اور مائنارٹیز، سب کے لئے یکساں ہوگیا ہے۔ آنے والے سال سے BCs اور اقلیتوں کے لئے بھی اسکالرشپس، on par with SCs, STs دئے جائیں گے۔ اگر میڈیکل کالج میں بچہ پڑھ رہا ہے تو اس کی 55,000 روپے فیس سرکار ادا کرے گی۔ جس طریقہ سے حکومتِ ہند SCs, STs کے لئے فیس ادا کرتی ہے، اسی طریقہ سے حکومت آندھرا پردیش BCs اور اقلیتوں کے لئے پوری فیس ادا کرے گی۔ اگر وہ انجینئرنگ ہو، تو حکومت 27,000 روپے ادا کرے گی۔ اگر وہ MBA, MCA ہو تو سب BPL students کے لئے total saturation basis پر ان کو اسکالرشپس دے گی اور ان کی فیس reimburse کرے گی۔ اس سال ہم نے 5,90,000 طلباء کو اسکالرشپس دیں، اور 1,26,000 دسویں جماعت کے طلباء تک فیس reimburse کی۔ اتنی بڑی اسکالرشپ پورے ہندوستان میں کہیں بھی نہیں ہے۔ اسی طرح سے BCs اور اقلیتوں کے لئے بھی on par with SCs, STs پوری ہندوستان کی کسی بھی ریاست میں نہیں ہے۔

ఉ. 10.50

SRI SYED ALTAF HYDER RAZVI: The Districts which are mentioned are largely Urdu speaking areas. If the students does not come to the hostels, there is something wrong. What are the reasons? Has the Department tried to find out the reasons? How many buildings are under construction now? Out of them, how many are Government buildings?

جناب محمد علی شبیر: چیرمین صاحب! میں آپ کے ذریعہ معزز ممبر اور سب سے گذارش کر رہا ہوں کہ جب حکومت نے اتنی بڑی اسکیم شروع کی ہے، تو اب آپ کی، ہماری، ایم پیز، ایم ایل ایز، NGO organizations وغیرہ، سب کی ذمہ داری بنتی ہے کہ ہم بچوں کو motivate کریں، اور ان کو ہاسٹلس میں لاکر شریک کرائیں۔ اس کے لئے حکومت کی مدد کیجئے۔ حکومت کے لئے اگر آپ کے پاس کوئی suggestions ہوں تو وہ ہمیں دیں۔ ہم نے publicity تو کافی کی ہے۔ جب ہم نے اسکالرشپس کے لئے دومرتبہ date, extend کی، تب اس کے بعد طلباء آگے آئے، اور انہوں نے کہا کہ ہمارے پاس ایم آر او کی دستخط نہیں ہے۔۔۔ آپ کو نہیں معلوم ہے کیونکہ آپ newly elected MLC ہیں، بی سی ویلفیر کے لئے اکٹوبر میں تاریخ ختم ہوگئی، لیکن اقلیتی طلباء کے سلسلہ میں ابھی تک پچاس فیصد بھی درخواستیں نہیں آئیں، جس کے لئے ہمیں دومرتبہ extension دینا پڑا۔ جب کہا گیا کہ MROs انکم سرٹفکیٹ نہیں دے رہے ہیں، تو ایم پیز اور ایم ایل ایز کی دستخط حاصل کرنے کا special provision دیا گیا۔ بہر حال اس مہینہ کے آخر تک کئی اضلاع میں ہم اسکالرشپس دے چکے ہوں گے۔ آنے والے تعلیمی سال کے لئے ہم نے یہ فیصلہ کیا ہے کہ SCs, STs, BCs کی طرح اقلیتوں کو بھی جنوری سے پہلے یا جنوری کے ختم تک اسکالرشپس دے دئے جائیں گے۔ آپ لوگوں کے representation پر ہم نے دو دفعہ تاریخ میں توسیع کی۔ آج کیسے ہم ایک ساتھ لا کر اسکالرشپس دے دیں گے آپ کو؟ SCs, STs, BCs, وغیرہ کے لئے کہیں بھی کوئی تاریخ میں توسیع نہیں کی گئی، صرف اقلیتوں کے لئے تاریخ میں توسیع کی گئی۔ اس سلسلہ میں کچھ تاخیر ہو رہی ہے، لیکن ہمیشہ حکومت کو نشانہ بنانا ٹھیک نہیں ہے، حکومت جو اچھے کام کر رہی ہے، اس کا اعتراف کرنا چاہئے۔ دوسرے organizations میں دیکھئے، کئی social organizations آگے آرہے ہیں اور سڑکوں پر پھرنے والے بچوں کو لا کر Bridge Schools میں شریک کروا رہے ہیں۔ ہم بھی تھوڑی بہت ذمہ داری اٹھائیں۔ آپ ان بچوں کو اسکولس اور ہاسٹلس میں شریک کروا کر انہیں تعلیم دلوانے میں حکومت کی مدد کیجئے۔ اگر آپ کے پاس کوئی suggestions ہوں تو وہ ہم کو دیں، حکومت ضرور اس پر عمل کرنے کے لئے تیار ہے۔

శ్రీ కె.ఆర్. ఆమోస్ : అధ్యక్షా, మైనారిటీలు అంటే ముస్లీమ్ మైనారిటీలా, లేక వీళ్లల్లో క్రిస్టియన్ మైనారిటీలు ఉన్నారా? ఉంటే ఎంత మంది ఉన్నారు. అందరూ కలిసి ఉన్నారంటే, క్రిస్టియన్ మైనారిటిల గురించి ఏమైనా పెట్టారా. ఎంతమంది క్రిస్టియన్ మైనారిటీల పిల్లలు హాస్టల్స్‌లో ఉన్నారు?

శ్రీ మహమ్మద్ షబ్బీర్ అలీ : అధ్యక్షా, క్రిస్టియన్ పిల్లలు వస్తే వద్దని చెప్పడం లేదు. వచ్చిన వారందరికి ఇస్తాము. స్కూల్స్‌లో ఎంత మంది క్రిస్టియన్ మైనారిటీలు ఉన్నారన్న సమాచారం నా దగ్గర లేదు. కావాలంటే ఆమోస్ గార్కి తరువాత ఆ సమాచారాన్ని పంపిస్తాను. క్రిస్టియన్ బిసి విద్యార్థులు చాలా వరకు బిసి హాస్టల్స్‌లో ఉన్నారు. అక్కడ వారికి హాస్టల్ వసతి దొరకకపోతే, వారు మైనారిటీస్ హాస్టల్స్‌లో జాయిన్ అవుతారంటే, వారికి స్వాగతం చెపుతున్నాను. ఇక్కడ మైనారిటీ విద్యార్థులు ఎక్కువగా రావడం లేదు. వీరిని రావద్దని మేము ఎట్లా అంటాము. క్రిస్టియన్ మైనారిటీల వారిని, ముస్లీమ్ మైనారిటీ వారిని రిక్వెస్ట్ చేసేదేమంటే, విద్యార్థులను పెద్ద సంఖ్యలో తీసుకువచ్చి చేర్పించుకోవాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.ఆర్. ఆమోస్ : మైనారిటీ హాస్టల్స్ అంటే ముస్లీమ్ మైనారిటీలకే అని కాదు కదా. అందరూ వస్తారు. దీంట్లో కొంత పర్సంటేజీ క్రిస్టియన్స్ నిమిత్తం పెడితే బాగుంటుంది. పెట్టకుండానే క్రిస్టియన్స్ జాయిన్ కావడం లేదు అంటే ఎట్లా?

శ్రీ మహమ్మద్ షబ్బీర్ అలీ : హాస్టల్స్‌లో సీట్లు 20% కూడా భర్తీ కావడం లేదు. ఎంత మంది విద్యార్థులను తీసుకువచ్చినా అందరినీ తీసుకొంటాము. మళ్లీ దీంట్లో కోటా ఎక్కడ పెట్టాలి?

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, మైనారిటీ సంక్షేమ శాఖ కంట్రోల్‌లో మదర్సాలు ఉన్నాయి. అక్కడ చదివే పిల్లలకు స్కాలర్‌షిప్స్ ఇస్తున్నారా?. వీరికి భోజనాలు, పుస్తకాలు ఉచితంగా సరఫరా చేస్తున్నారా?

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అన్ ఆర్గనైజ్‌డ్ మదర్సాలకు గౌరవ ప్రధాని మన్‌మోహన్ సింగ్ గారి 15 పాయింట్ సంక్షేమ ప్రోగ్రామ్ క్రింద అనార్గనైజ్డ్ మదర్సాలకు మోడ్రన్ ఎడ్యుకేషన్ ఇవ్వడానికి, మిడ్ డే మీల్స్, విద్యా వాలెంటీర్స్‌కి టెక్స్ట్ బుక్స్ ఇవ్వడం జరుగుతోంది. స్కాలర్‌షిప్స్‌ని మన స్టేట్ గవర్నమెంట్ ఏ స్కూల్‌లో చదువుకొన్నా, ఉర్దూ, తెలుగు, మరాఠీ తెలుగు, కన్నడ ఏ మీడియంలలో చదువుకొన్న మైనారిటీ విద్యార్థులు వారి హెడ్‌మాస్టర్స్ గవర్నమెంట్‌లో రిజిస్టర్డ్ ఉంటే సరిపోతుంది. వారు ఎవరు అప్లై చేసినా వారందరూ ఎలిజిబుల్‌గా ఉన్నారని తెలియజేస్తున్నాను.

جناب ابراہیم بن عبداللہ مسقطی: جناب چیر مین صاحب! ہمارے منسٹر صاحب ادھر ہی دیکھ رہے تھے، اس وجہ سے میں بات نہیں کرسکا، آپ کا بہت بہت شکریہ۔ میں صرف ایک ہی سوال کرنا چاہتا ہوں۔ ابھی منسٹر صاحب نے کہا کہ حیدرآباد کے اندر ایک ہاسٹل ہے لیکن اس میں بچے نہیں آرہے ہیں، ایک بچیوں کا ہاسٹل ہے جو ابھی تک شروع نہیں ہوا، اور دو بچوں کے ہاسٹل ہیں جو ابھی تک شروع نہیں ہوئے۔ جسکا مقام نہیں ہے، جسکا پتہ نہیں ہے، کون سی گلی میں ہے، حیدرآباد میں تو وہ ہے ہی نہیں۔ میں منسٹر صاحب کے ذریعہ یہ کھلی بات آپ کو بتا رہا ہوں۔

جناب محمد علی شبیر: بارکس میں بچوں کا residential school بھی ہے اور ہاسٹل بھی ہے۔ Boys residential school میں بھی جتنی تعداد ہونی چاہیے، بالکل نہیں ہے۔ میں آپ کو اس کے figures بھی بتاتا ہوں۔ وہاں strength دو سو کے اوپر ہے، اور 171 vacancies ہیں۔ اسی طرح سے ہم نے لڑکیوں کے لئے بھی دو ہاسٹلس کا افتتاح کیا ہے، ایک نامپلی جونیر کالج کے اندر اور دوسرا دبیر پورہ میں۔ دبیر پورہ میں لڑکوں کا پوسٹ میٹرک ہاسٹل ہے جس کے لئے ہم نے کرائے کی عمارت حاصل کرلی ہے۔ وہاں چالیس طلباء ہیں اور دس بچوں کی کمی ہے۔ وہ شروع ہو چکا ہے۔ اگر آپ چاہیں تو ہم سب مل کر ایک joint inspection کریں گے اور دیکھیں گے کہ کیا واقعی ہم کو غلط nformation تو نہیں دیا گیا ہے۔ میں چاہتا ہوں کہ اس میں ہم کو آپ کا تعاون ملے، کیونکہ ہم سب کو مل کر کام کرنا ہے۔ اگر آپ لوگ اپنا تعاون اور مشورہ دیں تو حکومت ضرور وہاں بچوں کی تعداد بڑھانے کے لئے کوشش کرے گی اور آپ کے مشوروں کی قدر دانی کرے گی۔

ఉ. 11.00

Q.No. 186 (779)

MR. CHAIRMAN : Q.NO. 186 is postponed at the request of the Member.

**ప్రభుత్వ శాఖలలో బ్యాక్‌లాగ్ పదవులు**

ప్రశ్న 187 (1001)

సర్వశ్రీ పువ్వాడ నాగేశ్వర రావు,
జల్లి ఇల్సన్,
పోచిమ్ రెడ్డి సుబ్బా రెడ్డి,
పల్లె రఘునాథ రెడ్డి :

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రస్తుతం ఖాళీగా వున్న బ్యాక్‌లాగ్ పదవుల సంఖ్య ఎంత?

ఆ) కాంట్రాక్టు ప్రాతిపదికపై చేసిన ఖాళీ పదవుల సంఖ్య ఎంత?

ఇ) కాంట్రాక్టు ప్రాతిపదికపై పని చేస్తున్న వ్యక్తుల సర్వీసులను ఎప్పటిలోగా క్రమబద్ధీకరించడమవు తుంది?

ఈ) అన్ని శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలలోని బ్యాక్‌లాగ్ పదవులను ఎప్పటిలోగా భర్తీ చేయడమవు తుంది?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి( శ్రీ పి. సుభాస్ చంద్రబోసు):

అ) ఎస్.సిలు – 517, ఎస్.టిలు –1150. ఖాళీగా వున్న మొత్తం పదవులు 1667.

ఆ) కాంట్రాక్టు ప్రాతిపదికపై 21279 మంది వ్యక్తుల నియామకం కోసం అనుమతిని ఇవ్వడమయింది. (శాఖావారీ వివరాలను జతపరచమయింది.)

ఇ) కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు సంబంధించి సర్వీసు నియమావళిలో ఎలాంటి నిబంధన లేదు.

ఈ ) ఎస్.సి/ఎస్.టిలకు చెందిన బ్యాక్‌లాగ్ ఖాళీ పదవులను భర్తీ చేయడానికి కాలపరిమితిని 30-6-2008 వరకు పొడిగించవమయింది.

శ్రీ పోచిమ్ రెడ్డి సుబ్బా రెడ్డి : అధ్యక్షా, గత 4,5 సంవత్సరాల నుంచి ఈ స్కూల్సులో అపాయింట్ మెంట్స్ రిక్రూట్ చేయడంలో బ్యాక్‌లాగ్ పోస్టులలో ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించిన అర్హతకలగిన వారు లేరని ఓ.సి లకు ఆ పోస్టులను డైవర్ట్ చేసి ఇస్తున్నట్లు తెలుస్తున్నది. అది వాస్తవమేనా? అంతేగాకుండా అధికారులు కొందరు వాటిని భవిష్యత్తులో వచ్చే ఖాళీలలో నింపుతామని, ఇప్పుడు వాటిని ఓ.సి.లతో నింపుతున్నట్లు తెలుస్తున్నది. అది వాస్తవమేనా? కాంట్రాక్టు పద్ధతిలో 21,279 అంటున్నారు. వీటిని అవుట్‌సోర్సింగ్‌లో తీసుకుంటున్నారా? నేరుగా కాంట్రాక్టు పద్ధతిలో తీసుకుంటున్నారా?

క్రమబద్ధీకరణ చేయడానికి ఎలాంటి నిబంధనలు లేవని, నియమావళి లేవని జవాబు చెప్పారు. ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. మంత్రిగారు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్లను రెగ్యులర్ చేశారు. అర్హతలు లేవని కొంతమందిని చేయలేదు. అర్హత లేకుండా అలా నిలబడిపోయిన వారెంతమందో దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్ ఛ ఎస్.సి., ఎస్.టి.లకు చెందిన బ్యాక్‌లాగ్ పోస్టులలో ఇతరులను నింపే ప్రశ్న లేనే లేదండి. ఆ ప్రయత్నమే లేదు. 22,689 బ్యాక్‌లాగ్ వేకెన్సీలు ఉంటే అందులో ఇప్పటివరకూ 21,022 ఎస్.సి, ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టులను ఫిలప్ చేయడం జరిగింది. ఇంకా 1,667 వేకెన్సీలు ఉన్నాయి. అవి 30-6-2008 తేదీ వరకూ టైమిచ్చాము. అంతలోపు మొత్తం పోస్టులన్నీ ఫిలప్ చేయడం జరుగుతుంది. అధికారులకు, జిల్లా కలెక్టర్లకు, అందరు HOD లకు ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వడం జరిగింది. మొత్తం బ్యాక్‌లాగ్

పోస్టులన్నీ కూడా జూన్ 30వతేదీలోగా ఫిలప్ చేయాలని. అదే విధంగా కాంట్రాక్టుగాని, అవుట్ సోర్సింగ్ గానీ, కొన్ని కాంట్రాక్టు పద్ధతిలోను, మరి కొన్ని అవుట్ సోర్సింగ్ పద్ధతిలోను దాదాపు తీసుకోవడం జరిగింది. వాటిని క్రమబద్ధీకరణ చేయడానికి ఎటువంటి నిబంధనలు లేవు. వారడిగినట్లు రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 10వేల మందికి పైగా అపాయింటుమెంట్సు ఇచ్చి, రెగ్యులరైజు చేయడం జరిగింది. ఇంకా కొంతమంది ఉన్నారు. వారికి శాంక్షన్డు పోస్టులలో ఎప్పుడైతే వేకెన్సీ ఎరైజ్ అవుతుందో అపుడు వారికి కూడా ఇవ్వాలని అనుకున్నాం. వారికి ఇవ్వడం జరుగుతుంది. రెసిడెన్షియల్ స్కూల్సులో ఉన్నవారికి కూడా. అంతేకాకుండా, అలాగే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్‌లో తీసుకున్న వారికి కూడా రెగ్యులరైజ్ చేసే అవకాశం లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అర్హత లేనివారి విషయంలో మంత్రిగారు ఏమి ఆలోచన చేస్తున్నారు? అర్హత లేకుండా, కొంతమంది రెగ్యులర్ కాకుండా నిలబడిపోయారు. వారికి అర్హతలు వచ్చేలా ప్రభుత్వమే ప్రయత్నిసుందా? లేదా వారు అర్హత కల్పించుకునేంతవరకూ టైము ఇస్తుందా? దయచేసి ఆ విషయాలు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్ : అర్హత లేని వారికెలా ఇస్తామండీ? అర్హతలు వాళ్లు సంపాదించుకోవాలి. రెగ్యులరైజు చేసే అవకాశం లేదు.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : 7-8 సంవత్సరాలు నుంచి పని చేస్తున్నారు.

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్ : ఇప్పటికి దాదాపు 1,080 మందిని రిక్రూట్ చేయడం జరిగింది. ఇంకా 150 మంది ఉన్నారు. వారిని కూడా వెయిటింగ్‌లో పెట్టాము. శాంక్షన్డు పోస్టులు లేవు. ఎక్కడైతే రెగ్యులర్ పోస్టు ఉంటుందో, వేకెన్సీ రాగానే టైమ్ టు టైమ్ అందరినీ కూడా రిక్రూట్ చేసుకుంటాము. అర్హత లేని వాళ్ళను తీసుకోము.

## TRAINING FOR MAISTRESS UNDER UDYOGSREE SCHEME

Q. No. 188 (760)
Sri K.R. Amos

Will the Minister for Labor and Employment be pleased to State:

a. Whether it is a fact that 50,000 Maistrees are proposed to be trained by Labour Department under Udyog Sree Scheme in 100 centres.

b. If so, the details of training period and placement opportunities for such trainees; and

c. Whether any remuneration is being paid during the training period?

MINISTER FOR LABOUR EMPLOYMENT TRAINING AND FACTORIES (SRI G. VINOD) :

a. Yes Sir,

b. The training period is 3 months and placement opportunities are bright in construction companies, Indiramma Housing Project and other construction related activities.

c. No Sir.

ఉ. 11.10

శ్రీ కె. ఆర్ అమోస్ : కన్‌స్ట్రక్షన్ లేబర్ ట్రైనింగ్‌కి 50 వేల మంది మేస్త్రీ పనివారు అన్నారు. కనస్ట్రక్షనుకి కేవలం మేస్త్రీలే కాదు కదా. మిగిలిన వారికి కూడా ట్రైనింగ్ ఇవ్వాల్సివస్తుంది. మీ ద్వారా మంత్రి గారిని అడుగు తున్నాను, అదర్ కేటగిరీస్ వారికి కూడా ట్రైనింగ్ ఇచ్చే ప్రయత్నం చేస్తారా?

రెం డవది, మన రాష్ట్రంలో బిల్డింగ్ కాంట్రాక్టు వర్కర్సు వెల్ఫేర్ బోర్డు కాన్‌స్టిట్యూట్ చేశారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాము వారి ద్వారా చేయడానికి ఆస్కారం ఉందా? ఈ కనస్ట్రక్షన్ యాక్టివిటీ చాలా ఉధృతంగా స్టేట్ లెవెల్లో అవుతోంది. డిస్ట్రిక్ట్ లెవెల్లో ఏమైనా ట్రైనింగ్ ఇస్తున్నారా? ఇంతవరకూ ఎంతమందికి ట్రైనింగ్ ఇచ్చారు? ఏఏ ఇన్‌స్టిట్యూట్స్‌లో వీరిని ఎబ్జార్బ్ చేశారు? స్టేట్‌వైడ్ ఎక్కువ మందిని ట్రైనప్ చేసి ఎబ్జార్బు చేస్తే బాగుంటుంది. 50 వేల మందిలో ఎంతమంది ట్రైనింగ్ పొందారో చెబితే బాగుంటుంది.

SRI G. VINOD : Sir, It is a fact. 2008-09 లో నేషనల్ ఎకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ అనేది మాదా పూర్‌లో స్టార్టు చేశాము. దీనిలో 50 వేల మందికి డిఫరెంట్ సెక్షన్సులో మేసన్రీ, ప్లంబింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్, కార్పెంటరీ, బార్‌బెండింగ్, పెయింటింగ్, క్యాబినెట్ మేకింగ్, వెల్డింగ్ వంటివి ప్రత్యేకంగా నేషనల్ ఎకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌లో ట్రైనింగ్ కార్యక్రమం పెట్టుకున్నాము. రాజీవ్ ఉద్యోగశ్రీ ద్వారా గౌ.ముఖ్యమంత్రి గారు 10 లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చే కార్యక్రమం పెట్టుకున్నారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమం వల్ల కన్‌స్ట్రక్షన్ వర్కర్సుకి ఆపర్ట్యూ నిటీస్ బాగా వస్తున్నాయి. జిల్లాలలో ట్రైనింగ్ కావాలని సభ్యులు కోరుతున్నారు. అది కూడా సెటప్ చేస్తు న్నాము. ప్రస్తుతం ఒక్కొక్కరికీ ట్రైనింగ్‌కి రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకూ అవుతుంది. 50 వేలల్లో దాదాపు 17 వేల నుంచి 18 వేల వరకూ సిటీలోనే వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. మిగిలిన వారిని వేరే జిల్లాలలో పంపించేలా ఏర్పాట్లు చేస్తున్నాము. కన్‌స్ట్రక్షన్ కంపెనీలతో చర్చ జరిపి, వారికి కావలసినవి తెలుసుకుని చేస్తున్నాము. వాళ్లు కూడా ఒక ట్రైనింగ్ కార్యక్రమం ఇస్తున్నారు. ఈ ట్రైనింగ్ సెక్షనుకు ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న స్టెప్పు, ట్రైనింగు ఇచ్చి, వారికి మంచి అవకాశాలు వచ్చేలా ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ కె.ఆర్. అమోస్ : ట్రేడ్ అన్నారు. ఏ ట్రేడ్‌లో ట్రైనింగ్ ఇస్తున్నారు? కార్పెంటర్సు ఉన్నారు. తక్కిన కేటగిరీస్ ఉన్నాయి. సిటీలో ట్రైనింగ్ అంటున్నారు. మిగిలిన వాళ్లకు జిల్లాలలో అంటున్నారు. జిల్లాలలో ట్రైనింగ్ ఇచ్చి, అక్కడ నుంచి ఇక్కడకు తెచ్చుకోవాలి గాని, ఇక్కడనే ట్రైనింగ్ అంటే వర్కర్సు ఎక్కడ దొరుకు తారు?

శ్రీ జి. వినోద్ : అధ్యక్షా, క్లారిటీ ఉంది. బిజినెస్ ఆపర్ట్యూనిటీస్ కన్‌స్ట్రక్షన్ కంపెనీస్ రిక్వయిర్ మెంటును బట్టి, వాళ్ల రిక్వెస్టు ప్రకారమే ట్రైనింగ్ ఇస్తున్నాము. మేసన్రీ అనేది కనస్ట్రక్షనులో చాలా ఇంపార్టెంటు. దానికి టాప్ ప్రయారిటీ ఇస్తున్నాము. ప్లంబింగ్, శానిటేషన్, ఎలక్ట్రిఫికేషన్, కార్పెంటరీ వంటివి ఎసెన్షియల్ అని ట్రైనింగ్ యాక్టివిటీ వారు పెట్టుకున్నారు. కనస్ట్రక్షను కంపెనీ వాళ్ల రిక్వెస్టు ప్రకారమే, 15 వేల మందే కాదు, చాలా పెద్ద ఎత్తున ఆపర్ట్యూనిటీస్ వస్తాయి. ఆ కార్యక్రమం పెట్టుకున్నాము. పెద్దలు రాజశేఖర రెడ్డి గారు

తీసుకున్న కార్యక్రమం ప్రకారం ట్రైనింగ్ ఇక్కడ, జిల్లాలలోనూ ఇప్పించి, వారికి మంచి అవకాశాల కోసం చేస్తున్నాము.

**బి.సి. విద్యార్థులకు ఉపకారవేతనాలు**

ప్రశ్న నెం. 189 (810)

శ్రీ చేరుపల్లి సీతారాములు : గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ప్రొఫెషనల్ కోర్సులు, ఉన్నత విద్య కోర్సులు అభ్యసిస్తున్న బి.సి. విద్యార్థులకు స్కాలర్‌షిప్పులను చెల్లించడం కోసం ఆదాయ పరిమితిని పెంచే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా;
ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ ఎం. ముఖేష్ గౌడ్) :

అ) అవునండి.
ఆ) పోస్టు మెట్రిక్ సాధారణ కోర్సులకు ఆదాయ పరిమితి ఏడాదికి రూ.33,500 ల నుండి రూ.1,00,000 లకు, ప్రొఫెషనల్ కోర్సులకు ఆదాయ పరిమితి ఏడాదికి రూ.44,500 ల నుండి రూ.1,00,000 లకు పెంచాలనే ప్రతిపాదనలను ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తుంది. ఇది బడ్జెటులో కేటాయింపు చేయడం జరిగింది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, చురుకుగా పరిశీలిస్తున్నాము అంటున్నారు. వాస్తవంగా బి.సి. విద్యార్థులకు చదువుకోవడంలో చాలా ఇబ్బంది పరిస్థితి. లక్ష రూపాయలకు ఆదాయ పరిమితి పెంచాలని చాలా కాలం నుంచి డిమాండు వస్తోంది. చురుకుగా కాదు, ఎప్పటి లోగా చేస్తారనేది చెప్పాలని నా అభిప్రాయం. మంత్రి గారు తెలియజేయాలి.

రెండవది, డి–ఫార్మసీ, బి–ఫార్మసీ, మెడిసిన్, ఇంజనీరింగు లకు రూ.10 వేలు, రూ. 30 వేలు, రూ.10 వేలు ఇస్తున్నారు. ఎస్‌సి, ఎస్‌టిల మాదిరిగా కంప్లీట్ రీయింబర్సుమెంటు ఇచ్చే ఆలోచన ప్రభుత్వం వద్ద ఉందా? అదే విధంగా మెస్ ఛార్జీలు రూ.250 ఇస్తున్నారు. ఇది చాలా దారుణంగా ఉంది. దానిని రూ.800 లకు పెంచే ఆలోచన ఉందా? ఇప్పటి వరకూ హాస్టల్సు లేవు. కాలేజీ హాస్టల్సు ప్రతి నియోజకవర్గానికి బాయిస్ అండ్ గరల్స్ కొరకు పెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ముఖేష్ గౌడ్ : అధ్యక్షా, వచ్చే సంవత్సరం 2008-09 నుంచి లక్ష రూపాయల ఆదాయ పరిమితి అమలు చేస్తాము. అలాగే ఎస్‌సి, ఎస్‌టి లకు ట్యూషన్ ఫీజు గాని, స్కాలర్‌షిప్పు గాని ఏ విధంగా ఇస్తున్నారో అదే విధంగా బిసి లకు కూడా ఇచ్చేలా, చరిత్రలో భారతదేశంలో ఎక్కడా లేని విధంగా గౌ.రాజశేఖర రెడ్డి గారు తీసుకున్న నిర్ణయం. బి.సి. లకు కూడా అదే విధంగా తప్పకుండా మొత్తం ఫీ వాళ్లకు ఇస్తారు.

హాస్టల్సు శాంక్షను గురించి అడిగేరు. ప్రతి నియోజకవర్గంలో ఒక గరల్స్ హాస్టలును ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. బాయిస్ హాస్టలు గురించి ఇంకా నిర్ణయం తీసుకోలేదు. దానిని గురించి పరిశీలిస్తాము.

**రోడ్ల అభివృద్ధి సంస్థ ఏర్పాటు**

ప్రశ్న నెం. 190 (935)

శ్రీ గిడుగు రుద్రరాజు :

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ) అయితే, కార్పొరేషను కార్యక్రమాల వివరాలేమిటి?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి ( శ్రీ టి. జీవన్ రెడ్డి) :

అ) 1998, జనవరి 2 తేది గల 1వ చట్టం ద్వారా 1998లో ఏపి ఆర్‌డిసి ని ఇదివరకే నెలకొల్పడమయింది.

ఆ) దృఢమైన సంకల్పంతో రోడ్డును అభివృద్ధి పరచి, నిర్వహించాలనే సంకల్పంతో కార్పొరేషనును నెల కొల్పడమయింది. ఈ కార్పొరేషనుకు మేనేజింగు డైరెక్టరు, చీఫ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) శాఖ అధ్యక్షులుగా ఉంటారు. పనుల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని ఆర్ అండ్ బి శాఖ నుండి తీసుకోవడమవుతుంది. ముఖ్యంగా ఏపిఆర్‌డిసి 11,119 కి.మీ.ల కోర్ నెట్‌వర్కు రోడ్లను నిర్వహిస్తుంది. బిఓటి/ఆన్యుయిటీ, పిపిపి ప్రాజెక్టుల వంటి విదేశీ సాయం పొందుతున్న ప్రాజెక్టులకు కార్పొరేషను అమలుపరిచే అధికారవర్గంగా ఉంటుంది.

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, ఈ రోడ్డు డెవలప్‌మెంటు కార్పొరేషన్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 8,350 కిలోమీటర్ల రోడ్డును నేషనల్ హైవేతో సమానంగా ఏర్పాటు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం గాని, కార్పొరేషను గాని ఆ ఆలోచనతో ఉందా? అటువంటి పని చేయడానికి విధివిధానాలు నిర్ణయించారా? ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చిన డబ్బులు మినహా మిగిలిన వాటికి సంబంధించి, రోడ్లు వేసిన చోట చాలా చోట్ల టోలు టాక్సు వసూలు చేస్తున్నారన్నది వాస్తవమా? అదే విధంగా రోడ్ల అభివృద్ధికి సంబంధించి ప్రపంచ బ్యాంకు ఇచ్చిన డబ్బు ఏ మేరకు కార్పొరేషనుకు ఎలొకేట్ చేయడం జరిగింది? ఫంక్షనింగు, విధి విధానాలు 1998 నుంచి కార్పొరేషను యాక్టు ఉందని మంత్రి గారు చెప్పడం జరిగింది. కాని చాలా చోట్ల ఈ కార్పొరేషను యాక్టివ్‌గా తను చేయాల్సిన బాధ్యతలను నిర్వహిస్తోందా లేదా అని మినిస్టరు గారిని అడుగుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి : అధ్యక్షా, టోటల్ లెంగ్త్ ఆఫ్ ద రోడ్ ఏపిఆర్‌డిసి పరిధిలో 11,119 కిలోమీటర్లు చేపట్టడం జరిగింది. దీనికి సంబంధించి ఇంటర్ డిస్ట్రిక్ట్ కనెక్టివిటీ రోడ్సు అట్లాగే ఇంటర్ స్టేట్ కనెక్టివిటీ రోడ్సు కూడా దీని పరిధిలోకి వస్తాయి.

ఉ. 11.20

ఈ రోడ్డు నాణ్యతకు సంబంధించి ప్రభుత్వం ఈ మధ్యనే ఒక నిర్ణయం తీసుకొని 6,523 కిలో మీటర్ల లెంగ్త్ గల రోడ్డును లాంగ్ టర్మ్ performance maintenance అధ్యక్షా . మనం ఒకసారి నిర్వహణ బాధ్యత అప్పగించినట్లయితే అయిదు సంవత్సరాల వరకు అదే కాంట్రాక్టర్ ఆ రోడ్డు నాణ్యతను మెయింటైన్ చేసే విధంగా respondibility అప్పగించడం జరుగుతుంది . ఆ విధంగా 6,523 కిలో మీటర్ల రోడ్డు మెయింటెనెన్సు బాధ్యత అప్పగించడంతోపాటుగా 1252 కిలో మీటర్ల లెంగ్త్ గల రోడ్డు అధ్యక్షా . ప్రధానంగా హైద్రాబాద్, కరీంనగర్, రామగుండం ఏదైతే రాజీవ్ రహదారిగా పిలవబడుతున్న రోడ్లు 201 కిలో మీటర్లు ఉంది అధ్యక్షా . వాస్తవంగా దీన్ని జాతీయ రహదారిగా గుర్తింప చేయాలని ప్రయత్నం చేయడం జరిగింది . కానీ జాతీయ రహదారిగా గుర్తింప చేయడానికి అంగీకరించడానికి జాప్యం జరగడంతో రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఈ రోడ్డును అభివృద్ధి పరచాలని ప్రభుత్వం సంకల్పించి పబ్లిక్ ప్రైవేట్ పార్టిసిపేషన్ క్రింద దాదాపు 1100 కోట్ల రూపాయలతో రెండవ దశ పనులను చేపట్టడానికి ప్రీ క్వాలిఫికేషన్ టెండర్లు కూడా ఈ మద్యనే పిలవడం జరిగింది . అట్లాగే నార్కెట్‌పల్లి అద్దంకి రోడ్డు 213 కిలో మీటర్లు లెంతు గల రోడ్డు .ఖమ్మం దేవరపల్లి 177 లెంగ్త్ గల రోడ్డు . కడప, రేణిగుంట 132 కిలో మీటర్ల లెంగ్త్ గల రోడ్డు . వరంగల్ ఖమ్మం 112 కిలో మీటర్ల లెంతుస గల రోడ్డు . సూర్యాపేట ఖమ్మం 62 కిలో మీటర్ల లెంగ్త్ గల రోడ్డు . భీంచర్ల తోకపల్లి 113 కిలో మీటర్లు గల రోడ్డు . వరంగల్ రాయపట్ల 115 కిలో మీటర్లు అధ్యక్షా . అంటే మొత్తం 1252 కిలో మీటర్ల లెంగ్త్ గల తొమ్మిది రోడ్లను పబ్లిక్ ప్రైవేట్ పార్టిసిపేషన్ క్రింద A.P.Road Development Corporation తోని రోడ్లను అభివృద్ధి పరచడం జరిగింది. టోల్ విధానం అనేది ఏదైతే ఉందో అధ్యక్షా జాతీయ పాలసీ ఏదైతే ఉందో నాలుగు రోడ్లుగా విస్తరింపబడిన తర్వాత ఆ రోడ్ల నిర్మాణానికి అయ్యే వ్యయాన్ని వాహనదారులపై BOT విధానంతో చేపట్టే విధంగా కార్యక్రమాన్ని రూపొందించాం . అంతే కానీ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో టూలింగ్ రోడ్డే కానీ లేకపోతే నిర్మాణం తలపెట్టే వంతెనలే కానీ నూతన విధానం విధించడం అనేది జరుగడం లేదు అధ్యక్షా . గత ప్రభుత్వ విధానంలో టోల్ విధానం క్రింద నిర్మాణం చేసిన వంతెనలు కొన్ని ఇప్పటికీ కంటిన్యూ అవుతున్నాయి . వాటి క్రింద అగ్రిమెంటు పూర్తి చేసుకున్న తదుపరి మాత్రమే దాన్ని నిలిపివేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి పూర్తి స్థాయిలో వాటిని రద్దు చేయలేకపోయాము అధ్యక్షా . అంటే as it is ఈ ప్రభుత్వం ఉందో Road Development Corporation ద్వారా four line road గా అభివృద్ధి పరచేటటువంటి పబ్లిక్ ప్రైవేట్ పార్టిసిపేషన్ రోడ్లకు మాత్రమే టోల్ విధానం అమలు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది అధ్యక్షా . అట్లాగే టోల్ విధానం లేకుండా కూడా దాదాపు 900 కిలో మీటర్ల రోడ్డు ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయంతో అభివృద్ధి పరచే విధంగా కూడా APSRTC ద్వారా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది . దీనికి ఏ విధమైన టోల్ విధించే ఆలోచన లేదు . కేవలం four line road గా అభివృద్ధి పరచే రోడ్లను ఏ రోడ్డు అయితే జాతీయ రహదారికి అనుగుణంగా అభివద్ధి చేసినటువంటి రోడ్లకు సంబంధించి మాత్రమే టోల్ విధించే ఆలోచన ఉంది అని చెప్పి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను .

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

ప్రశ్న నెం .15-డి

శ్రీ ఐలాపురం వెంకయ్య,

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) కుమ్మరి, శాతవాహన కులాల వారి సంక్షేమం కోసం ఒక ఆర్థిక సహాయ సంస్థను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా:

ఆ) అయితే , ఆ సంస్థను ఎప్పటిలోగా ఏర్పాటు చేయడం అవుతుంది?

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ ముఖేష్ గౌడ్)

అ) అవునండీ
ఆ) ఆ విషయం పరిశీలనలో ఉన్నది .

శ్రీ ఐలాపురం వెంకయ్య:- అధ్యక్షా, శాతవాహన ఫెడరేషన్ ఏర్పాటు చేసేందుకు గౌరవ ముఖ్యమంత్రి గారు బి.సి సంక్షేమ శాఖ మంత్రి గారు అంగీకరించి ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఫెడరేషన్ ఏర్పాటు అయ్యాక ఎప్పుడు బాడీని ఏర్పాటు చేస్తారు, ఫండ్సు ఎప్పుడు విడుదల చేస్తారు అనేది చెప్పాలి . తమిళనాడులో పార్టీ ఎస్టేట్ ప్రభుత్వం ఏర్పాటు చేసి నైపుణ్యం కొరకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఇలాంటి పార్టీ ఎస్టేట్ ఏర్పాటు చేయడానికి మన ప్రభుత్వానికి ఏమైనా ఉందా?

ఇప్పటి వరకు శాసన సభలో శాలివాహనులకు ఎలాంటి ప్రాధాన్యత లేని విషయం చెబుతున్నాను. అలాంటిది ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారు ఈ అవకాశం శాలివాహనులకు ఇవ్వడం వల్ల స్టేట్ మొత్తం మీద శాలివాహనులంతా సంతోషిస్తున్నారు . అలాగే ఈ ఫెడరేషన్ అడిగిన వెంటనే ముఖ్యమంత్రిగారు దీనికి అంగీకరించి ఏర్పాటు చేశారు . ముఖ్యమంత్రి గారికి సంక్షేమ మంత్రి గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. దీని విషయంలో ఏర్పాటు చేసే ప్రదేశంలో ఏర్పాటు చేస్తే శాలివాహనులకు మొత్తం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది . వాళ్లకు దీని ద్వారా ప్రయోజనం ఎంతైనా ఉంటుంది. వాళ్ల వృత్తి అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుందని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను .

శ్రీ యం .ముఖేష్ గౌడ్:-అధ్యక్షా, గౌరవ సభ్యులు ఐలాపురం వెంకయ్య గారు అడిగినట్లు తప్పకుండా త్వరలోనే ఈ కార్పోరేషన్‌ను ఈయన అప్పుడు సమాఖ్య మండలికి కూడా అధ్యక్షులు ఉండేవారు అధ్యక్షా. అప్పుడు ఆయన ఇచ్చిన దాని మీదనే ఏర్పాటు చేయడం జరిగింది అధ్యక్షా. దాన్ని త్వరలోనే ఏర్పాటు చేసి దాన్ని తగిన విధంగా త్వరలోనే ఏర్పాటు చేసి దానికి తగిన విధంగా ఫండ్సు కూడా ఏర్పాటు చేసి తప్పకుండా తొందరలోనే ఏర్పాటు చేస్తాము అధ్యక్షా. ఇంకొకటి ఈ పరిశ్రమ శాఖకు సంబంధించిన వారితో సంప్రదించి సభ్యులందరిని ఒకసారి నాదగ్గరకు పిలుచుకొని పరిశ్రమ శాఖతో మాట్లాడి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలియజేస్తున్నాము అధ్యక్షా.

Q. No. 190 B

MR.CHAIRMAN;- Next question 190-B (14-యు) Mr.Razwi is not there. Answer is on the table. It is deemed to have been answered.

Sri Syed Altaf Hyder Razvi

Will the Minister for Municipal Administration and Urban Developmentbe pleased to state:

a) Whether it is a fact that the State Government is contemplating to start the Metro Rail Project in the Twin Cities of Hyderabad and Secunderabad:

b) Whether it is also a fact that the Government called tenders in this regard:

c) If so, the amount estimated for the same and the time by which it will be taken up; and

d) The funds allotted by Central Government and the matching grant of State Government and others?

MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT
(SRI KONERU RANGTA RAO)

a) Yes Sir.

b) Yes Sir. Based on Global Expression of Interest-cum-Request for Qualification, 5 consortia of national and international companies got pre-qualified to bid for the project. The Technical Bids submitted by all the 5 consortia have also been found to be in order and they are eligible for participating in the Financial Bids. We are awaiting finalization of the model Concession Agreement(MCA) by Planning Commission. so as to call for Financial Bids.

c) The estimated cost of the proect is Rs.8,482 crores, to develop the Metro rail in over 66 Kms. on 3 very busy traffic corridors. The project is expected to be completed in 4 years.

d) Out of the total project cost of Rs.8,482 crores, the expected viability gap is about Rs.3,393 crores. As per the viability Gap funding (VGF) Scheme of Government of India, a maximum of 40% of the project cost is eligible to be given as grant and half of this grant i.e., 20% of the project cost will be given by Government of India, under VGF scheme. However, on the request of Government of Andhra Pradesh, an additional 10% of the project cost is likely to be released under JNNURM Scheme and the matter is presently under active consideration of Government of India. The remaining 10% of the project cost (i.e., the remaining Grant Portion) will be borne by the State Government and the balance 60% of the project cost will be brone by the BOT developer. The BOT developer will have a Concession Period of 35 years for both constructing and running the system.

MR.CHAIRMAN: Now, Tea-Break for 10 minutes.

(The House then adjourned at 11-28 AM for Tea-Break for 10 minutes)

Tea break for 20 minutes.

ఉ. 11-50

(The House re-assembled at 11.58 A.M. with the Hon'ble Chairman in the Chair.)

## ప్రత్యేక ప్రస్తావన – సమస్యల గురించి

శ్రీ దాచూరి రామిరెడ్డి: అధ్యక్షా, ఈ రోజు ఆంధ్ర రాష్ట్రములో వున్నటువంటి ఎయిడెడ్ టీచర్లు, స్కూలు, కాలేజీలల్లో వుండేటటువంటి వాళ్లు అందరూ, వాళ్లకు వున్నటువంటి ముఖ్యమైనటువంటి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చేదానికోసం ఇందిరా పార్కు దగ్గర ఉదయం నుంచి ధర్నా చేస్తున్నారు. ఆ విషయాన్ని మేము విద్యా మంత్రులతో పలు రకాలైనటువంటి సందర్భాలలో చర్చించినప్పటికి కూడా ఇంతవరకు ఉన్నత విద్యా శాఖా మంత్రి గారు కాని, స్కూలు విద్యా మంత్రి గారు కాని ప్రత్యేకంగా ఆ సమస్యలను చర్చించేదానికి సమావేశములు జరుపలేదు. వాటిని, సమావేశాలు జరిపించేటటువంటిదానికి వీలుగా 311 ఇచ్చాము. దానిని స్పెషల్ మెన్షన్ క్రింద ఈరోజు చెప్పమని తమరు కోరారు. మేము ఆ విషయాన్ని మీ ద్వారా మంత్రుల దృష్టికి తీసుకుని వస్తూ వీలైనంత త్వరలో సమావేశాలు ఏర్పాటు చేసి, వాళ్ల సమస్యలను పరిష్కరింపచేయాలని చెప్పి నేను కోరుతున్నాను. మా 311లో వున్నటువంటి, సంతకాలు పెట్టినటువంటి సభ్యులు, శ్రీ చుక్కా రామయ్య గారు కూడా ఈ సందర్భంగా వారికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

మ. 12.00

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, ఎయిడెడ్ స్కూల్ టీచర్స్, ఎయిడెడ్ కాలేజీ టీచర్స్ యొక్క సమస్య కాదు ఇది. ఒక వ్యవస్థకు సంబంధించినటువంటి సమస్య ఇది. ఈ యొక్క కాలేజీలలో మనందరం చదువుకున్నాము. ఆనాడు ప్రభుత్వ కాలేజీలు లేనటువంటి కాలంలోపట, చాలామంది దాతలు ఎక్కడెక్కడో డబ్బులు జమచేసి, ఇంచుమించుగా విరాళాలిచ్చి, త్యాగాలు చేసి, ఈ సంస్థలను నిర్మించారు.

ఈ యొక్క సంస్థలు ప్రగతికి ప్రతీకలు. వీటిని మనము కాపాడవలసిన బాధ్యత మనందరి పై ఉన్నదని మనవిచేస్తున్నాను. నోబుల్ కాలేజీ అయినా లేక హైదరాబాద్‌లో వివేకానంద కాలేజీ అయినా గాని, ఇవన్నీ కూడా త్యాగాలకు ప్రతీకలు. ఒక్కొక్క టీచర్ ఎన్నో త్యాగాలు చేశారు. కొన్ని మాసాలవరకు జీతాలు లేకున్నాగాని సమాజం వారిని పోషించింది. కాబట్టి, ఈ సంస్థలు క్రమంగా కృంగిపోతున్నాయి. విద్యార్థుల ముందు దేశభక్తికి ఇవి ప్రతీకలుగా ఉన్నాయి. కాబట్టి, విద్యార్థులలో కూడా సరియైన విలువలు తీసుకువచ్చుటకైన, ఈ సంస్థలను కాపాడవలసినదని ఈ సభా దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సంబంధించిన విషయం చాలా ఇబ్బందికరంగా ఉన్నది. చాలా సందర్భాలలో చర్చించాము. ముఖ్యంగా జీతాలు రావడంలేదని, ఒక్కొక్కసారి మూడు నెలలు, నాలుగు నెలలకు ఒకసారి జీతాలు వస్తున్నాయి. ఈ నెల ఇంతవరకు జీతాలు రాలేదు. బడ్జెటే రిలీజ్ కాలేదు, మేము ఇప్పుడు ఇయ్యము, మూడు నెలలు నాలుగు నెలల తరువాత ఇస్తామని అంటున్నారట. మరి ఇంట్లాంటి ఇబ్బందులలో వాళ్లు ఏవిధంగా విద్యార్థులకు బోధిస్తారు.

అందుకని, ఇష్యూస్ మాత్రం చాలా సీరియస్ ఇష్యూను. ఇవి చర్చిస్తున్నారు, ప్రభుత్వం ఆలోచిస్తుందని అంటున్నారు తప్పా, ఒక నిర్దిష్టమైన చర్యలు మాత్రం చేపట్టడం లేదు. ఇప్పటికైనా నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలి.

ప్రభుత్వం ఇతర ఉపాధ్యాయులకు ఇస్తున్న రాయితీలన్నీ, వసతులన్నీ ఎయిడెడ్ ఉపాధ్యాయులకు కల్పించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR.CHAIRMAN: Higher Education Minister told me that he will have a discussion with the Teachers' Representatives tomorrow here. After the meeting with the Minister, you can come here Mr. Subba Reddy.

**(ii). శ్రీకాకుళం జిల్లాలోని 80పైగా గిరిజన గ్రామాల ప్రాంతాన్ని అటవీ ఏనుగుల అభయారణ్యంగా మార్చడం గురించి.**

శ్రీ యం.వి.యస్.శర్మ: అధ్యక్షా, శ్రీకాకుళం ఎం.ఎల్.సి శ్రీ జి.హరిబాబు నాయుడు గారు నేను తమరికి ఒక నోటీసు ఇచ్చి ఉన్నాము. విజయనగరం జిల్లా జి.ఎం.వలస కురుపా మండలాలు, శ్రీకాకుళం జిల్లా, సీతం పేట, వీరఘటం మండలాలలో దాదాపు 80కి పైగా గిరిజన గ్రామాలలో ఉన్నటువంటి గిరిజనులను తొలగించి, ఆ ప్రాంతం అటవి ఏనుగుల అభయారణ్యంగా మార్చాలనే అభిప్రాయంతో ప్రభుత్వం ఉన్నట్టు వివిధ సందర్భాలలో మంత్రిగారి ప్రకటనల ద్వారా వచ్చింది.

ఒరిస్సా నుంచి వరదల సందర్భంగా ఇటువైపు దారిమళ్లిన ఏనుగులను తిగిరి వెనక్కిమళ్లించడంలో, సకాలంలో సరైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమై, అక్కడ అనాధిగా ఉంటున్న గిరిజనులను వాళ్ల గ్రామాల నుంచి, వారు సాగు చేసుకున్న పొలాల నుంచి వాళ్లను ఖాళీ చేయించి వెళ్లగొట్టాలనే దానికి ప్రభుత్వం నిర్ణయించుకోవడం చాలా దురదృష్టం. గిరిజన సంక్షేమానికి కట్టుబడిఉన్నామని చెప్పే ప్రభుత్వం, వన్యమృగాలను వెనక్కి పంపించే ఆలోచన చేయాలి. అందులో రెండు మూడు వెనక్కి వెళ్లినాయి, ఒకటి రెండు మరణించాయి.

అక్కడి గిరిజనులు నిత్యమూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని, బిక్కుబిక్కుమని ఉంటున్నారు. ఈ సమయంలో గిరిజనులకి ధైర్యం, రక్షణ కల్పించేవిధంగా చర్యలు తీసుకోవల్సింది పోయి, ఇది ఏనుగుల అభయారణ్యాలుగా మారుస్తామనే దానిని గట్టిగా నొక్కిచెపుతున్నారు. గిరిజనులకి రక్షణ కల్పించి, వారి స్థలాల నుంచి, వారి పొలాల నుంచి వారికి నార్మల్‌గా అడవితో ఉన్న యాక్సెస్ నుంచి, వారికి ఎటువంటి డినైయల్ లేకుండా, ఉన్నటువంటి అవకాశాలను పూర్తిగా వాళ్లు కొనసాగించుకునేలాగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని. ఏనుగులను తిరిగి వెనక్కి పంపించడమో, లేక ఇంకేమైనా ప్రత్యామ్నాయ చర్యలు ఆలోచించాలి తప్ప, గిరిజనులని, గిరిజన గ్రామాలను అక్కడ నుండి వెళ్లగొట్టడం అనేది ఎట్టి పరిస్థితులలోను అంగీకారం కాదని, అటవీ శాఖ మంత్రిగారు ఉన్నారు కాబట్టి, వారు దయచేసి స్పందించాల్సింది తమ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ యస్.విజయరామరాజు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిందంతా విన్నాను. నేను దానికి రిప్లై ఇవ్వాలంటే చాలా సమయం పడుతుంది గనుక వారికి సంబంధించిన సమాచారం అందజేస్తాను.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు

MR.CHAIRMAN: Papers laid on the Table of the House are deemed to have been laid on the Table of the House.

1. A copy of the Notification issued in G.O.Ms.no 136, General Administration (SR) Department Dated 10-3-2008, as required under Sub-section (3). Of Section 13 of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953.

2. A copy of the 44th Annual Report of the Andhra Pradesh Industrial Development Corporation Limited for the year 2004-2005 in compliance with Section 619 (2) of the Companies Act, 1956.

3. A copy of the Annual Accounts and Audit Report of the Andhra Pradesh State Road Transport Corporation for the year 2005-2006, as required under Section 33 (4) of the Road Transport Corporation Act, 1950.

4. A copy of the 44th Annual Report and Accounts of the Andhra Pradesh Mineral Development Corporation Limited for the year ended 31st March, 2005 in compliance with Section 619 (3) of the Companies Act, 1956.

## 311వ నియమం క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశము.

## విషయము :- అటవీ సంపద దొంగ రవాణాను అరికట్టుట గురించి.

శ్రీ షేక్ హుస్సేన్: అధ్యక్షా, మన రాష్ట్రంలో చాలా అరుదైనటువంటి, అత్యంత విలువైనటువంటి, అటవి సంపద దొరుకుతుంది. ఇది చాలా హర్షించతగిన విషయం. ఉత్తరాది తెలంగాణా జిల్లాలలో అయితే, టేకు ప్రసిద్ధి చెందిన అటవి సంపద. రాయలసీమలో కడప, నెల్లురు, చిత్తూరు జిల్లాలలో ఎర్రచందనం విస్తారంగా దొరుకుతుంది. ఈ ఎర్రచందనం భారతదేశ వ్యాప్తంగా మనం పరిశీలించి చూస్తే, ఈ మూడు జిల్లాలలో తప్పా, మిగిలిన చోట ఎక్కడా ఈ ఎర్రచందనం కలికానికి కూడా కనీసం చూస్తామనిచెప్పినాకూడా దొరకనటువంటి పరిస్థితి. ఈ వాతావరణం, వర్షాభావం వీటికి అనుకూలంగా ఈ చెట్లేమైనా పెరుగుతాయేమో గాని. ఈ మూడు జిల్లాలలోనే విస్తారంగా ఈ సంపద మనకు లభ్యమవుతుంది. అయితే ఈ ఎర్రచందనం పాశ్చాత్య దేశాలలో చాలా విలువైన కర్ర అధ్యక్షా.

ఇది స్మగ్లింగుకు తరచూ గురవుతుంది. దీనిని కాపాడవలసిన బాధ్యత ఖచ్చితంగా ప్రభుత్వానికి, తద్వారా అటవి శాఖకు ఎక్కువగా ఉంది. వాళ్లు దీనిని సంరక్షించాల్సిన అవసరం వుంది. అయితే, ఈ మధ్య చాలా కాలంగా, అటువంటి అరుదైనటువంటి అటవి సంపద ఎర్రచందనం స్మగ్లింగ్ అవుతుందనే విషయం పత్రికలలో పుంఖాను పుంఖాలుగా రావడం జరుగుతుంది.

మ. 12.10

దీన్ని అరికట్టాల్సిన అవసరమెంతైనా ఉందని నేను తెలియజేస్తున్నాను. ప్రభుత్వ పక్షాన మేము ఉన్నా అభ్యర్థించడం జరుగుతోంది. దీని విషయంలో ఏమి చర్యలు తీసుకొన్నారో తెలియజేయాలి. అటవీ సంపదను సం రక్షించాల్సిన బాధ్యతాయుతమైన అధికారులే, కొంత మందితో మిలాఖత్తై ఈ స్మగ్లింగ్ కార్యక్రమాలకు దోహదం చేస్తున్నారని తెలియజేస్తున్నాను. పోలీసు శాఖలో ఉండి, ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే అటవీ

సంపద అక్రమ రవాణాకు సహకరిస్తున్నారన్న విషయం అందరికీ తెలిసిందే. వీరిపై ఎటువంటిచర్యలు తీసుకొ న్నారని మంత్రి గార్ని అడుగుతున్నాను. ఈ అక్రమ రవాణాకు దోహదపడ్డ పోలీసు అధికారులపై ఏమి చర్యలు తీసుకొన్నారు? ఈ మూడు ప్రాంతాల నుండి, అక్రమ రవాణా సరకు ఎన్ని వేల టన్నులను రికవరీ చేయడం జరిగింది? అటవీ శాఖలో పనిచేసే ఉద్యోగులే, అక్రమ రవాణా చేసే స్మగ్లర్స్‌తో మిలాఖత్తై చేస్తున్నారు. ఈ విధంగా అక్రమాలకు పాల్పడుతున్న అటవీ శాఖ ఉద్యోగులెంత మందిపై చర్యలు తీసుకొన్నారు? వారి క్యాడర్స్ ఏమిటో తెలియజేయాలి. ఈ స్మగ్లర్స్‌ని సమాజం నుండి దూరంగా వెలివేయాల్సిన అవసరం ఉంది. పత్రి కల్లో వచ్చిన విషయాలు చెపుతాను. ఇద్దరు స్మగ్లర్స్‌ని నేరగాళ్లుగా గుర్తించారు. వారి నేరాలు రుజువయ్యాయి. పి.డి. యాక్ట్ ప్రకారం వారిపై కేసులు కూడా పెట్టారు. వారు ఒక ప్రధాన ప్రతిపక్ష కార్యాలయం యొక్క ప్రారంభో త్సవానికి వచ్చారు. వీరిని ఆహ్వానించింది ప్రధాన ప్రతిపక్ష పార్టీ అధ్యక్షులు, కార్యదర్శి, మాజీ మంత్రి, ప్రధాన ప్రతిపక్షానికి చెందిన, రాష్ట్ర నాయకుల్లో పెద్ద నాయకుడుగా ఉన్న వారి తమ్ముడు ఈ కార్యక్రమంలో పాలు పంచుకొన్నారు. ఈ విధంగా అక్రమ రవాణాకు దోహద పడడం ఎంత వరకు న్యాయం. వీరిపైన ఏమి చర్యలు తీసుకొంటారని అడుగుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు : అధ్యక్షా, గౌరవ సభ్యులు షేక్ హుస్సేన్ గారు 311 నిబంధన క్రింద అటవి శాఖలో జరుగుతున్న విలువైన కలప దొంగ రవాణా గురించి అభిప్రాయాలు చెప్పారు. అవి చాలా వరకు వాస్తవం. వారు ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా కూడా పనిచేశారు. నేను సభలో ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులకు అందింది అనుకొంటాను. Now I will read the Statement. గౌరవ సభ్యులు చెప్పింది చాలా తక్కువ. గడచిన మూడు సంవత్సరాలుగా చూస్తే, రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఎర్ర చందనం రాయలసీమలోని కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో ఉంది. 2004-05 సంవత్సరంలో ఎర్ర చందనం అక్రమరవాణా విషయమై మూడు వందల కేసులు బుక్ చేస్తే, దాదాపు 177 metric tones సీజ్ చేయడం జరిగింది. దాని విలువ రూ. 2కోట్ల34లక్షలు. 127 వాహనాలు సీజ్ చేశాము. 323 మందిని అరెస్టు చేశాము. అందులో 16 మందిపై పిడి యాక్ట్ క్రింద కేసులు పెట్టి బుక్ చేయడం జరిగింది. 2005-06 సంవత్సరంలో కేసులు బుక్ చేసి 460 మెట్రిక్ టన్నుల ఎర్ర చందనం, కలపను సీజ్ చేశాము. దీని విలువ రూ. 5,17,496 లు కలిగినదని రికవర్ చేస్తూ, 258 వాహనాలను సీజ్ చేశాము. 577 మందిని అరెస్టు చేశాము. అందులో 13 మందిపై పిడి యాక్ట్ క్రింద కేసులు బుక్ చేసి అరెస్టు చేయడం జరిగింది. 2006-07వ సంవత్సరంలో 869 కేసులు బుక్ చేసి 318 మెట్రిక్ టన్నుల చందనాన్ని సీజ్ చేయడం జరిగింది. దాని విలువ రూ.10కోట్ల47 లక్షలు. 453 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. 614 మందిని అరెస్టు చేయడం జరిగింది. 2007-08 జనవరి వరకు 1113 కేసులు బుక్ చేశాము. 310 మెట్రిక్ టన్నులు సీజ్ చేశాము. దాని విలువ రూ.14.46 లక్షలు ఉంది. 486 వాహనాలను సీజ్ చేశాము. 1096 మందిపై కేసులు బుక్ చేసి, అరెస్ట్ చేయడం జరిగింది. అందులో ఇద్దరిపై పి.డి. యాక్ట్ క్రింద అరెస్టు చేయడం జరిగింది. సభ్యులు మాట్లాడుతూ, పోలీసులు కూడా మిలాఖత్ అయ్యారని చెప్పారు. ఆ మాట వాస్తవమే. కడప జిల్లాలో గత అక్టోబరు 2007లో అటవీ సిబ్బంది, డెప్యూటీ రేంజర్ స్థాయి అధికారి ఒకరు, ఫారెస్టర్స్ ముగ్గురు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ , అసిస్టెంట్ బీట్ ఆఫీసర్స్ ఏడుగురు మొత్తం 11 మదరిని స్మగ్లింగ్ యాక్టివిటీలకు పాల్పడుతున్నారని సస్పెండ్ చేయడం జరి గింది. వారిపైన విచారణ జరుగుతోంది. పోలీసు సిబ్బందికి సంబధించి సి.ఐ. స్థాయి అధికారి ఒకరు, ఎస్.ఐ. స్థాయి అధికాయలు ఇద్దరు, కానిస్టేబుల్స్ 18 మంది, మొత్తం 21 మందిని సస్పెండ్ చేశారు. వీరిపైన శాఖా పరమైన చర్యలు తీసుకోడానికి సర్వ సిద్ధంగా ఉంది. ఎర్ర చందనం కానీయండి, లేదా ఇతర కలపకి సంబంధించి కానీయండి, వీటిని పరిరక్షించడానికి ఇటీవల అనేక చర్యలు తీసుకొంటున్నాము. ఫారెస్ట్‌లో వాచ్

టవర్స్‌ని ఏర్పాటు చేశాము. చెక్‌పోస్టులను ఎక్కువ చేశాము. మేము తీసుకొంటున్న చర్యల వల్ల అనేక మంది పై కేసులు బుక్ చేసి అరెస్టు చేయడం జరిగింది. పూర్తిగా కాకపోయినా, చాలా వరకు స్మగ్లింగ్ యాక్టివిటీలు తగ్గాయని తెలిజేస్తున్నాను. ఇటీవల దాదాపు 1500 టన్నుల ఎర్ర చందనాన్ని ఆక్షన్‌లో పెట్టాము.I will read the statement.

During the last (3) years, all efforts were put to protect valuable forest produce with the help of protection staff by adding mobile parties, task force teams, tribal, helpers besides taking police help wherever required. Regularly meetings on Forest Protection at the District level and at State level are held under the Chairmanship of District Collector and Chief Secretary to Government respectively to review the situation and take necessary further action as the situation warrants. About I7992 vans Samarakshana Samithis (VSSs) are also involved in Forest Protection.

Details of offence cases in respect of Red Sanders Wood booked during the last (3) years are as follows:--

| Year | No of R.S Cases booked | Quantity seized (M.Tonnes) | Value of material (Rs.in lakhs) | No.of vehicles seized | No.Persons arrested | No.of persons booked under P.D Act |
|---|---|---|---|---|---|---|
| 2004-05 | 300 | 177.347095 | 234.268 | 127 | 323 | 16 |
| 2005-06 | 512 | 460.329386 | 517.496 | 258 | 577 | 13 |
| 2006-07 | 869 | 318.618884 | 1047.644 | 453 | 614 | -- |
| 2007-08 upto Jan.08 | 1113 | 310.002033 | 1446.300 | 486 | 1096 | 2 |

Details of offence cases booked in respect of timber smuggling during the last (3) years are as follows:--

a) Number of O.R. (Offence Report) cases booked:-.

| Year | No.of cases booked. | Value of material ( in Cmt.) | Compounding fees collected ( Rs. In lakhs) |
|---|---|---|---|
| 2004-05 | 31,381 | 412.639 | 1060.001 |
| 2005-06 | 39,382 | 452.721 | 1090.005 |
| 2006-07 | 40,212 | 472.129 | 1075.123 |
| 2007-08 (Upto Jan.08) | 12,245 | 678.914 | 914.280 |

b) No.of U.D.O.R. ( Un-detected offence report ) cases booked :-

| Year | No. of cases booked. | Value of material ( in Cmt.) |
|---|---|---|
| 2004-05 | 4,472 | 1,020.622 |
| 2005-06 | 3,702 | 910.120 |
| 2006-07 | 3,522. | 890.721 |
| 2007-08 (up to Jan.08) | 2,408 | 528.100 |

In order to prevent possible smuggling, Government have taken number of steps including sanctioning of 6484 posts under different categories in Forest Department of which 5347 uniformed staff are working in various divisions. Out of 1137 vacancies, Government have accorded permission to fill up 679 posts of Forest Range Officers, Forest Section Officers, Forest Beat Officers and Assistant Beat Officers. Already 93 posts of FSOLs, FBOs & ABOs have been filled up and the remaining vacancies will be filled up shortly. Government will take a suitable decision to increase the staff to safeguard the national wealth.

మ.12.20

వరల్డు గ్లోబల్ టెండర్సు కూడా ఇన్వైట్ చేశాం. వచ్చినట్లైతే ఇంకా పూర్తిగా ఎర్రచందనం తాలూకు స్మగ్లింగ్ యాక్టు కూడా అరికట్టడానికి వీలుంటుందని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ షేక్ హుస్సేన్ : అధ్యక్షా, మరి అనునిత్యమూ ఎక్కడో అవినీతి జరుగుతూ ఉంది, సార్, అవినీతి పరులు అక్రమ రవాణాదారులకు మద్దతు పలుకుతున్నటువంటి రాజకీయ నాయకులు ఎంతటి వారు అయినా వారి మీద చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి మంత్రిగారు సంసిద్ధంగా ఉన్నారా అని అడుగుతు న్నాను.

శ్రీ శత్రుచర్ల విజయ రామరాజు : అధ్యక్షా, ఇంతకు ముందే మనవి చేశాను. ఇయర్‌వైజ్. ఎంత మందిని అరెస్టు చేశాను, దానిలో పిడి యాక్టు కింద కూడా ఎంతమందిని అరెస్టు చేశామనేది. వారు చెప్పినటు వంటి దానిలో వారు పేర్లు చెప్పడం లేదు. ఫలానా వారు అని అంటే, బహుశా వారు దీనిలో చేసి ఉండవచ్చు. చేయకపోవచ్చు. వారిని గురించి కూడా తొందరలో తెలియజేయడం జరుగుతుంది.

MR. CHAIRMAN : The other matter U/r as APGLI 311 has been postponed at the request of all the Members. Now, Bill No. 4 will be taken up.

**ప్రభుత్వ బిల్లులు**

**2008, రాజీవ్‌గాంధీ సాంకేతిక విశ్వవిద్యాలయ బిల్లు**

**(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)**

SRI R. DAMODAR REDDY : Sir, with your permission, I beg to move :

"That the Rajiv Gandhi University of Knowledge Technologies Bill, 2008 ( LA Bill No.4 of 2008 " be taken into Consideration.

MR. CHAIRMAN : Motion moved. Now, the Minister will explain the salient features of the bill.

శ్రీ ఆర్. దామోదర రెడ్డి : Sir, గ్రామీణ ప్రాంతాలలో చదువుకునే విద్యార్థులకు, పట్టణ ప్రాంతాలలో చదువుకునే విద్యార్థులకు చాలా వ్యత్యాసం ఉంటుంది . గ్రామీణ ప్రాంతాలలో చదువుకునే విద్యార్థులకు మంచి అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో విద్యా సంస్థలు బాగా లేక, విద్యార్థులు పై చదువులు చదువుకోలేనటువంటి పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి ఈ రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ బిల్లు తీసుకురావడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో పదవ తరగతి పూర్తి చేసిన తర్వాత ఈ యూనివర్శిటీలో 6 సంవత్సరాల కోర్సు ఉంటుంది అధ్యక్షా. ఈ యూనివర్శిటీ కింద 3 ఇన్‌స్టిట్యూషన్లు ఉన్నాయి. తెలంగాణా ప్రాంతంలో బాసరలో. కోస్టల్ ప్రాంతంలో నూజివీడులో, రాయలసీమ ప్రాంతంలో కడప జిల్లాలోని ఇడుపులపాయలో ఈ మూడు ప్రాంతాలలో మూడు ఇన్‌స్టిట్యూషన్లు ఉన్నాయి. రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ కింద ఇవి పని చేస్తాయి. హెడ్ క్వార్టర్సు కడప జిల్లా ఇడుపుల పాయలో తీసుకోవడం జరిగింది. పదవ తరగతి చదివిన తర్వాత , ఒక మండలాన్ని యూనిట్‌గా తీసుకుని ఎస్ఎస్‌సిలో మెరిట్‌లో ఎవరైతే వచ్చారో వారికి ఇవ్వడం జరుగుతుంది. ఇది పదవ తరగతి తర్వాత ఇచ్చే 6 సంవత్సరాల కోర్సు. ప్రతి ఇన్‌స్టిట్యూషన్‌లో 2 వేల మంది విద్యార్థులను తీసుకోవడం జరుగుతుంది. అడ్మిషన్లు ఇవ్వబడతాయి. 2008-09 సంవత్సరానికి గాను ఈ మూడు ఇన్‌స్టిట్యూషన్లలోనూ మొత్తం 6 వేల మంది విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలలో చదివిన వారికి అడ్మిషన్లు ఇవ్వబడతాయని మీ ద్వారా గౌరవ సభకు తెలియజేస్తున్నాను. పట్టణ ప్రాంతాలలో మంచి ఇనిస్టిట్యూషన్లు ఉన్నా కూడా, ఇంటర్మీడియట్ లెవెల్‌లో అధికమైన ఫీజులు చెల్లించవలసి రావడంతో , బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఆర్థిక స్థోమత లేక చదువుకోలేక పోతున్నారు. కొందరు విద్యార్థులు డ్రాప్ అవుట్ అవుతున్నారు. అలాకాకుండా ఈ ఇనిస్టిట్యూషన్లలో 6 సంవత్సరాల కోర్సు ద్వారా 6 వేల మంది విద్యార్థులను చేర్చుకుని వారికి విద్య అందించడం జరుగుతోంది. మొదటి రెండు సంవత్సరాలు ఇంటర్మీడియట్ సిలబస్ ఉంటుంది. తర్వాత 4 సంవత్సరాల కోర్సు ఉంటుంది. గ్రేడ్ డిగ్రీ ఇస్తాము. ఒకటి ఐటి కాక, తతిమ్మా డిగ్రీలు సివిల్సు, మెకానికల్‌వంటివి. ఐటి కోర్సులు కాకుండా, మిగతావి, హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్, లాంగ్వేజెస్ ఈ 6 సంవత్సరాలలో బోధింపబడతాయి. సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీస్‌కి అనుగుణమైన విధంగా శిక్షణ కార్యక్రమం ఈ యూనివర్శిటీలో ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శాసన సభా సమావేశాలు లేనందున 21 డిసెంబరు 2007 నాడు రాష్ట్ర గవర్నరుగారి ద్వారా ఈ ఆర్డినెన్సును తీసుకు రాగలిగినాము. కాబట్టి ఈ బిల్లును ఆమోదించవలసిందిగా నేను సభను కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రి వర్యులు ప్రతిపాదించిన ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంలో మంచి తర్ఫీదును ఇవ్వాలనే వుద్దేశ్యంతో ఈ బిల్లును ప్రవేశ పెట్టారు. ఇడుపులపాయ ప్రధాన స్థావరంగా, ప్రధాన కేంద్రంగా రాజీవ్ గాంధీ సాంకేతికి విజ్ఞాన విశ్వ విద్యాలయం స్థాపిస్తున్నారు. ప్రభుత్వం యొక్క వుద్దేశ్యం మంచిది. అదే విధంగా నూజివీడులోనూ, బాసరలోనూ కూడా ఇంటర్నల్ ఇన్‌స్టిట్యూషన్లు ఏర్పాటు చేసి దాదాపు 6 వేల మంది విద్యార్థులకు విద్యా బోధన చేయాలన్న సంకల్పం మంచిదే. కాని అధ్యక్షా, ఈ ఇనిస్టిట్యూషన్లు స్థాపించే ముందు దానికి కావలసిన కనీస మౌలిక సదుపాయాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గాని ప్రభుత్వం చూసినట్లు నాకు కన

పడలేదు. ఎక్కడపడితే అక్కడ యూనివర్శిటీలు పెడుతున్నారు. రెండు మూడు సంవత్సరాలుగా అనేక యూనివర్శిటీలు పెడుతున్నారు. ఒక జూనియర్ కళా స్థాపించాలన్నా కనీసం 5 ఎకరాల స్థలం, 10 వేల స్క్వేర్ ఫీట్ బిల్డింగు, ఇన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్ చూస్తారు. అలాంటిది ఇటువంటి పెద్ద యూనివర్శిటీలకు ఎక్కడా ల్యాండు సేక రించిన దాఖలాలు లేవు. భవన సదుపాయాలు సరిగా ఉన్నట్లు లేవు. ఇన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్ లేదు. ఇవన్నీ చూడ కుండా అనేక యూనివర్శిటీలను ప్రతిపాదిస్తున్నారు. ప్రభుత్వం మనకు ఇచ్చిన బడ్జెటులో కూడా రూ. 15 కోట్లు మాత్రమే అనౌన్సు చేసినట్లు కనపడుతున్నది. 5 ప్లస్ 5 ప్లస్ 5. మొత్తం దీనిలో చూస్తే రూ 2,960 కోట్లు రాజీవ్ గాంధీ సాంకేతికి విజ్ఞాన విశ్వ విద్యాలయానికి పెడతామని చెప్పారు. దాని ప్రకారం పోతే, సంవత్స రానికి 1000 కోట్లు అయితే 2 వందల సంవత్సరాలు పడుతుంది. కనీసం బడ్జెటు దానికి ఏవిధంగా ఇవ్వబోతు న్నారు? ఎన్ని రోజుల్లో ఇన్‌ఫ్రాక్ స్ట్రక్చర్ డెవెలప్ చేస్తారు? రిక్రూట్‌మెంట్, ప్రపంచ అగ్ర శ్రేణి సంస్థతో సమా నంగా తీర్చిదిద్దుతామని చెబుతున్నారు. సంతోషమే. ఆ రిక్రూట్‌మెంట్ నేషన్ వైడ్ తీసుకోవాలి టీచింగ్ కమ్యూనిటీని. స్టూడెంట్సును కూడా ఏ విధంగా తీసుకుంటారు? టెంత్ క్లాస్ బేసిస్ మార్కులు తీసుకుంటారా? లేదా ఎంట్రెన్సు బేసిస్‌లో తీసుకుంటారా? రూరల్ ఏరియా కన్‌ఫైన్డా? అర్బన్‌కి, రిజర్వేషన్ ఏమీ ఉండదా? దీనిలో ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారటీ రిజర్వేషన్స్ పాటిస్తారా? ఇవన్నీ కూడా క్లియర్‌గా మెన్షన్ చేయడమే కాకుండా, ఎంత స్థలాన్ని ఈ మూడింటి కోసం ఇస్తున్నారు? బిల్డింగ్సు ఉన్నాయా లేదా? ఏదో ఒక బిల్డింగు తీసుకుని, ఒక ఛెయిర్, టేబులు వేసి ఒక ఎంప్లాయర్‌ను వేస్తే యూనివర్శిటీ క్రెడిబిలిటీ పోతుంది. కాబట్టి యూనివర్శిటీకి కావలసిన ఇన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్, కనీస మౌలిక సదుపాయాలూ ఏమేమి చేయబోతున్నారు ఈ రాజీవ్ గాంధి సాంకేతికి విజ్ఞాన విశ్వ విద్యాలయంలో. నూజివీడులో ఏవిధంగా చేస్తున్నారు? దీని అపాయింట్ మెంట్సు ఏమిటి? విసి ఎవరు? తర్వాత డైరెక్టర్సు ఉంటారా? పాలకమండలి ఏవిధంగా ఉంటుంది? ఇవన్నీ కూడా మంత్రి గారు క్లారిఫై చేయవలసిందిగా మిమ్మల్ని కోరుతూ, ఎనీ హౌ మీ ఉద్దేశ్యం మంచిదే. కాని దీనిని మీరు అతి జాగ్రత్తగా చూడాలి యూనివర్శిటీలను. అందులో కనీస మౌలిక సదుపాయాలను, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సమకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఇదంతా మంత్రిగారు క్లారిఫై చేసి బిల్లులో చెబితే బాగుంటుందని చెబుతూ బిల్లును సమర్థిస్తున్నాను అధ్యక్షా.

శ్రీ తిరుమల శ్రీనివాసులు : అధ్యక్షా, ఈ రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ అనే బిల్లు ఆర్డినెన్సు రీ టేక్ చేయడానికి బిల్లు తెచ్చారు. ఇది చాలా ఇంపార్టెంటు బిల్లు. కాన్సిక్వెన్సెస్ ఉండే బిల్లు. ముఖ్యంగా గ్రామీణ విద్యార్థులకు సంబంధించినటువంటి బిల్లు.

మ. 12.30

అందువల్ల, గ్రామాలలో చదువుకొని, పట్టణాలకు వచ్చి ఇంటర్‌వ్యూలు అటెండ్ కావడానికి చాలా భయంగా ఉండేది. నేనూ ఒక గ్రామీణ ప్రాంతములోనుండి వచ్చినవాడిని. నాకు ఐ.ఏ.యస్, ఐ.పి.యస్ ఇంటర్‌వ్యూస్‌కి వెళ్లాలంటే అప్పట్లో చాలా భయం వుండేది. ఎందుకంటే, బ్రాటప్ అంతా It is non English. అందువల్ల, ఇలాంటి, మంచి ఉత్తమమైన బోల్డ్ యూనివర్శిటీని స్థాపించడం వల్ల మన ప్రభుత్వానికి డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డిగారికి, సంబంధిత మంత్రిగారికి నేను నా అభినందనలు తెలుపుకుంటున్నాను. ఈ బిల్లులో ముఖ్యమైన విషయాలు ఏమిటంటే, 10వ తరగతి నుంచి చదివిన గ్రామీణ అభ్యర్థులకు Emerging Technologies కి training ఇవ్వడం. ఈ University will have linkages with business centres so that the students could be employed anywhere after completing their respective courses, because the technologies which have been listed are emerging technologies. Nano-technology, information-technology, solar energy technology etc., these are emerging technologies.

Sir, another important thing about this bill is, there is minimal of Governmental interference. The university would be administered by a Governing Council, headed by the Vice Chancellor which would look after appointments, transfers and other day-to-day affairs. Even the Director which is in charge is not appointed by the Government. It is being looked after by the Committee appointed by the Vice Chancellor. So, the University will act as an independent institution. Moreover, a hundred crores of rupees has been allotted by the Government in the Budget for the development of this University.

Sir, this is model bill and I would complement the Government for bringing in this bill. Sir, I extend my full support to this bill.

Sir, I thank you for giving me this opportunity.

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, ఈ యూనివర్శిటీని స్థాపిస్తున్నందుకు నేను ప్రత్యేకంగా ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నాను. దానికి ప్రధానమైన కారణం గత రెండు శతాబ్దాల నుంచి గ్రామీణ విద్యకు, పట్టణ విద్యకు మధ్య అగాధం పెరుగుతూవున్నది. ఆ అగాధం పూడ్చలేనంతవరకు పెరిగింది. కనీసం దానిని కొద్దోగొప్పో మెరుగుపరచడం కోసమై మీరు ప్రయత్నం చేస్తున్నందుకు మొదటి మిమ్ములను అభినందిస్తున్నాను.

ఒక యూనివర్శిటీని పరిశీలించేటప్పుడు, మూడు, నాలుగు విషయాలు మీరు పరిశీలించాలి. ఒకటి ఎక్కడ స్థాపిస్తున్నారు? రెండవది దానియొక్క కరికులం ఏమిటి? దాని యొక్క స్ట్రక్చర్ ఎవరికోసం ఏర్పాటు చేయబడుతున్నది? అదేకాకుండా, ఏ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని మనం నిర్ణయిస్తున్నాం? మనం వీటి మీద వాటియొక్క బేరీజు వేసుకోవాలి. కాలేజి యొక్క స్థలనిర్ణయం చూసినట్లయితే. దీనికి ప్రధానమైన కేంద్రం, ఒక్క వెనుకబడిన ప్రాంతంలో కడప లోపట, ఒక గ్రామీణ ప్రాంతం లోపట మీరు దానియొక్క ప్రధానమైన ఆఫీసు నిర్ణయిస్తున్నారు, దానికి అభినందనలు.

ప్రభుత్వం ఈనాడు తీసుకున్న పాలసీ మునుపు కూడా తీసుకుంటే చాలా బాగుండునేమోనని నేను మిమ్ములను అడగదలచాను. ఏవిధంగానంటే, 60 లోపట వరంగల్ లోపట జె.ఎన్.టి.యు యొక్క కేంద్రం ఏర్పాటు అయ్యింది. దానికి పునాది రాయి అక్కడ వేశారు. వేసిన తరువాత, రెండు సంవత్సరాలు అది పని చేసిన తరువాత, ఈలాటి యొక్క స్టేట్ యూనివర్శిటీ, క్యాపిటల్లో కాకుండా జిల్లాలో ఉండకూడదనేదానితోని హైదరాబాద్‌కి ట్రాన్స్‌ఫర్ చేశారు. అంటే, ఆనాడు ఉన్న పాలసీలవలన, ఈనాడు ఉన్న పాలసీలవలన ప్రజలలో ఏయొక్క భావనలు ఏర్పడతాయో మీరు ఆలోచించండి. ద్వంద్వవైఖరీలు అవలంభిస్తే, ప్రాంతీయ స్పర్థలు వచ్చే అవకాశం ఏర్పడుతుంది. మీరు కడపలో పెట్టినందుకు అభినందిస్తున్నాను. కాని, అదేవైఖరిని గ్రామీణ ప్రాంతాలలో పెట్టడం కోసమై మీరు ఇదే వైఖరి ఆనాడు కూడా అవలంభించినట్లయితే, ఈనాడు తెలంగాణా ప్రాంతంలోపట ఇన్ని స్పర్థలు రాకపోయేవనేది, మీరు గుర్తించాలని మీకు మనవిచేయదలచాను.

ఎప్పుడైతే, తెలంగాణా ప్రాంతంలోపల గ్రామీణ ప్రాంతం లోపట పెట్టవలసివస్తున్నప్పుడు హైదరాబాద్‌కి ట్రాన్స్‌ఫర్ చేస్తారు. అదేఏదైతే ఉన్నదో, ఇతర ప్రాంతాలకు వచ్చినప్పుడు, వేరే యొక్క దానితో తీసుకుంటున్నారు. నాకు ప్రాంతీయ తత్వాల మీద నమ్మకం లేదు. కాని ప్రభుత్వం యొక్క పాలసీల వలన ప్రజలలో ఏ అసంతృప్తి వస్తున్నదో ఆ అసంతృప్తి మీ దృష్టికి తీసుకురాకుంటే, నా విధిని నేను నిర్వహించినట్లు కాదు. ఇది మంచిది కాదు. మీరు ఒకటే పాలసీతోటి నిర్ణయించవలసినదిగా మిమ్మును ప్రార్థిస్తున్నాను.

రెండవది, స్థల నిర్ణయం ఇక్కడ పెట్టినందుకు నాకు సంతోషం. రెండవది, ఏ స్టూడెంట్స్‌ని తీసుకుంటున్నారు? దీనిని ఎందుకు నేను అభినందిస్తున్నానంటే, చదువు చెప్పడమే మన బాధ్యత కాదు. ఉపాధి బాధ్యత కూడా మనపై ఉన్నదని గుర్తించడం చాలా గొప్ప విషయమని మీకు మనవిచేయదలచాను. ఎందుకోసం అంటే, మనం చదువుచెప్పకొని మన చేతులు దులుపుకొంటున్నాము. కాని పిల్లలు ఎక్కడ సెటిలవుతున్నారు? మన చదువు పిల్లలకు ఉపయోగపడుతున్నదా లేదా? దానిని చూసే అలవాటు మనకు లేదు. ఇప్పటివరకు మనం 370 ఇంజనీరింగ్ కళాశాలు పెట్టాము. అక్కడ ఏవిధమైన చదువు జరుగుతున్నది? ఆ చదువుకున్న విద్యార్థుల యొక్క పెర్ఫామెన్స్ ఇంటర్వ్యూస్‌లో ఏవిధంగా ఉంటున్నది? ఇండస్ట్రియల్ సెక్టార్‌లోవారు ఏమనుకుంటున్నారు, ఏ కామెంట్స్ చేశారు? అవి స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్‌కి వచ్చినట్లయితే, దానిని ఇంత రహస్యంగా ఎందుకు పెట్టారు? వీటి అన్నింటినీ మరిచి, ఈనాడు మీరు ప్రత్యేకమైన బాధ్యత తీసుకుంటున్నారు.

కేవలం, చదువుచెప్పడమేకాకుండా, ఉపాధి గురించి కూడా మేము ఏదైనా చేస్తామనేది అభినందించవలసిన విషయం, అదిమాత్రం నేను ఒప్పుకుంటాను. కాని బాధ్యత తీసుకున్నప్పుడు చప్పట్లుకొట్టకండి, బాధ్యతను నెరవేర్చినప్పుడు చప్పట్లు కొట్టండని మీకు మనవిచేయదలచాను. తరువాత మీరు తీసుకుంటున్న విద్యార్థులు ఎవరు? మీరు పెట్టేటువంటి కోర్సెస్ ఏమిటి? చాలా పెద్ద ఆశయాలతో పెట్టారు, నానో టెక్నాలజీ, బయో టెక్నాలజీ. వీటన్నింటకి కావలసిన స్టూడెంట్స్‌ని ఎక్కడ నుంచి మీరు తీసుకువస్తున్నారు? యస్.యస్.సి లెవెల్ లోపట ఉన్న స్టూడెంట్స్‌ని మీరు తీసుకువచ్చారు. మరి యస్.యస్.సి నుంచి వచ్చే స్టూడెంట్స్ యొక్క బ్యాగ్రౌండ్ ఏమిటో ఒక్కసారి చూడండి. ఎప్పుడైనా ఒక ఫ్యాక్టరీ పెట్టాలంటే, క్యాచ్‌మెంట్ ఏరియా చాలా ఇంపార్టెంట్. క్యాచ్‌మెంట్ ఏరియా లోపట ఏవిధమైన చదువు ఉన్నది.

మ. 12.40

ఎప్పుడైనా ఒక ఫ్యాక్టరీ పెట్టాలంటే క్యాచ్‌మెంట్ ఏరియా చాలా ఇంపార్టెంట్. ఆ ఏరియాలో ఏ విధమైన చదువు వున్నది అన్నది చాలా ప్రధానం . మీరు సెకండరీ ఎడ్యుకేషన్ గురించి కూడా ఒకసారి ఆలోచించండి. కెమిస్ట్రీ లోపల నానో టెక్నాలజీ కావాలి. నానో టెక్నాలజి రావాలంటే బయాలజీ యొక్క సెల్స్ నిర్మాణం కూడా వారికి తెలిసి ఉండాలి. అది చిన్న పని కాదు. మనం పెట్టింది మాత్రం చాలా గొప్ప ఆశయంతో పెట్టాం . బయో టెక్నాలజీ పెట్టాం . మన దగ్గర బయాలజీ చదువుతున్న విద్యార్థులకు ఇంటర్మీడియట్‌లో, నేను స్టాన్‌ఫర్డ్ పోయినప్పుడు అడిగాను. మా ఇండియన్ స్టూడెంట్సు యొక్క పెర్ఫామెన్సు ఏవిధంగా ఉందని. ఇండియన్ స్టూడెంట్సు యొక్క పెర్ఫామెన్సు ఈ నాడు రీసర్చ్‌లో కూడా చాలా పూర్‌గా ఉందన్నారు వారు . దానికి వాళ్లు కారణం ఏం చెప్పారంటే, ఇంటర్మీడియట్ స్టూడెంట్సుకు బయాలజీ లో జ్ఞానం లేకపోవడం వలన, ప్రస్తుతం ఉన్న రీసర్చ్‌లో వారు వెనుకబడి ఉంటున్నారని.

మన య్యొక ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనే వెనుకబడి ఉన్నది. మరి పెట్టబోయేది చాలా ఆదర్శాలతో పెట్టారు. కింది క్యాచ్‌మెంట్ ఏరియాలోపట , బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్సులను ఎంతవరకు మీరు స్ట్రెంగ్తెన్ చేయ డానికి ఆలోచిస్తున్నారో, ఒకసారి ఆలోచించండి. మీరు తీసుకోబోయే విద్యార్థి గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థి. అక్కడ చదువు చెప్పడానికి మీరు ఎవరిని అపాయింట్ చేశారు? ఎలాంటి మనుషులతో చదువు చెప్పించారు? మీరు ఏ కరికులం చెబుతున్నారు? మీరు ఒకసారి స్టాండర్డ్సు చూస్తే బాగుంటుంది. మీరు టెంత్ క్లాస్

స్టాండర్డును పరిశీలన చేయండి. నేను కామెంట్ చేయను. అక్కడ నుంచి వచ్చిన పిల్లవాడు మన వద్ద ఎంతవ రకు ఇమడగలుగుతాడు? మన ఆశయాలను ఎంత వరకు పూరించగలుగుతాడు? కనీసం ఆ ఆశయాలను పూరించాలంటే , సాధించాలంటే, మీరు టెంత్ క్లాస్ స్టాండర్డును క్యాచ్‌మెంట్ ఏరియాను ఏ విధంగా స్ట్రెంగ్తెన్ చేసుకుంటారో ఒకసారి ఆలోచన చేయండని కోరుతున్నాను.

మినిస్టరు గారిని అడిగితే నాకేం సంబంధం అని అనవచ్చు. కానీ క్యాచ్‌మెంట్ ఏరియా ఈజ్ మోర్ ఇంపార్టెంట్. అందుకనే నేను నిన్న కూడా మినిస్టరు గారికి చెప్పాను. ఇప్పుడు కూడా చెబుతున్నాను. బోర్డు ఆఫ్ గవర్నర్స్ గవర్నింగ్ కౌన్సిల్ లోపట డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌ను పెట్టాలి. ఇంటర్మీడియట్‌లో అలా పెట్టకుండా, అతని బాధ్యత గుర్తించకుండా ఉంటే, అది మనం అనుకున్న దానిని పూర్తి చేసిన వాళ్లం కాలేం. గవర్నింగ్ కౌన్సిల్‌ది అంతా చదివాను. అందులో స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌ను తప్పకుండా ఒక మెంబర్‌గా పెట్టి, స్కూల్ ఎడ్యుకేషన్‌ను మనం బలోపేతం చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

మూడవ పాయింట్. ఇందులో సంవత్సరానికి 2 వేల మంది విద్యార్థులను తీసుకుంటున్నారు. ఇది పాత ప్రయోగం కాదు. ఇది చాలా ప్రయోగం కాదు. దామోదర రెడ్డి గారి కొడుకు కూడా చదువుకున్నారు. అది నాకు కూడా తెలుసు. దామోదర రెడ్డి గారు చేయబోతున్నది చాలా గొప్ప ప్రయోగం . ఒక్క సెంటర్‌లో 2 వేల మందికి చదువు చెప్పబోతున్నారు. దానిలో కూడ క్లాసులో ఒక్కొక్క సెక్షన్‌లో 30 లేక 40 మందికన్నా ఎక్కువ ఉండకూడదని అనుకుంటున్నారు. అంటే 50 సెక్షన్సు పెడుతున్నారు. 50 సెక్షన్సు ఒక్క ప్రాంతంలో పెట్టి వాటిని నిర్వహించడం ఎంత కష్టమో మీరు ఒకసారి ఆలోచించండి. నేను ఒక స్కూలు టీచరుగా, హెడ్మాస్ట రుగా, ప్రిన్సిపాల్‌గా కూడా పని చేసి ఉన్నాను. ఏ కాలేజీలో కూడా ఇప్పటివరకూ ఇలాంటి ప్రయోగం చేయబ డలేదు. 50 సెక్షన్సును మీ రేట్ ప్రకారం చూస్తే 20 మంది ఒకసెక్షన్‌లో పెట్టాలని మీరు అంటున్నారు. దీని ప్రకారం ఎంత మంది టీచర్సు అవసరం అవుతారు? మీ రీసోర్సెస్ ఏమిటి? టీచింగ్ యొక్క ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏ విధంగా ఉంది? దాని మీద మీరు ఎప్పుడైనా సర్వే చేశారా అని మిమ్మల్ని అడగదలచుకున్నాను. కాబట్టి నాయొక్క సజెషన్ మీరు ఇష్టం ఉంటే తీసుకోండి లేకపోతే లేదు. ఒక దిక్కున రెండు వేల మంది ఉండలేరు. కాబట్టి దానిని స్ప్లిట్ చేయండి.

తెలంగాణా ప్రాంతంలోని బాసరకు బదులుగా, అదే విధంగా 600 – 600 –600 చొప్పున పెడితే మూడు దిక్కులా ఎఫెక్టివ్‌గా, మీనింగ్ ఫుల్‌గా జరిగే అవకాశం ఉంది. మీరు ఖర్చునే దృష్టిలో పెట్టుకుంటున్నారు గాని, పిల్లవాని యొక్క సైకాలజీ, అతని మానసిక పరిస్థితిని, ఇంటలెక్చ్యువల్ బ్యాక్ గ్రౌండును దృష్టిలో పెట్టుకో వడం లేదు. ఆ స్థాయిలోకి పిల్ల వాడిని తీసుకు రావాలంటే, చాలా కరిక్యులం టాస్క్ అని నేను మీకు తెలియజే స్తున్నాను. కాబట్టి మీరు ఎలాంటి టీచర్సును అపాయింట్ చేయబోతున్నారు? నిన్ననే నేను విన్నాను. ఇంటర్మీ డియట్ బోర్డు నుంచి డైరెక్టరు గారు అడిగారు. ఇంట్మీడియట్ బోర్డులోనే కాంట్రాక్టు టీచర్ ఉంటున్నాడు. కాంట్రాక్టు టీచరుకు వృత్తి పట్ల అంకిత భావం వుండదు. అది చాలా ప్రధానం . మీకు టీచింగ్ అంటే ఏదో ఒక మనిషిని అపాయింట్ చేయడం ఆ మనిషితో ఈ పుస్తకంలోంచి, ఆపుస్తకంలోకి చదువు చెప్పించడమే అను కుంటున్నారు. చాలా మంది అభిప్రాయం అది. చదువు చెప్పడం అంటే అది కాదు. పిల్లవాడి యొక్క మైండ్‌లోకి జొరబడి, అతని మానసిక ప్రవృత్తిని దృష్టిలో పెట్టుకుని , బేసిక్స్‌ను అతనిలోకి చొప్పించడం చెప్పడం ఏదైతే ఉందో అది చాలా కష్టమైన పని అని మీకు మనవి చేస్తున్నాను. చదువు చెప్పడానికి అంకిత భావం ఉండాలి. పిల్లవాడిని ప్రేమించాలి. ప్రేమించాలంటే కమిటెడ్ టీచర్సు అవసరం. ఈ విధంగా కమిటెడ్

టీచర్సు దొరికేందుకు మీరు ఏ విధమైన ప్రయత్నం చేయబోతున్నారో, ఒకసారి ఆలోచించండి. కాంట్రాక్టు టీచర్సుతో పని సాధ్యం కాదని నేను మీకు మనవి చేస్తున్నాను.

ఇది వరకే మన స్టాండర్డ్సు పడిపోయి ఉన్నాయి. మీరు ఒకసారి ఇండస్ట్రియలిస్టులను అడగండి. మన ఇండియన్ స్టూడెంట్సు యొక్క పెర్ఫామెన్సు ఏ విధంగా ఉందో చూడండి. మన ఇంజినీరింగు స్టూడెంట్సు యొక్క పెర్ఫార్మెన్సును చూసి చాలా మంది విభ్రాంతి పడుతున్నారు. ప్రొజెక్టరు కింద మేటర్‌ను పెట్టి చదువుతున్నారు. లైబ్రరీ రీడింగు వారిలో చాలా తక్కువగా ఉంది. ఇంజినీరింగులో సెల్ఫ్ రీడింగు చాలా ప్రధానం . 15 సంవత్సరాల పిల్లవాడి మీద మీరు ఈ ప్రయోగం చేయబోతున్నారు. కాబట్టి ఇంతటి భారం తీసుకోవడానికి మనం ఎంతవరకూ సిద్ధంగా ఉన్నామో ఒకసారి మీరు ఆలోచించాలి. ఎన్ని కట్టుదిట్టాలు తీసుకోవాలో ఒకసారి మీరు ఆలోచించండని మరొకసారి మనవి చేస్తున్నాను.

మీరు ఐటి రంగం మీద చాలా ఆశలు పెట్టుకున్నారు. ఐటి రంగం క్రమ క్రమంగా క్రుంగుతున్నది. ఈ సంవత్సరం 10 వేల మందిని రిట్రెంచ్ చేశారు. మీకు అది ఎందుకు కనపడటం లేదు? అదే మన కర్మాగారాలలో తీసివేస్తే స్ట్రైక్ చేస్తారు. కానీ మల్టీ నేషన్సుతో కంపెనీలు పెట్టేప్పుడే ప్రపంచ బ్యాంకు ఒక కండిషన్ పెట్టింది. స్ట్రైక్స్ ఉండకూడదు. యూనియన్సు ఉండకూడదు అని. 10 వేల మందిని ఈ సంవత్సరం తీసి వేస్తున్నారు. ఐటి రంగంలో వచ్చిన పరిస్థితులు మీరు చూస్తూనే ఉన్నారు. మీకు కనపడుతూనే ఉన్నాయి. దీనితో పిల్లలలో చాలా కలవరం ఏర్పడింది. కాని మీరు ఈ నాడు ఈ ఐటి రంగాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ ఇన్స్టిట్యూషన్సు పెడుతున్నారు. సమాజం చాలా తొందరగా మారుతున్నది. క్లాసు నుంచి బయటకు వచ్చే సరికి మనం చెప్పిన చదువు అవుట్‌డేటెడ్‌గా అవుతున్నది. ర్యాడికల్ ఛేంజ్ ఇన్ ది నాలెడ్జ్ ఇన్ ఎడ్యుకేషన్. బైది టైం యు కం అవుట్ ఫ్రం క్లాస్ యువర్ హోల్ లెర్నింగ్ ప్రాసెస్ బికమ్స్ అవుట్ డేటెడ్. దీనిని దృష్టిలో పెట్టుకుని , ఇంత రీసర్చ్ యాటిట్యూడ్ ఉన్న టీచరును మీరు పెట్టవలసి వుంటుంది. ఇంత యాటిట్యూడ్ వున్న ఆఫీసర్సును మీరు అపాయింట్ చేయవలసి ఉంటుంది. దానిని మీరు దీర్ఘంగా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. చిన్నప్పటి నుం చి మీరు ఒకటే ఫోకస్‌తో మీరు విద్యార్థులను తయారు చేస్తామంటున్నారు. ఇది వరకే మీరు ఐబిఎమ్ అని పెట్టారు. దానిని పెట్టినట్లైతే , అక్కడ కేవలం ఐటి రంగాన్ని దృష్టిలో పెట్టుకునే డెవలప్ చేశారు. కాబట్టి, ఆ ఎంప్లాయీ చేయకపోతే నిరర్థకం అవుతున్నాడు.

మన ఇంజినీరింగు కళాశాలల్లో అయితే, మెకానికల్, లేదా వివిధ ఫ్యాకల్టీస్‌తో తయారవుతున్నాడు. ఇక్కడ వచ్చే విద్యార్థి మాత్రం ఒకే ఫ్యాకల్టీతో తయారయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి మారుతున్న పరిస్థితుల దృష్ట్యా మనం కరిక్యులం ఎంత దీర్ఘంగా మార్చవలసి వుంటుందో, ఎంత రీసర్చ్ చేయవలసి ఉంటుందో, దాని మీద మనం ఏమైనా మిషెనరీ తయారు చేసుకున్నామా అన్నది ఆలోచించవలసి ఉందని ప్రార్థిస్తున్నాను. అలాంటి ప్రొవిజన్ నాకు కనబడటం లేదని కూడా మనవి చేస్తున్నాను.

ఇదంతా అయిపోయిన తర్వాత , పిల్లలు బయటకు వస్తారు. అలా వారు బయటకు వచ్చిన తర్వాత ఉపాధి కోసం మనం గ్యారంటీ ఇవ్వాలి. చాలా మంది విద్యార్థులు గ్రామాల నుంచి వచ్చిన వారు ఉంటున్నారు. వారిని మరచి పోవద్దు. ఎన్నో ఆశలతో , ఆస్తులను అమ్ముకుని ఇక్కడకు వస్తున్నారు. ముందు సంపన్నులు అని కాదు. ఆశతో ఆస్తులను అమ్ముకుని ఇక్కడకు వచ్చి చదువు కుంటున్నారు. మనం ఆశ చూపితే ఇక్కడకు వస్తున్నారు. 6 సంవత్సరాల తర్వాత వస్తే మనకేమిటి అని అనుకోవచ్చు. 6 సంవత్సరాల తర్వాత ఆ పిల్లవా

డికి మనం ఉద్యోగం చూపించక పోతే ఈ రోజు డైన్‌మోర్‌లో వచ్చిన పరిస్థితే ఇక్కడా వస్తుంది. ఒక్కసారి మీరు బెంగుళూరు యొక్క వీధుల్లో చూడండి, అనంతపురం నుండి వచ్చిన మనుషులు వీధుల్లో తిరుగుతూ ఉంటారు. కావాలంటే విద్యానగర్‌లో ఒకసారి చూడండి. ఆడపిల్లలు కాల్ సెంటర్సు గురించి , ఎలా పరిగెత్తు తున్నారో ఒకసారి చూడండి. అదే స్థితి మనకు వచ్చే పరిస్థితి వున్నదని మనవి చేస్తున్నాను. కాబట్టి ఈ రోజు ఉపాధి కల్పన చాలా తీవ్రంగా మారుతున్నదని తెలియజేస్తున్నాను. దీని యొక్క ట్రెండ్సును మీరు సర్వే చేసు కోండి. సర్వే చేసి సర్వేకు అనుకూలంగా మీరు మార్చుకునేందుకు ప్రయత్నం చేయకపోతే మాత్రం మన పిల్లలకు ఉద్యోగాలు దొరకడం కష్టమవుతుందని మనవి జేయదలచాను.

అటు చదువు దగ్గరా రీసర్చ్ కావాలి, ఉపాధి దగ్గరా రీసర్చ్ కావాలి . అంతే కాకుండా నడిపించే స్కూల్సు పల్లెటూళ్లలో నడిపిస్తున్నారు. మీరు నడిపిస్తున్నందుకు నేను అభినందిస్తాను. ఎందుకంటే, ప్రపంచంలో స్టాన్ ఫోర్డు ఒక పల్లెటూర్లో పెట్టారు. ఖరగ్ పూర్ ఒక పల్లెటూర్లో పెట్టారు. దానికి కారణం ఏమి టంటే , ఎప్పుడైనా పల్లెటూళ్లను డెవెలప్ చేయాలంటే అక్కడ ఒక స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ తీసుకు రావాలి.

అదే విధంగా ఈ ప్రాంతంలో చాలా ఖనిజాలున్నాయి. ఫార్మసీకి ఎంతో అడవి సంపద ఉన్నది. కానీ మనం ఉపయోగించుకోలేకపోయాం. కేవలం మనం పట్టణాలను చూస్తున్నాం. ఇదివరకే హైదరాబాద్ చుట్టూ మీరు 9 యూనివర్శిటీలు పెట్టారు. మంచి నీళ్లకు కూడా అక్కడ కష్టం అవుతున్నది. అలాంటి పరిస్థితులలో మీరు పట్టణాలను వదలి పెట్టి పల్లెటూళ్లలో పెట్టడం, పెట్టినందుకు అభినందనలే గాని, పల్లెటూళ్ల యొక్క లాబీ ఎంత వుంటుందో ఆలోచించండి. మనకేమిటంటే పట్టణాలలో ఏ సంఘటన జరిగినా దానిని పత్రికలలో చూసే అలవాటు మనకు ఉంది.

మ. 12.50

పట్టణాలలో ఉండే విద్యార్థి చిన్న గడబిడ చేసినా మనం దానిని గురించి ఆలోచన చేస్తాం. పల్లెటూళ్లలో స్టాఫ్ లేకపోయినా, పల్లెటూరి విద్యార్థులకు చదువు జరుగకపోయినా గాని, ఆ మొర మీ దగ్గరకు వచ్చేంత వరకు ఎంతాకాలం పడుతుందోననే అనుమానం కల్గుతుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఇప్పుడు పల్లెటూళ్ల గతి ఎట్లా ఉన్నదో ఒకసారి ఆలోచన చేయండి. పల్లెటూర్లలో స్టాఫ్ లేకుండా, ఎన్ని సార్లు మొత్తుకున్నాగాని అడిగే నాథుడు లేకుండా పోయాడు. కాబట్టి మీరు పెడుతున్నటువంటి ఈ కాలేజీలకు ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నాను. కాని మీ చిత్తశుద్ధిని ఆచరణలో చూపిస్తారని ఆశిస్తూ, నేను నాతో అయ్యే సహాయాన్ని నేను చేస్తానని మరొకసారి వాగ్దానం చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పాలడగు వెంకటరావు: అధ్యక్షా, ఈ బిల్లు ఏదైతే తీసుకువచ్చారో, విద్యా విధానంలో ముఖ్యంగా ఆంధ్ర దేశంలో ఇదొక ప్రోగ్రెసివ్ బిల్లు అని మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లోకి తీసుకువెళుతుంది ఈ విద్యా విధానమని నేను నమ్ముతున్నాను. చాలా పెద్ద అనుమానాలు పెద్దలు, తల పండిన విద్యా నాయకుడు, ఆయన చెప్పడం జరిగింది. ముందు ఒక సమస్య చెప్పాడు, భూములు ఎక్కడ వున్నాయని. నూజివీడుకు సంబంధించి గాని, ఇడుపులపాయకు సంబంధించిగాని భూమి సమస్య ఏమి లేదు. 147 ఎకరాలు నూజివీడు మెయిన్ సెంటర్‌లోనే ఇవ్వడం జరిగింది. బాసర సంగతి నాకైతే తెలియదు కానీయండి, ఒక విషయం మాత్రం ఇక్కడ మాట్లాడాల్సిన అవసరం వుంది. మార్కెట్ ఎడ్యుకేషన్ గురించి పెద్దలు మాట్లాడారు. మనం దాన్ని దృష్టిలో పెట్టుకున్నాం . హ్యూమానిటిస్‌ను దృష్టిలో పెట్టుకున్నాం . సమాజాన్ని దృష్టిలో పెట్టుకునే మనం ఎడ్యుకేషన్ ను

రన్ చేస్తున్నాం ఇండియాలో. దాన్ని గతానికి పోయి ఒకసారి చూసినట్లయితే నెహ్రూ గారి కాలంలో అసలు ఏ రకమైనటువంటి బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేనటువంటి ఇండియాలో ఎక్కడ కూడా మీకు ఆయిల్ లేదని చెప్పినటువంటి ఒక అమెరికాలో వుంటే, ఇండియాలో కె.డి. మాధవయ్య గారు ఓన్‌జిసి తీసుకుని పెట్టినారు. చిన్న పిల్లలను పిలిస్తే బియస్‌సి చదువుకున్న వాళ్లను నేను గ్రామములో చూశాను. ఒక వైరు పట్టుకుని నడుపుతూ ఇక్కడుంది, ఇక్కడుంది ఆయిల్ అనుకుంటూ చివరికి ఈ రోజు వరకు మనం 1/3rd of Oil కొరకు ఇవాళ ఇండియాలో strike చేసే వాళ్లం కాదు. అట్లాగే ఐసిఆర్. చాలా మంది ఐ.సి.ఆర్. గురించి ఈ రోజు వరకు పెద్దగా ఇక్కడ ఈరోజున తెలియదు. అగ్రికల్చర్ సైన్స్‌లో సుమారు ముప్పై వేల మంది సైన్‌టిస్టుల్లో ఇవాళ గ్రామంలో లేకపోతే పట్టణాలలో యూనివర్శిటీల్లో పనిచేస్తున్నారు. ఇవాళ వచ్చినటువంటి హై హీల్డ్స్ మొత్తం కూడా ఆ డిపార్టుమెంటు వల్ల, దాని వల్ల రావడం జరిగింది. అంటే పెట్టిన రోజున మనకు ఏమి బేసిక్స్ లేవు. కానీ ఈరోజున కూడా పెద్దలు మార్కెట్ ఎడ్యుకేషన్ గురించి చెప్పినప్పుడు నేను మనవి చేసుకున్నాను. చాలా పెద్ద ఫీల్డ్ వుంది. ఈ ఫీల్డ్ ఒక ఐ.టి. రంగానికే కాదు. నేను ఇందాక చెప్పిన దాంట్లోనే హ్యూమానిటీస్ గురించి చెప్పాను. సైన్స్‌స్ గురించి చెప్పాను. ఇంకా అనేక సబ్జక్టులు ఉన్నాయని చెప్పాను. ఈ అనేక సబ్జక్టుల విషయం మనన చేశాను. నేను ఏమి అడుగుతున్నానంటే నవోదయ స్కూల్స్ పెట్టారు. పి.వి. నరసింహారావు గారు ప్రధాన మంత్రిగా వున్నప్పుడు రాజీవ్ గాంధీ గారి అడ్వయిస్ తీసుకుని ఇవాళ ఒక బెంగాల్ అండ్ మద్రాస్ తప్ప అన్ని జిల్లాల్లో నవోదయ స్కూల్స్ ఉన్నాయి. ఆరోజున రూపాయి లేదు. మాలాంటి వాళ్లం ఎవరి నన్న తీసుకుని వచ్చి, దానం తీసుకుని వచ్చి భూములు ఇవ్వటం జరిగింది. ఇక్కడ మంత్రి గారికి నేను మనవి చేసేదేమిటంటే ఇక్కడ వున్నటువంటి డిపార్టుమెంటు వాళ్లకు కూడా. మీరు తీసుకున్నటువంటి సబ్జక్టులు ఏవి వున్నాయో అవి మాండేటరిగా ఫలానా అని మీరు అనుకోవల్సినటువంటి అవసరం లేదు. మీ మనస్సు ఓపెన్‌గా వుండాలి. వరల్డ్ యాంగిల్‌లో ఏ సబ్జక్టులు ముందుకు వెళ్లుతున్నాయో తెలుసుకోవాల్సిన అవసరం వుంది. అవి ఇన్ టేక్ చేసుకోవాల్సిన అవసరం వుంటుంది. ఆ సబ్జక్టులను ముఖ్యంగా నేను మనవి చేస్తున్నాను. మనకు డిఫెన్స్‌లో చాలా అవసరం వుంది. ఇవాళ ఉపగ్రహాలకు సంబంధించినటువంటి సైన్స్‌లో మనం ముందుకు వెళ్లాల్సినటువంటి అవసరం వుంది. అలాగే marine లో మనం ముందుకు వెళ్లాల్సిన అవసరం వుంది. అట్లాగే అనేక సబ్జక్టులల్లో మనం ముందుకు వెళ్లాల్సినటువంటి అవసరం వుంది. ఒక్క బయో టెక్ లేకపోతే వేరొకటి కాదు. ఇవాళ మనం అనేక దేశాల మీద ఆధారపడాల్సినటువంటి పరిస్థితి వుంది. ఇవాళ పైలెట్స్ కూడా లేనటువంటి పరిస్థితి వుంది. ఇందులో మీరు 2+4 కాబట్టి ఈ టూ ని బేసిక్‌గా మీరు తీసుకున్నట్లయితే మిగిలిన ఫోర్‌లో మీరు full pledged personalityని మీరు బయటికి ఇవ్వడానికి ఆస్కారం వుంది. ఒక పర్సనాలిటీ అంటే ఖచ్చితంగా అతను full pledged గా వుండి ఈ సమాజానికి రేపు ప్రొద్దున ప్రొడక్షన్ లోని వెళతాడు అనేటటువంటి మాటగా వుంటే ఖచ్చితంగా ఈ దేశానికి ఉపయోగం జరిగే అవకాశం వుంది. పెద్దలు ఆయనకున్నటువంటి అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని గతాన్ని దృష్టిలో పెట్టుకుని పెద్దలు మాట్లాడడం జరిగింది. నేను చాలా అభినందిస్తున్నాను వారిని. కానీ ఒకటి మాత్రం మనన చేసుకోవాలి. ఇండియాకు ఇండిపెన్‌డెన్స్ రాగానే రెడీ గా లేదు దేనికి. జమిందార్లు, మహారాజులు ఏలినటువంటి సొసైటికి, భూస్వామ్య వ్యవస్థ నిండుగా వుండి అసలు ఎడ్యుకేషన్ లేనటువంటి ఇండియా, ఈ ఇండియాలో నుంచి ఎవరో ఒక పెద్ద ప్రపంచంలో ఒక పెద్ద మొనగాడులా ఫైటింగ్‌కు వెళ్లాలనుకున్నప్పుడు, ఇవాళ technology is only the source అంతకు ముందు ఒకప్పుడు వున్న నలంద, నాగార్జున యూనివర్శిటీలు బుద్ధుడి కాలం నాటివి. అవన్ని కూడా smash అయిపోయాయి. ఇవన్ని కూడా ఒకప్పుడు ఉన్నాయి. కానీ నాశనమైపోయినాయి. ఒక medial period ఏదైతే వుందో, ఆ పిరియడ్ మనకు ఒక శాపంగా, ప్రపంచానికే శాపంగా, పీడగా ఉండేది. శాపంతో వుండే ఆ సమాజం medial period మొత్తం అంతా కూడా అది శాపగ్రస్తుల పిరియడ్ అది. కానీ

ఇక్కడ మనవి చేసేదేమంటే opennessగా ఉండి విజ్ఞానాన్ని మనం ఇంట్లోకి తీసుకోవడానికి, మీకు కేంబ్రిడ్జి వుంది. ఎగ్జాంపుల్‌గా తీసుకొండి. ఎవరైతే డార్విన్ వున్నారో, మతాన్ని ఛాలేంజ్ చేశాడో, Man is not created. Man is evolved అనేటటువంటి సీన్ ఏదైతే వుందో దాన్ని కేంబ్రిడ్జి యూనివర్శిటీలలో ఆ డార్విన్ బొమ్మను నేను చూసినప్పుడు నాకు చాలా ఆశ్చర్యమేసింది. అట్లాగే అనేక సిద్ధాంతాలు మనన చేసుకోవాలి. అట్లాగే మీరు కూడా ఖంగారుపడాల్సిందేమి లేదు. ఈ సమాజం గురించి, మనకు వచ్చినటువంటి చెడును మనం ఎక్కడికక్కడ వదులుకుంటూ మనం క్రొత్త సమాజానికి వెళుతున్నాం కాబట్టి మనం క్రొత్త ఆలోచనలతో వెళ్లుతున్నాం కాబట్టి మనం పడే కష్టాలు ప్రపంచంలో మరెవరూ పడడం లేదు. ఇవాళ వాళ్లకు కష్టం పడే అవకాశం కూడా ఆస్కారం ఇవ్వడం లేదు.కాబట్టి ఇక్కడ కష్టపడితీరాలి. మన విద్యార్థులు కష్టపడితీరాలి. చిన్న అవకాశం నుంచి పెద్ద అవకాశం చేసుకోవాల్సిన అవసరం వుంది. ఈ ప్రపంచంలో మనం సవాళ్లు చేయాలనుకున్నప్పుడు ఇవాళ టెక్నాలజీ తప్ప మరొకటి లేదు అని మనవి చేస్తూ, ఈ బిల్లు ద్వారా, ఈ వచ్చినటువంటి 2000 సంఖ్య ఏదైతే వుందో అది పెద్ద సంఖ్య కాదు. ఒక సర్కారు జిల్లా నుంచి మనం తీసుకుంటే, రాయలసీమ నుంచి అక్కడ తీసుకుంటే 2000 మంది అనేక వందల గ్రామాల స్కూళ్ల నుంచి వచ్చే మెటీరియల్ మనకు దొరుకుతుంది. మనం ఇబ్బందిపడాల్సిన అవసరం మనకు లేదు. గ్రామాలల్లో ఒక కుర్రాడు నాకు కలిశాడు. వాళ్ల తండ్రి అతనికి ఏ రకంగానూ సపోర్టు చేయడు. 556 మార్కులు వచ్చినాయి, నాకు యస్‌యస్‌సి.లో అని చెప్పాడు. అంటే నేను ఆశ్చర్యపోయాను. కాబట్టి ఇక్కడ గ్రామాల నుంచి వచ్చిన మెటీరియల్ చాలా చిన్న మెటీరియల్ కాదు. అక్కడ కూడా తల్లిదండ్రులను పోషించేవారున్నారు. పిల్లలను పోషించే వారు కూడా వున్నారు. కాబట్టి ఇది ఇక్కడ చేస్తున్నటువంటి ప్రయోగం వుందే అది ఖచ్చితంగా సక్సెస్ కావాలని కోరుతున్నాను. అందరి educationalists యొక్క సహకారం కావాల్సినటువంటి అవసరం వుంది. ఇది ఉన్నత దేశంగా తీర్చిదిద్దుకోవడానికి ఇది మనకు నాంది పూనుకుంటుందని ఆశిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

మ.1.00

శ్రీమతి సిహెచ్. గంగాభవాని : అధ్యక్షా, ఈ రోజు ఇలాంటి కాన్సెప్ట్ దేశంలో ఎక్కడా లేదు. గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి యూనివర్సిటీలు స్థాపించాలి. దీనిలో ఉన్న కోర్సులు కూడా చాలా చక్కనివి. ఇన్ఫర్మేషను టెక్నాలజీ, నానో టెక్నాలజీ, సోలార్ ఎనర్జీ టెక్నాలజీ, బయో టెక్నాలజీ అండ్ అదర్ ఎమెర్జింగ్ టెక్నాలజీస్. ఈ కాన్సెప్ట్ చాలా మంచిది. అది కూడా గ్రామీణ ప్రాంతాలలో, ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమలోఇడుపులపాయలో, తెలంగాణాలో బాసర, కోస్తాలో నూజివీడులోను పెట్టి, ఇడుపులపాయ నుంచి మానిటర్ చేసుకుంటూ ఇది చేశారు. ఒక్కొక్క యూనివర్సిటీలో 2 వేల మంది స్టూడెంట్సుతో, సంవత్సరానికి 6 వేల మంది స్టూడెంట్సు వస్తారు. దేశంలో ఐఐటిలో కేవలం 1800 మంది వస్తారు. ఇందాకా చుక్కా రామయ్య గారు చాలా చక్కని ఉపన్యాసం ఇచ్చారు. చక్కని పాయింట్సు చెప్పారు తీసుకోవలసిన అవసరం ఉందని, వారికి ధన్యవాదాలు చెబుతూ, అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో 6 వేల మంది వస్తున్నారు. 10+2 కోర్సు 6 సంవత్సరాలది.

నానో టెక్నాలజీ గురించి నేను కాస్త వివరంగా చెప్పగలుగుతాను అధ్యక్షా. ఎందుకంటే ఫ్యూచర్ అంతా నానోలో ఉంది. ఈ రోజు ప్రతీదీ నానోలో వాడవచ్చు. వైద్యపరంగా కూడా. రాజ్యలక్ష్మి గారు సభలో ఉన్నారో లేదో. నానో రోబోను కేన్సర్ పేషెంటు శరీరంలోకి పంపిస్తే, అది వెళ్లి ఆ పర్టిక్యులర్ సెల్‌ను డిస్ట్రాయ్ చేస్తుంది. పక్కన దేనికీ డిస్టర్బు కాకుండా కన్‌సెర్న్‌డ్ సెల్‌ని డిస్ట్రాయ్ చేసే శక్తి నానో రోబోకి ఉంది సార్. ఇది లేటెస్టు టెక్నాలజీ. ఇండియాలోనే కాదు, అమెరికాలో కూడా అంతకు ముందు లేదు. చైనా, కొరియా, తైవాన్లో కొంచెం డెవ

లప్ అయ్యారు. ఇండియాలో ఐఐటి బాంబే, మద్రాస్ ఇండియన్ సైన్స్ ఇనిస్టిట్యూట్‌లో నానో చెబుతున్నారు. 10 వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ ఆపై 4 సంవత్సరాలు నానో ఇంట్రడ్యూస్ చేయడం చాలా చక్కని అవ కాశం. అంటే ఆంధ్రప్రదేశ్ ఫ్యూచర్‌లో నానో టెక్నాలజీ తయారు చేయడంలో మ్యాన్యుఫెక్చరింగ్ సెంటర్ కావ డంలో ఎటువంటి సందేహం లేదు. That too, ఒక గ్రామీణ వ్యవస్థలో విద్యార్థులకి, నేను తెలుసుకున్నది, ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు రిజర్వేషన్ కల్పిస్తూ, 33% విమెన్‌కు పెట్టినందుకు నేను ప్రత్యేకంగా సంబంధిత మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. పైగా వీరికి ఫీజులు రూ.6 వేలు, 10 వేలు, 60 వేలు, భోజనానికి రూ.30 వేలు. ఇది కూడా వారు పెట్టనక్కర్లేదు. బ్యాంకు గ్యారంటీ ఉంటుంది. బ్యాంకు లోన్సుతో వారు ఎడ్యుకేషను పూర్తి చేయవచ్చు. దీనికి 100% campus selection ఉంటుంది. కాబట్టి దీనికి విప్లవాత్మకమైన మార్పు ఉంటుంది.

ఈ రోజు బిల్‌గేట్సు ప్రపంచాన్ని శాసించడానికి కారణం 20 సంవత్సరాల క్రితం కంప్యూటర్ నాలెడ్జి సంపాదించడం వల్ల ఆయన సక్సెస్ అయ్యాడు. ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థులు నానోలో తయారైతే రేపు మనం ప్రపంచాన్ని శాసిస్తాము. భారత్ శాసిస్తుంది. అందులో ఆంధ్రప్రదేశ్ శాసిస్తుంది. అందుకు మన ముఖ్య మంత్రి గారు అవకాశం కల్పించారు.

అధ్యక్షా, ఈ నానో గురించి మరో రెండు నిమిషాలు నాకు అవకాశం ఇవ్వాలి. సోలార్ ఎనర్జీ కూడా చాలా అవసరం. పెట్రోల్ ప్రోడక్ట్సు కూడా కొద్ది రోజులైతే అయిపోతాయి. దైవదత్తంగా సూర్యభగవాను ఢిచ్చిన సోలార్ ఎనర్జీ ద్వారా మోటారు వెహికిల్సు వంటివి మనం యూజ్ చేసుకోవచ్చు. విండ్‌ను, హైడ్రో ఎనర్జీల స్కిల్సును మనం ఉపయోగించుకోవచ్చు. చుక్కా రామయ్య గారు చెప్పినట్లు ఏమైనా పునాదులు గట్టిగా లేక పోతే మనం సాధించలేము. పునాదులు ఉండాలి. 10వ క్లాసు నుంచి బిపిసి, సైన్సు, ఫిజిక్సు, బయాలజీ, కెమిస్ట్రీ అన్నీ బాగా చదవాలి. ఇంటర్మీడియట్‌లో ఫిజిక్సు, కెమిస్ట్రీ, బయాలజీలలో నిష్ణాతులుగా ఉంటేనే, ఇది అఛీవ్ చేయగలుగుతారు. లేకపోతే చాలా కష్టం.

గర్వంగా భారతదేశం నుంచి ఇంటర్నేషనల్ కాన్ఫరెన్సు అటెండు చేసిన ఒక ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఉన్నాడు అధ్యక్షా. హాంకాంగ్, చైనాలలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్సు అటెండ్ అయి, ప్రపంచ మేధావులలో 22 years of boy, fortunately he is my son, Sir.

( సభలో హర్షధ్వానాలు.)

ఇది చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను సార్. అందువల్లనే నాలుగు మాట లు చెప్పగలిగాను. ఇది చూసి మా అబ్బాయి, Hats off to your CM, mummy, నానో చదువుకోవాలంటే, BITS, పిలానీ స్టూడెంటుగా అక్కడ కూడా లేదమ్మా. నేను డౌన్‌లోడ్ చేసుకుని చదువుకున్నాను. IIIT, Bombay, Bangalore ల నుంచి నానో కోర్సు తెచ్చుకుని చదువుకున్నాను అని చెప్పేడు. స్విట్జర్‌లాండులో 6 నెలలు ఎయిడ్ ఇచ్చి, మా వాడిని పిలిపించుకున్నారు అధ్యక్షా. ఇండియాలో నానో చదువుకోవాలంటే అవకాశం లేని పరి స్థితులలో ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో అవకాశం కల్పించి, చక్కని అవకాశం కల్పిస్తున్న ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు చెబుతూ, ఒక డాక్టరు కొడుకు ఇంజనీరు, ఇంజనీరు కొడుకు ఇంజనీరు కావడం గొప్ప కాదు. గ్రామీణ ప్రాంతాలలో, నేనీ మధ్యనే చదివేను, అనంతపురం స్టూడెంట్సు 'గేట్' పరీక్షలో టాప్ వచ్చారు. ఇది ఎంతో అరుదైన విషయం. గ్రామ ప్రాంతాలలో అయినా తెలివి ఒకరి సొత్తు కాదు. ఆఫ్రికా నుంచి తెచ్చిన వజ్రం అయినా దానికి పాలిష్ చేస్తేనే దాని విలువ తెలుస్తుంది. అలాంటి వజ్రాలు గ్రామ ప్రాంతాలలో ఉన్నాయి.

తెలంగాణా గాని, రాయలసీమ గాని, కోస్తా గాని అటువంటి వజ్రాలను సాన పెట్టే స్కీము పెట్టిన మా సోదరులకి, ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ కె. ఎస్. లక్ష్మణ రావు : అధ్యక్షా, ముందుగా మూడు ప్రాంతాలలో IIIT లను పెట్టే ఈ బిల్లును హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను. ముఖ్యంగా నేను ప్రాతినిధ్యం వహిస్తున్న కృష్ణా జిల్లాలో నూజివీడు ప్రాంతంలో IIIT పెట్టడానికి ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాలడుగు వెంకట్రావు గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. అక్కడున్న 130 ఎకరాల ల్యాండు ఎక్వయిర్ చేయడానికి వారే ప్రధాన కారకులు. దానికొక పెద్ద లీగల్ బ్యాటిల్ చేశారు వారు.

విధి విధానాలకు సంబంధించి రెండు విషయాలు చెబుతాను. మొదటిది, 10వ తరగతి విద్యార్థులు మండలానికి 5 గురు చొప్పున సెలక్టు చేయాలన్నది విధి విధానం. ఒక్క మండలం నుంచి 5 గురు గ్రామీణ 10 వ తరగతి పాసైన విద్యార్థులను 10 వ తరగతి మార్కుల ఆధారంగా ఎంపిక చేయాలనేది దీనిలో ప్రధాన అంశం. గౌరవ మంత్రి గారికి మీ ద్వారా తెలియజేసేది ఏమిటంటే, అప్పుడే దీనికి దొంగ సర్టిఫికెట్లు పుట్టించే ప్రయత్నం జరుగుతోంది. ఇద్దరు ముగ్గురు పేరెంట్సు ఫోను చేసి, మా అబ్బాయి ఫలానా కార్పొరేట్ స్కూలులో చదువుతున్నాడు, కాని పుట్టింది మాత్రం పల్లెటూళ్లో. మా అబ్బాయి అర్హుడేనా అని అడుగుతున్నారు. అందుకని ఎంపిక విషయంలో స్ట్రిక్టుగా ఆ మండలంలో చదివిన పిల్లలే ఆ 5 గురు ఉండాలని స్ట్రిక్టుగా ఉండాలని కోరుతున్నాను.

రెండవది, ఫీజుకి సంబంధించి, మొదటి రెండు సంవత్సరాలు ఇంటర్మీడియెట్ సిలబస్ చదివేటప్పుడు రూ.6 వేలు పెట్టారు. తర్వాత, 4 ఏళ్లు ఇంజనీరింగు కోర్సు చదివేటప్పుడు రూ.10 వేలు ఫీజు పెట్టారు అధ్యక్షా. దీనిలో ఎస్సి, ఎస్టి విద్యార్థులకు ఆదాయం తక్కువ ఉన్నవారికి గవర్నమెంటే పే చేస్తుంది. సంతోషం. కాని, ఓసి విద్యార్థులకు బ్యాంకుల ద్వారా రూ.6 వేలు, 10 వేలు ఇప్పించేలా కోరుతున్నాను.

మూడవది, రామయ్య గారు చెప్పినట్లు, ఐటి సబ్జెక్ట్సు గాని, నానో గాని, ఇంకోటి గాని కావచ్చు. బేసిక్‌గా మనం మానవమాత్రులం. నాకు తెలిసినంత వరకూ, 6 సంవత్సరాలు ప్రతి రోజు 2 గంటల పాటు సాఫ్ట్ స్కిల్సు, కమ్యూనికేషన్ స్కిల్సు క్లాసులు నిర్వహిస్తారు. వీటితో బాటు సోషల్ సైన్సెస్. ఓపెన్ యూనివర్సిటీలో ఫస్ట్ ఇయర్ ఏ స్టూడెంటు అయినా సరే సోషల్ సైన్సెస్ ఒక సబ్జెక్టు చదవాలి. దాని వల్ల సామాజిక విలువలు రావాలి. ఐటి , నానో టెక్నాలజీతో బాటు కమ్యూనికేషన్ స్కిల్సు, సాఫ్ట్ స్కిల్సు నేర్పడంతో బాటు, సోషల్ సైన్సెస్ కంపల్సరీగా ఒక సబ్జెక్టు చదివే విధంగా సిలబస్సు కరిక్యులమ్‌లో చేయాలని కోరుకుంటూ, గతంలో మనం ఉద్యోగంలోకి రావాలంటే, 10 వ తరగతి, ఇంటర్మీడియెట్ చదివి, ఎంసెట్ పాసయి IIT లు చదవాల్సి వచ్చేది. ఈవేళ 10వ తరగతితో ఇటువంటి అవకాశాలు కల్పిస్తున్నందుకు గ్రామీణ విద్యార్థుల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి మరొకసారి అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ. 1.10

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఈ బిల్లుని మేము సమర్థిస్తున్నాము. దీన్ని ఏర్పాటు చేయడం మంచిదే. ఇది రూ. 2946 కోట్ల మూల ధనముతో కూడుకున్న చాలా పెద్ద ప్రాజెక్టు. దీన్ని రాష్ట్ర ప్రభుత్వమే మొత్తం భరిస్తుందని చెప్పారు. పేజీ నెం.70లో పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంలో అని చెప్పారు. కానీ భవిష్యత్తులో

కంప్లీట్‌గా ప్రైవేటు వైపు వెళుతుందా? గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం తీసుకొన్న ఈ చర్య మంచిదే. ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. ప్రభుత్వ ప్రైవేటు, భాగస్వామ్యం అన్నారు. ప్రభుత్వమే దీని బాధ్యత వహించాలి. అప్పుడే గ్రామీణ పేదలకు ఉపయోగపడే అవకాశం ఉంది. దీన్ని ప్రైవేటు పరం చేయకుండా ఉండాలని కోరుతున్నాను. ఛాన్సిలర్, వైస్ ఛాన్సిలర్‌కి విస్తృతమైన అధికారాలు ఉన్నాయి. నిన్న రాజీవ్ టెక్నాలజీ మిషన్‌కి సంబంధించిన చర్చ జరిగింది. 1978 లో జరిగిన చట్టానికి ఇప్పుడు మనం సవరణ చేసుకొన్నాము. ఇది ముఖ్యమైన ప్రాజెక్టు. కాబట్టి, మనం తీసుకొనే నిబంధనల విషయంలో ఆచితూచి తీసుకోకపోతే నష్టం జరిగే అవకాశం ఉంది . యాజమాన్యానికి సంబంధించిన విస్తృతమైన అధికాలకు సంబంధించి ఎక్కువగా వ్రాశారు. కానీ అందులో చదువుతున్న విద్యార్థి, విద్యార్థినుల హక్కుల విషయం, వారి భవిష్యత్తు విషయం ఇందులో పొందుపరచలేదు. పేజీ నెం. 54 లో చిక్కులను తొలగించడానికి అధికారం అనే విషయం చెప్పారు. రెండు సంవత్సరాల్లోపు ఏమైనా చిక్కులు ఉంటే తొలగిస్తామని చెప్పారు. ఇది కీలకమైన బిల్లు సభ ముందు పెట్టే ముందు విస్తృతమైన చర్చ జరగాలి. పెద్దలు రామయ్య గారు అనేకమైన సూచనలు చేశారు. ఇంకా మంచి అవగాహన కలిగిన ఎక్స్‌పర్ట్స్‌తో కావాల్సిన సలహాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. భవి ష్యత్తులో 30, 35 సంవత్సరాల తరువాత, ప్రజలు ఇబ్బంది పడ్డ తరువాత, జ్ఞానోదయం కల్గితే లాభం లేదు. ఈ రిజర్వేషన్‌కి సంబంధించిన విషయాన్ని ఇందులో పొందుపరిచిందుతా అనుమానాస్పందంగా ఉంది. ఇందులో ఏమి చెప్పారంటే, ప్రవేశ ప్రక్రియ, గ్రామీణ మండలంలో ఇదివరకే ఒక యూనిట్‌గా, ఇదివరకే ఉన్నట్టి, రిజర్వేషన్ ప్రమాణాన్ని పాటిస్తూ, స్థానిక ప్రాతిపదికపై ఆధారపడి ఉండును. మనకు రిజర్వేషన్ సిస్టం ఉంది. మళ్లీ ఈ తోకల్నీ ఎందుకు. స్థానిక అవసరాలను బట్టి ఆలోచిస్తామని ఎందుకు చెప్పాలి? రిజర్వేషన్ సిస్టమ్‌ని ఖచ్చితంగా అమలు చేస్తామని ఎందుకు పెట్టలేదు. అంటే భవిష్యత్తులో ఇది ప్రైవేటుపరమయ్యే విషయం ఖాయం. రిజర్వేషన్‌కి ఎసరు పెట్టేది కూడా ఖాయం. ఇటువంటి కీలకమైన అంశాలు దీంట్లో ఉన్నాయి. ఈ విషయాలపై ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఇంతకు ముందు పెద్దలు మాట్లాడుతూ, అప్పుడే దొంగ సర్టిఫికెట్స్ విషయం ప్రారంభమైనట్లు చెప్పారు. ఇటువంటి అవ కాశాలన్నిటిని కూడా పై స్థాయి కుటుంబాలు ఉపయోగించుకొంటాయి. అక్కడ ఇంకా మొదలే కాలేదు, అప్పుడే దొంగ సర్టిఫికెట్స్ మాత్రం ప్రారంభమయ్యాయి. మన దేశం, మన దగ్గర ఉన్నటువంటి వ్యవస్థ ముదనష్టపు వ్యవస్థ. వీటి విషయంలో మీరు తీసుకొటున్న జాగ్రత్తలు ఏమిటి? ఈ దొంగ సర్టిఫికెట్స్ లేకుండా, ఇంత మంచి అవకాశం పేద ప్రజలకు, గ్రామీణ ప్రజలకు ఉపయోగపడే విధంగా కాకుండా, ఏదో కొంత మంది పెద్దలు, దీనిని దుర్వినియోగం చేసి అనుభవించే, అవకాశాలకు అడ్డుకట్ట వేయడానికి కావాల్సిన చర్యలు ఈ బిల్లులో ఏమైనా ఉన్నాయా? లేకపోతే ఇప్పటికైనా అటువంటి చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం వైపు నుండి ఎటు వంటి చర్యలు తీసుకొంటారో తెలియజేయాలి. ప్రభుత్వం ఇంత పెద్ద కార్యక్రమం చేసినా, వెనుకబడిన తెలంగాణా ప్రాంతంలోని బాసరలో ఈ సమన్వయ కేంద్రాన్ని పెడితే బాగుండేది. ఇంత పెద్ద ఉద్యమం జరిగినా కూడా..... బాసరలో ఐ.ఐ.టి. కేంద్రం ఒకటి వచ్చి వుంటే బాగుంది. కానీ ఇడుపులపాయలో పెట్టిన కేంద్రాన్నే బాసరలో పెట్టి ఉంటే, ఈ వెనుకబడిన ప్రాంతం మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఏర్పడేది. రాజకీయప రమైన కారణమో, లేక ముఖ్యమంత్రి గారి ఎస్టేట్, సొంత జిల్లా అన్న దాన్ని బేస్ చేసుకొని దానికి ప్రాధాన్యత ఇచ్చారనే విషయంపై చర్చ జరుగుతున్న మాట వాస్తవం. బాసరలో ఉండి ఉంటే, చేసిన ఉద్యమాలకు, వెను కబడిన తెలంగాణా ప్రాంత ప్రజల కోరికకి చాలా ఉపయోగకరంగా ఉండేది. పెద్దలు రామయ్య గారు అక్కడ స్థలం ఉందని కూడా చెప్పారు. ప్రభుత్వానికి కావాల్సిన బిల్డింగ్స్, అకామడేషన్ వంటి వాటి కోసం సకల సౌకర్యాల కోసం బాసర అనువుగా ఉందని చెప్పారు. కాని దురదృష్టం, ప్రభుత్వం మాత్రం ఈ విధమైన ఆలోచన చేసింది.

ఈ బిల్ ఉపయోగకరమైంది. మేము రెయిజ్ చేసిన డౌట్స్‌ని క్లారిఫై చేయాల్సిన అవసరం ఉంది. ఈ కేంద్రాలు భవిష్యత్తులో నిజమైన గ్రామీణ పేదలు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి : అధ్యక్షా, Rajeev Gandhi University of Knowledge Billకి అందరూ ఆమోదం తెలిపారు. అందరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కౌన్సిల్ లో మేధావులు చర్చలో పాల్గొనడమే కాకుండా మంచి సూచనలు చేశారు. ఈ బిల్లు ముఖ్య ఉద్దేశ్యం గ్రామీణ ప్రాంతాల్లో ఉండి చదువు కొన్న విద్యార్థులకు పట్టణాల్లో చదువుకొన్న విద్యార్థులతో పోల్చి చూస్తే విద్యా ప్రమాణాలు చాలా తక్కువగా ఉంటాయి. ఈ రోజు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇతర టెక్నాలజీలు, ప్రపంచంలో చూస్తే, భారతదేశంలో అంతర్జా తీయ ప్రమాణాలతో సరి సమానముగా ఎదిగే అవకాశం ఉందంటే, నెహ్రూ గురించి చెప్పుకోవాలి. పెద్దలు పాలడుగు వెంకటరావు గారు చెప్పినట్లు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గార్కి ఎంత ముందు చూపు ఉందో తెలి యజేస్తున్నాను. ఈ దేశంలో ఐ.ఐ.టి.లు, రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీలు వారు తీసుకువచ్చారు. ఇక్కడ చదువు పూర్తి చేసిన విద్యార్థులు ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాతులు గడించారు. ప్రపంచంలోనే అగ్రగాములుగా ఉన్నారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ గారు ప్రధానిగా ఉన్నప్పుడు భారత దేశాన్ని 21వ శాతాబ్దంలో కంప్యూటర్ యుగంలోకి తీసుకువెళ్లాలన్న ఆలోచనతో ఎన్నో కార్యక్రమాలు చేశారు. ఇప్పుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి డా. రాజశేఖర రెడ్డి గారు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు మంచి అవకాశం కల్పిస్తు న్నారు. సభ్యురాలు గంగాభవాని గారు చెప్పినట్లు, దేశంలో ఐ.ఐ.టిల్లో దాదాపు 1800మంది ప్రవేశం చేస్తు న్నారు. కానీ మన రాష్ట్రంలో 2008-09 వ సంవత్సరంలో ఆరు వేల మంది గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అవ కాశం కల్పిస్తున్నారు. అంటే, రాజశేఖరరెడ్డి గార్కి ఎంతో ముందు చూపుతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ బిల్లుని ప్రవేశ పెట్టడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నా జీవితం ధన్యమైందని కూడా అనుకొంటున్నాను.

మ. 1.20

రాజశేఖర రెడ్డి గారు నన్ను మంత్రి వర్గంలోకి తీసుకున్న తర్వాత ఈ శాఖను అప్పచెప్పినప్పుడు నేను ఒకటి అడిగాను. ప్రజలతో సంబంధం ఉన్న శాఖను నాకు ఇస్తే బాగుంటుందని. నాకు కంప్యూటర్ నాలెడ్జి లేదు. దానిని ఓపెన్ చేయడం కూడా నాకు రాదు. మరి నాకు ఈ బాధ్యతను ఎందుకు ఒప్పచెబుతు న్నారు అని ? తర్వాత వారు మాట్లాడుతూ, నేను కూడా ఈకంప్యూటర్ గురించి తెలుసుకున్నప్పుడు చాలా కష్టం అనుకున్నాను కాని అలాంటిదేం లేదు. అయినా, శాసన సభ్యునిగా గాని, మంత్రిగా గాని మీకు కొంత అనుభవం వున్నది. అదే ఈ పెద్ద బాధ్యతను నీకు ఒప్పచెప్పడానికి కారణం అన్నారు. అంతేగాకుండా, ఈ ఐటి శాఖను నీకు ఒప్పచెప్పడానికి కారణకం, ఐటి ఇండస్ట్రీలో ఇప్పటి వరకూ మనం , మన ప్రభుత్వం వచ్చిన తర్వాత గణనీయమైన ప్రగతిని సాధించాము. రెండు సంవత్సరాలలో ఐటిలో దాదాపు 3 లక్షల మందికి ఎంప్లా య్‌మెంట్ జనరేట్ చేయవలసిన బాధ్యత కూడా మన మీద ఉంది. కాబట్టి ఈ బాధ్యత నీకు అప్పగించడం జరిగింది అన్నారు. నేను సంతోష పడ్డాను. కొంచెం కష్ట సాధ్యమైనా కూడా నేను చేయగలను సార్ అని, కాన్ఫిడెన్సుతో నేను ఈ శాఖను చేపట్టి పని మొదలు పెట్టాను. దాని తర్వాత రాజశేఖర రెడ్డి గారు ఒప్పజెప్పిన బాధ్యతను తీసుకున్నాను.

నేను గ్రామీణ ప్రాంతంలో పుట్టిన వాడిని, సహచర సభ్యులు, మంత్రులూ చాలా మంది గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వారే ఉన్నారు. మనకు తెలుసు గ్రామీణ ప్రాంతంలో చదువుకుంటున్నప్పుడు విద్య ఏవిధంగా ఉంటుందో. అధ్యక్షా, మీరు కూడా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారే. అప్పటికీ, ఇప్పటికీ

గ్రామీణ ప్రాంతాలలో విద్య కొంత మేరకు మెరుగు అయినా కూడా , పట్టణ ప్రాంతంతో సమానంగా విద్య లేకపో వడం మనం చూస్తూనే ఉన్నాం .

అందువల్ల మన రాజశేఖర రెడ్డి గారు, గ్రామీణ ప్రాంతాలలో చదువుకున్న వారి కోసం, రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ తీసుకు రావడం జరిగింది. ప్రాంతీయ తత్త్వాలు వస్తాయనే ఆలోచనతో కావచ్చు, 3 ప్రాంతాలలో అవి వెనుకపడ్డ ప్రాంతాలని కావచ్చు వీటిలో ఈ ఇనిస్టిట్యూషనన్ను తీసుకు రావడం జరిగింది బాసరలో. ఆ రోజు రాష్ట్రంలో కొంత యాజిటేషన్ అయినా కూడా ఐఐటిలను సాధించుకోగలిగాము. శాసన సభలలో రెజల్యూషన్ను కూడా పాస్ చేసుకున్నాము. అయినా ఆ ప్రభుత్వం తీసుకు రాలేకపోయినా కూడా, రాజశేఖర రెడ్డి గారు కేంద్ర ప్రభుత్వాన్ని మెప్పించి, ఒప్పించి ఐఐటి తీసుకు రావడం జరిగింది. కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఐఐటిని బాసరలో పెట్టుకోలేకపోయాము. ట్రిపుల్ ఐటి బాసరలో పెట్టుకోలేకపోయాం. కాని మనం తెలంగాణాలో తెచ్చుకున్నాం. ట్రిపుల్ ఐటి ని బాసరలోనే కాకుండా మూడు ప్రాంతాలలో తీసుకురావడం జరిగింది. నూజివీడు, ఇడుపులపాయలలో తీసుకురావడం జరిగింది. ఇది 10వ తరగతి చదివిన విద్యార్థులకు ఒక ప్రాంతంలోనే ఒక మండలంలోనే ప్రతిభావంతులైన విద్యార్థులు ఉండవచ్చు. అడ్మిషన్ను ఆ విధంగా ఉండకూడదని, మండలాన్ని ఒక యూనిట్‌గా ప్రతి మండలం నుంచి కూడా ఈ ఇనిస్టిట్యూషనులో నలుగురైదుగురు ప్రతిభావంతులైన విద్యార్థులు వస్తారు. ప్రతిభ గల విద్యార్థులకు రిజర్వేషను కూడా ఉంది ఇందులో. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ విద్యార్థులకు ఏ విధంగా రిజర్వేషను ఉందో ఇందులో కూడా అదే విధంగా రిజర్వేషను కల్పించడం జరిగింది.

సోదరి గంగాభవాని గారు చెప్పినట్లు మహిళా రిజర్వేషను విద్యాసంస్థలలో 33% ఏదయితే ఉందో దానిని కూడా తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. అదే విధంగా పేద విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వారు ఇందులో చదువుకోవాలంటే ఆర్థిక భారం ఉంటుంది. మనం చూస్తున్నాం ఈ రోజు హైదరాబాదులో ట్రిపుల్ ఐటి చదవాలంటే సంవత్సరానికి దాదాపు రూ.1 లక్ష కట్టాల్సి ఉంటుంది. కాని ఈ ట్రిపుల్ ఐటిలో మొదటి రెండు సంవత్సరాలు రూ.6 వేలు మాత్రమే ఫీజులు ఉంటాయి. తర్వాత 3,4,5,6 సంవత్సరాలు సంవత్సరానికి రూ.10 వేలు మాత్రమే కట్టాల్సి ఉంటుంది. బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలకు ప్రభుత్వమే భరిస్తుంది. వారు ఫీజు కట్టాల్సిన అవసరం లేదు. కాని వసతి కొరకు ప్రతి సంవత్సరం దాదాపు రూ.30 వేలు ఖర్చు అవుతుంది. అది కూడా ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చి, బ్యాంకు ద్వారా మిగతా విద్యార్థులు ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలు లోను తీసుకుంటున్నారో ఆ విధంగా వీరికి కూడా లోను ఇప్పించే ప్రయత్నం చేస్తున్నాము.

దీనిలో డ్యూయల్ డిగ్రీ ఉంది. రామయ్య గారికి బాగా తెలుసు. ఒక ఐటికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నాము గానీ, రోజు రోజుకీ దాని ప్రాముఖ్యత పడిపోతున్నదని వారభిప్రాయ పడుతున్నారు. వారడిగిన దానికి నేను వివరణ ఇస్తాను గానీ, ఐటికి సంబంధించిన నానో టెక్ గాని, బయోటెక్ గాని, సోలార్ నాలెడ్జి గాని ఇంకా టెక్నాలజీస్‌తో బాటు మెకానికల్, సివిల్, హ్యుమానిటీస్, సోషల్ సైన్సెస్ కొత్త కొత్త టెక్నాలజీస్ ఏమి వచ్చినా వాటికి కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

అన్ని లాంగ్వేజెస్ – ఎందుకంటే గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారికి ఈ రోజు ఇంగ్లీషు భాష సరిగా లేదు. వారు మాట్లాడలేక వెనక్కి పోతున్నారు. ప్రతిభ గల విద్యార్థులు ఉన్నారు కాని వారికి లాంగ్వేజి లేక ఎన్నో అవస్థలు పడుతున్నారు. అందు గురించి ఈ 6 సంవత్సరాలు, హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్, లాంగ్వేజెస్ ఏదైతే సమాజానికి అవసరమున్నదో దానిని బోధించడానికి అన్ని సబ్జెక్టులూ బోధించబడతాయని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అలాగే పరిశ్రమలకు అనుగుణంగా ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా రీసెర్చి కూడా ఆ ఇనిస్టిట్యూషన్సులో చేపట్టబడుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈ బిల్లులో రఘునాథ రెడ్డి గారు ఇన్‌ఫ్రాస్ట్రక్చరు గురించి అడిగేరు. ఇప్పుడే గౌరవనీయులు, పెద్దలు పాలడుగు వెంకట్రావు గారు చెప్పారు. నూజివీడులో 140 ఎకరాల భూమి ఉందని చెప్పారు. ఆల్‌రెడీ మూడు ప్రాంతాలలో we have acquired land. బాసరలో 150 ఎకరాల పట్టా ల్యాండును ప్రభుత్వం ఎక్వయిర్ చేసింది. ఇడుపులపాయలో 330 ఎకరాలు, సుమారుగా 340 ఎకరాలు అనుకుంటాను. ప్రభుత్వ భూమిని ఈ ఇన్‌స్టిట్యూషన్సుకు ఇవ్వడం జరిగింది. నూజివీడులో ఇప్పటి వరకూ 100 ఎకరాల భూమిని మేము ఎక్వయిర్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. పొసెషన్ తీసుకున్నాము.

అడ్మిషన్సు విషయం రఘునాథరెడ్డి గారు అడిగేరు. ఎస్‌ఎస్‌సిలో మెరిట్ చూస్తాము. మండలాలలో వచ్చిన మొదటి 5 మంది విద్యార్థుల మెరిట్ చూసి అడ్మిషన్సు ఇవ్వడం జరుగుతుంది. రూరల్‌లో ఉండి విద్యార్థులు పట్టణంలో చదువుకుంటే మాత్రం అడ్మిషన్సు ఇవ్వము. గ్రామీణ ప్రాంతాలలో ఉండి, మండలాలలో చదువుకుంటే మాత్రమే అడ్మిషన్సు ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చరు గురించి అడిగేరు. ఈ సంవత్సరం బడ్జెటులో రూ.320 కోట్లు పెట్టాము. దీనిలో ప్రతి ఇన్‌స్టిట్యూషనుకు రూ.20 కోట్లు చేయగలిగాము. ఆగస్టు ఫస్టు నుంచి అడ్మిషన్సు ఉంటాయి. జులై మాసాంతానికి ప్రీఫాబ్రికేటెడ్ బిల్డింగ్సు తీసుకురాగలుగుతాము. అది పూర్తిగా 2 వేల మంది విద్యార్థులకు అక్కడ టీచింగు, స్టడీస్‌కే కాకుండా హాస్టలు ఫెసిలిటీస్ కూడా ప్రొవైడ్ చేస్తున్నాము. ఎందుకంటే 2 వేల మంది విద్యార్థులకు వెంటనే పర్మినెంట్ తీసుకోలేము కాబట్టి, ఇవి కూడా 15 నుంచి 20 సంవత్సరాల వరకూ ఉండేటట్లు, ప్రీ ప్యాబ్రికేటెడ్ సక్సెస్ తీసుకువస్తున్నాము. జులై మాసాంతానికి పూర్తి చేస్తామని మాకు పూర్తి విశ్వాసం ఉంది. ఈ సంవత్సరంలోనే ఈ సెమిస్టరులోనే క్లాసులు ప్రారంభిస్తామని మనవి చేస్తున్నాను.

ఛాన్సలర్ విషయం మీకు తెలుసు. ఈ ప్రభుత్వం ఇప్పటికే ఛాన్సలర్‌ను అపాయింట్ చేసింది. ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన రాజారెడ్డి గారిని ఛాన్సలర్‌గా నియమించడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. శ్రీనివాసులు గారైతే అభినందించారు. వారికి బాగా క్షుణ్ణంగా తెలిసినట్లుంది. నిజంగా మనసారా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పెద్దలు, గౌరవనీయులు, ప్రముఖ విద్యావేత్త చాలా మందికి ఐఐటి ద్వారా విద్యాబుద్ధులు నేర్పించిన మా గురువు గారు చుక్కా రామయ్య గారు మంచి సలహాలిచ్చారు. నా కొడుకు వారి వద్ద చదివేడు. మా మేనమామ ఊరు వారిది.

మ. 1.30

మంచి విద్యావేత్త మంచి సూచనలు ఇచ్చినారు. ఈరోజే కాదు, మేము ఇన్స్టిట్యూషన్ ప్రారంభించినప్పుడు కూడా వారి సలహాలు తీసుకోవాలని మాకు యోచన ఉంది. ఎందుకంటే వారు మంచి సలహా సూచనలు ఇస్తారని, వారి సలహా సూచనలు ఎప్పటికీ తీసుకుంటాం. వారి సూచనలు ఇకముందు కూడా తీసుకుంటామని ఈ చర్చ సందర్భంగా తెలియజేస్తున్నాను. మా ముఖ్య ఉద్దేశం ఒక్కటే, ఈ రాజీవ్ గాంధీ Unviersity of Knowlege Technology ఏదైతే ఉందో, ఇది పేద ప్రజల కొరకు, గ్రామీణ ప్రాంత ప్రజల కొరకు, వారి ఆలోచనా విధానంతోబాటు ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల నేతలు కూడా సపోర్టు చేసినారు. ఇది మంచి ఆలోచన అని చెప్పినందుకు వారికి నేను మనసారా నమస్కారాలు తెలుపుతున్నాను.

ఏదైతే ప్లేస్మెంట్ చెప్పినారో, ప్లేస్మెంట్ కూడా గ్రామీణ ప్రాంతాలలో తీసుకున్నాము. ఇడుపులపాయ కూడా గ్రామీణ ప్రాంతంలో ఉంది కాబట్టి, అక్కడ 330 ఎకరాలు ప్లేస్ ఉంది కాబట్టి, పెద్ద క్యాంపస్ ఉంటుందనే ఆలోచనతోనే, అది ప్రభుత్వ భూమనే ఆలోచనతో తీసుకున్నామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మూడు ఇన్స్టిట్యూ షన్స్ మూడు ప్రాంతాలలో ఉన్నాయి కాబట్టి, ఒక అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ మాత్రం అక్కడ ఉంటుంది. వారు చెప్పినట్లు గతంలో జె.ఎన్.టి.యు వరంగల్లో ఉంటే దానిని మళ్లీ హైదరాబాద్కు మార్చినారు. అది ఏకారణం వల్ల మార్చినారోగాని, ఈ ప్రభుత్వం, రాజశేఖర్రెడ్డిగారి ప్రభుత్వంలో మాత్రం ఎక్కడైతే బాసర ఉందో అక్కడ ఇనిస్టిట్యూషన్ ఉంటుందని చెబుతున్నాను.

ఎందుకొరకంటే, ఒక్కొక్క ఇన్స్టిట్యూషన్ మీద ఏదైతే రూ.936 కోట్లు అనుకుంటున్నారో, అది రూ.1200 కోట్లు ఖర్చు పెడుతున్నాము, అంటే ఒక్కొక్క స్టూడెంట్ మీద రూ.10 లక్షలు ఎస్టాబ్లిష్ ఖర్చుపెట్టబోతున్నాము. ప్రతి సంవత్సరం ప్రతి విద్యార్థి మీద లక్ష రూపాయలు ఖర్చుపెట్టబోతున్నాము. మీరు ఆలోచించండి ఎంత బృహత్తర కార్యక్రమమో, ఆదర్శప్రాయంగా ఉండే ఈ కార్యక్రమాన్ని అందరూ బలపరుస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది.

అదేవిధంగా మార్కెట్ ఏదైతే ఉందో, ఈ విద్యా సంస్థలలో చదువుకున్న విద్యార్థులకు నిజంగా ఒక వరం వంటిది. అడ్మిషన్ దొరికితే అందరికీ హండ్రెడ్ పర్సెంట్ ప్లేస్మెంట్ వస్తుంది. ఎందుకొరకంటే ఆరు సంవత్సరాలు అన్ని విధాల శిక్షణనిస్తాము. ఏ ఇండస్ట్రీకి కావలసిన వారికి ఆ ఇండస్ట్రీకి సంబంధించిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అందుగురించే బహుశా, హండ్రెడ్ పర్సెంట్ మన రాష్ట్రంలోనే కాదు, మన దేశంలోనే కాదు, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు తగ్గట్లు మన పిల్లవాళ్లను తయారు చేస్తాము, శిక్షణ ఇస్తాము కాబట్టి, ఇక్కడే కాదు ప్రపంచంలో ఎక్కడికి పోయినా కూడా వారికి మంచి అవకాశాలు వచ్చేటట్లు ఈ యూనివర్శిటీలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

క్యాచ్మెంట్ ఏరియా గురించి వారు మాట్లాడినారు. క్యాచ్మెంట్ ఏరియా ఇది ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న గ్రామీణ ప్రాంతం కాబట్టి, అన్నీ ప్రాంతాల నుంచి కూడా అడ్మిషన్స్ వస్తున్నాయి. దీనిలో మనకు తెలుసు యస్.యస్.సి వరకు స్కూల్ స్టాండర్డ్స్ గ్రామీణ ప్రాంతాల్లో చాలా తక్కువ ఉంటుంది కాబట్టి దానిని అప్-గ్రేడ్ చేసేందుకు మొదటి సంవత్సరంలో నాణ్యత కలిగిన విద్యను అందించడం, రెండవ సంవత్సరంలో

Intermediate Syllabus తీసుకోబడుతుంది. ఇంటర్ మీడియట్ సిలబస్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బయాలజీ, ఐటీ మరియు జనరల్ స్టడీస్‌తోబాటు ల్యాంగ్వేజస్ కూడా ఉంటాయి.

దానితోబాటు ఈ ఆరు సంవత్సరాలు కూడా హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ కూడా ఉంటాయి. ఈ ఆరు సంవత్సరాలు డ్యూయల్ డిగ్రీ ఉంటుంది. ఐటీతోబాటు సివిల్స్ ఇంకో డిగ్రీ ఇస్తాము. మెకానికల్‌లో కావాలంటే మెకానికల్‌లో , హుమ్యానిటీస్ కావాలంటే హుమ్యానిటీస్‌లో డిగ్రీ ఇస్తాము. పాలడుగు వెంకటరావుగారు చెప్పినట్లు we are open, ప్రపంచంలో ఏ ఇండస్ట్రీకిగాని, ఏ సమాజానికి కావలసిన విధంగానైనా ఇక్కడ శిక్షణ ఇవ్వబడుతుంది. అందుగురించే మీకు ఆ భయం అవసరంలేదు. ఈ విద్యాలయాలలో ఈ ట్రిబుల్ ఐటీలలో చదువుకున్న విద్యార్థులకు ఎక్కడికి పోయినా కూడా ఉద్యోగం దొరుకుతుంది.

అందుగురించే బ్యాంక్ గ్యారెంటీలు కూడా ఇస్తున్నాము. బ్యాంక్ గ్యారంటీ ఇచ్చేసి, ఏదైతే బోర్డింగ్ లాడ్జింగ్ ఉందో రూ. 30 వేలు లేక రూ. 40 వేలు ఎంతైనా కూడా లోన్స్ ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇది నిజంగా school of excellence అండి. ఈ కళాశాలలో చదువుకున్న వాళ్లకు ఉన్నన్ని వసతులు నిజంగా మన రాష్ట్రంలో తప్పా ఎక్కడా లేవని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: అడ్మిషన్ జెన్యూన్ అడ్మిషనేనా?

శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డి: అడ్మిషన్స్ విషయంలో కూడా కొన్ని భోగస్ అడ్మిషన్స్ వచ్చే అవకాశం ఉందని గౌరవసభ్యులు ఏదైతే అనుమానం వెలిబుచ్చారో ఆ అవసరంలేదు. దానికి మేము రూల్స్ కూడా ఫ్రేమ్ చేయదలచుకున్నాము. ఎందుకొరకంటే, కార్పోరేట్ హైస్కూళ్లలో పట్టణాలలో చదువుకొని, సర్టిఫికెట్‌ను మాత్రం గ్రామీణ ప్రాంతాలలో తీసుకునే విషయాన్ని చెక్ చేసే ప్రయత్నం చేస్తాం. అది ఏవిధంగా చేస్తే బాగుంటుందనే ఆలోచనతో ఉన్నాము. వాటి మీద మీ సలహాలు తీసుకొని at the time of admission మేము ఇవన్నీ చెక్ చేసిన తరువాత నిజంగా గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలలో చదువుకున్న వారికే, అడ్మిషన్ ఇవ్వబడతాయిగాని, కార్పోరేట్ హైస్కూల్లో చదవుకొని అక్కడ భోగస్ సర్టిఫికెట్ తీసుకుంటే మాత్రం అనుమతించబడవని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: రిజర్వేషన్ల గురించి చెప్పండి సార్.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి: రిజర్వేషన్ గురించి చెప్పాను కదా. సాధారణంగా విద్యాసంవత్సరంలో ఏవిధంగా రిజర్వేషన్ ఉందో, ఆ విధంగానే రిజర్వేషన్ కల్పించబడుతుందని తెలియజేస్తున్నాను. అంతే తప్పా ఈ రిజర్వేషన్స్‌లో ఏదో పెట్టినారని చెప్పి... సీతారాములు గారూ.. మీరు ఎప్పుడైనా పాజిటివ్‌గా ఆలోచించాల్సిందిగా మిమ్ములను కోరుతున్నాను. ఎందుకనంటే, మీరు ఈ ఇన్‌స్టిట్యూషన్స్‌ను చూసినట్లయితే, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా, మన రాష్ట్రానికి తీసుకురావడం నిజంగా మన అదృష్టమని నేను భావిస్తున్నాను. అది కూడా పేద ప్రజలకొరకు, గ్రామీణ ప్రాంతం ప్రజలకొరకు.

తరువాత కౌన్సిలర్ విషయంలో కూడా కౌన్సిలర్‌కు అన్ని అధికారాలు ఇచ్చామన్నారు. అది సత్యదూరం వైస్ ఛాన్సలర్‌కు అధికారాలు బాగా ఇచ్చారని చెప్పారు. దీంట్లో గవర్నింగ్ కౌన్సిల్ ఉంటుంది కాబట్టి, గవర్నింగ్ కౌన్సిల్‌కు ఛైర్మన్ ఛాన్సలర్‌గా మాత్రమే ఉంటారు, అందులో చాలా మంది మెంబర్స్ ఉన్నారు. దాంట్లో ఎమినెంట్ ప్రొఫెసర్స్ ఉన్నారు, మా డిపార్ట్‌మెంట్ ఉంటుంది, వైస్ ఛాన్సలర్ ఉంటారు, మిగతా డైరెక్టర్స్ ఉంటారు. కాబట్టి, మీకు ఆ అనుమానం అవసరంలేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

దీనిలో ఛాన్సలర్ తరువాత గవర్నింగ్ కౌన్సిల్ ఉంటుంది, గవర్నింగ్ కౌన్సిల్ తోబాటు Academic Council ఉంటుంది. ఒక్కొక్క దానికి Executive Committee of Institute ఉంటుంది. Board of studies of Institute ఉంటుంది. Director of Institute and dean of Institute అంటే Board of Studies కు Institute కు, అక్కడ డీన్ ఉంటాడు, ఇక్కడ Executive Committee of the Institute కు Director of Institution, Administration కు ఉంటారు.

Staff Recruitment కూడా ఏదైతే పెద్దలు చుక్కా రామయ్యగారు అడిగారో, 20 మంది స్టూడెంట్స్‌కి ఒక మెంటార్ ఉండాలని, 20 మంది స్టూడెంట్స్‌కి కాదు, 10 మంది స్టూడెంట్స్‌కి ఒక మెంటార్ ఉంటారు. అంటే ప్రతి ఇన్‌స్టిట్యూషన్‌లో 200 మెంటార్స్ ఉంటారు. 50 మంది ఫ్యాకల్టీ మెంబర్స్ ఉంటారు కాబట్టి, ప్రస్తుతం మెంటార్స్‌ను కాంట్రాక్ట్ బేసిస్‌లో తీసుకోవాలనుకుంటున్నాము. అది కాలేజి క్యాంపస్ నుంచి సెలక్షన్ ఉంటుంది. దానితోబాటు ఈ ఫ్యాకల్టీ మెంబర్స్‌ను యూనివర్శిటీల నుండి ప్రస్తుతం డెప్యుటేషన్‌లో తీసుకుంటున్నాం.

క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వాలని ప్రతి 10 మంది విద్యార్థులకు ఒక మెంటార్ ఉంటారు. ఒక్కొక్క ఇన్‌స్టిట్యూషన్‌లో 50 మంది ఫ్యాకల్టీ మెంబర్స్ ఉంటారు. అవసరమైతే ఇంకా పెంచుకునే ప్రయత్నం చేస్తాం. క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వాలనే ఆలోచనతో మేమున్నామని సభకు తెలియపరుస్తున్నాను.

మ. 1.40

ఇది ప్రస్తుతం ఉంటుంది ఎందుకొరకంటే ఇమ్మీడియట్‌గా దాదాపు 200 మెయింటెనెన్స్‌ను ఒక్కొక్క ఇన్‌స్టిట్యూషన్స్‌లో చేస్తున్నాం. అంటే 600 మంది మెయింటెనెన్స్ రిక్రూట్ చేయబోతున్నాము. ముస్ముందు మెయింటెనెన్స్ కాంట్రాక్టు ఉండదు. సెక్రటరీ మెంబర్ we are taking on deputation. తప్పనిసరిగా అందరి సలహాలు, సూచనలు తీసుకుంటాం. ఈ ఇన్‌స్టిట్యూషన్ మనమందరం కలిసి మంచి క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇప్పించి మంచి స్టూడెంట్సును తయారు చేసేందుకు మీ సలహాలు సూచనలు తీసుకుంటాం. ఏదో మీరు రెస్ట్రిక్ట్ చేసుకొని ఇంతవరకు మేం చెప్పిందే వేదమనే ప్రభుత్వం మా ప్రభుత్వం కాదు. మంచి సలహాలు, సూచనలు కూడా తీసుకుంటాం.

శ్రీ పి.సుధాకర్ రెడ్డి:- ఏ పైనా టెక్నో స్కూల్స్, నారాయణ టెక్నో స్కూల్స్ వాళ్లు ఒక్కొక్కరు లక్ష రూపాయలు పెట్టి ఉపాధ్యాయుల నియామకం చేస్తున్నారు . అటువంటి నియామకం జరుగకపోతే మాత్రం మనకు పిల్లలు దొరికే పరిస్థితి ఉండదు . మీరు ఎంత బాగా చెబుతున్నారో అంత బాగా ఉండాలంటే మాత్రం నాణ్యమైన విద్యను బోధించే టీచర్లు ఉన్ననాడు మాత్రమే తల్లి దండ్రులకు, పిల్లలకు నమ్మకం కలుగుతుంది.

అప్పుడే పాఠశాలలు బాగా రాణించడానికి అవకాశం ఉంటుంది . ఇంకొకటి కాంట్రాక్టు ఉపాధ్యాయుల నియామకానికి స్వస్తి చెప్పి నేరుగా నియామకం జరుగాలని కోరుతున్నాను .

శ్రీ మతి సి.హెచ్.గంగా భవాని:- గౌరవ సభ్యులు చెప్పినట్లు నిష్ణాతులైన ప్రొఫెసర్ లేకపోతే నిజంగా కూడా వాళ్లకు చెప్పలేరు. వాళ్లకే రాకపోతే వాళ్లు ఏం చెబుతారు? కాకపోతే దాంట్లో ఒక సూచన నాకు మీరు చెప్పారు, టెంటటివ్‌గా గుర్తుంది . ప్రస్తుతానికి ఆ నిష్ణాతుడు రాకపోయినా యూనివర్సిటీ నుంచి వాళ్లను డెప్యూట్ చేసుకొని పార్ట్ టైంగా కూడా వాళ్లకు ఇస్తే బాగుంటుందని ఆశిస్తున్నాను .

శ్రీ దామోదర్ రెడ్డి :- గౌరవ సభ్యులు చెప్పినట్లు ప్రస్తుతం మాత్రం డెప్యూటేషన్ మీద తీసుకుంటున్నాము. యూనివర్సిటీ నుంచి ఎక్స్‌పర్ట్స్‌ను డెప్యూటేషన్ మీద తీసుకోవడం జరుగుతుంది. ముందు ముందు మీరన్నట్లు తప్పకుండా బాగా చదువుకున్న ప్రొఫెసర్స్‌ను, ఎమినెంట్ ప్రొఫెసర్స్‌ను రిక్రూట్ చేసుకునే ప్రయత్నం చేస్తాం. ఇది మంచి బిల్లు అని చెప్పి మీరందరు మనస్ఫూర్తిగా ఆమోదించినందుకు మీకందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ అధ్యక్షా, దీన్ని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి:- మంత్రి గారికి ఒక క్లారిఫికేషన్. మీరు ఫ్రాడ్ జరుగకుండా అడ్మీషన్లు చూస్తామన్నారు. ఇప్పుడు ఫ్రాడ్ ఎట్లా జరుగుతుందో నేను చెబుతాను, దానికి పరిష్కారం మీరు చూసుకోండి. ఈ రోజు LKG నుం చి 9వ తరగతి వరకు కార్పోరేట్‌లలో, టౌన్‌లలో మంచి స్కూళ్లలో చదివి టీ.సీ తీసుకొని 10 వ తరగతిలో మాత్రమే రూరల్ ఏరియాలో ఏదో ఒక స్కూల్‌లో అడ్మీషన్ తీసుకుని వాళ్లు పరీక్ష రాస్తారు . ఆ సర్టిఫికేట్ ఆ స్కూల్ నుంచే వస్తుంది కాబట్టి వాడు రూరల్ అని డిక్లేర్ చేసే ప్రమాదం ఉంది. అందువల్ల మీరు స్టడీ సర్టిఫికేట్ చూసేటప్పుడు ఒక్క 10వ తరగతే కాకుండా ఒకటవ తరగతి నుంచి 10వ తరగతి దాకా ఎక్కడ చదివాడనే బేస్ తీసుకుంటే మీకు ఆ ఫ్రాడ్ లేకుండా పోతుంది.

శ్రీ ఎన్ .శేషారెడ్డి:- కొన్ని కార్పోరేట్ స్కూల్స్ టౌన్‌కు దూరంగా స్కూల్స్ పెడుతున్నాయి. అంటే పల్లెటూళ్లలో స్కూల్స్ పెడుతున్నాయి, it comes under O.A లోకి వస్తుంది నిజానికి కానీ they are studying in an English Medium School, కానీ ఒక మండలం, రూరల్ ఏరియాకు వస్తుంది కాబట్టి they have right to claim as a rural student.

శ్రీ చుక్కా రామయ్య:- అధ్యక్షా, ఈ మూడు ఏరియాస్ యొక్క పాపులేషన్ మారింది. ఇప్పుడు ఉన్నటువంటి పర్సెంటేజ్ ఏమిటంటే 42, 32, 36, 28 అవి మారిపోయాయి. ఇప్పుడు ఉన్నటువంటి పాపులేషన్ బేసిస్ ఏమిటంటే దాని ప్రకారంగా అసెంబ్లీ సీట్స్ మారాయి, పార్లమెంటు సీట్స్ కూడా మారాయి కానీ రిజర్వేషన్స్ మాత్రం ఆ విధంగా మారడం లేదు. దాని ప్రకారంగా తెలంగాణా ప్రాంతానికి 41.2 అవుతుంది. అదే విధంగా ఆంధ్రా ఏరియాకు 41.8 అవుతుంది, రాయలసీమ ఏరియాకు 18 శాతం అవుతుంది. మరి దీన్ని పాటిస్తారా? ఈ రిజర్వేషన్స్ లోపట దీన్ని కూడా గుర్తిస్తారా అని నేను అడుగదలచాను.

శ్రీ దామోదర్:- ఇది 2001 సెన్సస్ ప్రకారం తీసుకోబడింది . గౌరవ సభ్యులకు మాత్రం తెలియపరచేది ఏమిటంటే ప్రస్తుతం మాత్రం 2001 సెన్సస్ ప్రకారమే మీరన్నట్లు 42%, 22%. ఆ ప్రతిపాదికపైననే ఈ సంవత్సరం అడ్మీషన్స్ ఉంటాయి. ముందు ముందు లెక్కలను బట్టి మళ్లీ

మార్చబడతాయి. ఏది ఉన్నా కూడా ప్రాంతీయంగా ఏ విధంగా పాపులేషన్ ఉందో ఆ పాపులేషన్ ప్రకారమే తీసుకోబడతాయి అని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

MR.CHAIRMAN:-Now the question is:-

"That the Rajiv Gandhi University of Knowledge Technologies Bill, 2008, be taken into Consideration.

(Pause)

The motion was adopted and the Bill was taken into Consideration.

MR.CHAIRMAN:-Now, I will put the clauses to vote.

There are no Amendments to Clauses 2 to 28, Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is:

"Clauses 2 to 28, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clauses 2 to 28 Clause-1 Enacting Formula were added to the Bill.

MR.CHAIRMAN:- Now, I will request the Minister to move the motion for Passing of this Bills.

SRI R.DAMODER REDDY:- Sir, I beg to move:

"That the Rajiv Gandhi University of Knowledge Technologies Bill, 2008 be passed."

MR.CHAIRMAN:- motion moved.
Now, the question is:

"That the Rajiv Gandhi University of Knowledge Technologies Bill, 2008 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

MR.CHAIRMAN:- Nor, the House is adjourned to meet again at 10-00 AM tomorrow.

(The house then adjourned at 1-46 PM to meet again at 10-00 AM on Thursday, the 27th of March, 2008).

- - - - -